Lalithaa
లలితా జ్యువెల్లరి
మార్ట్ ప్రై. లిమిటెడ్



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఖమ్మం : fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

24-6-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 144 పేజీలు : 10+4 వెల : 6.50



Lalithaa
లలితా జ్యువెల్లరి
మార్ట్ ప్రై. లిమిటెడ్



Lalithaa

వజ్రాభరణాల వేడుక!

అన్ని షోరూంలలో

క్యారెట్‌కు
రూ.4000 తగ్గింపు
రూ.62000 రూ.58000


V.A. గ్రాముకు రూ.1500 మాత్రమే

ఈ సదావకాశం కొన్ని రోజులు మాత్రమే!

తయారీధరకే వజ్రాభరణాలు

మార్కెట్‌లోని ఇతర షోరూంలతో మా డిజైన్లను,
ధరలను పోల్చిచూస్తే సంభ్రమాశ్చర్యానికి గురవుతారు!
మునుపెన్నడూ చూడనిస్థాయిలో విస్తృతశ్రేణి వజ్రాభరణాల
కలెక్షన్లు. హారం, నెక్లెస్, చోకర్లు, గాజులు, జుమ్కీలు, ఉంగరాలు..
ఇంకా ఎన్నెన్నో ప్రత్యేకమైన డిజైన్లు.




మా ధరలతో చెక్ చేయండి!

లలితాలో మార్కెట్‌లో కంటే క్యారెట్‌కు అతి తక్కువ ధర. ఇతర షోరూం మాదిరిగా తరగు మరియు మజూరి వంటి రెండు ఛార్జీలు వేయడం లేదు. V.A. మాత్రమే.. అది కూడా మార్కెట్‌లో కంటే తక్కువ!

నాణ్యత సర్టిఫికెట్

షోరూంవాళ్లు సొంతంగా తయారు చేసే 'ఇన్‌హౌస్' సర్టిఫికెట్‌ను ఇవ్వడం లేదు. ప్రభుత్వ గుర్తింపు పొందిన అంతర్జాతీయస్థాయి నాణ్యత సర్టిఫికెట్ ఇస్తున్నాం.

కలర్ & క్లారిటీ

E-F కలర్‌గ్రేడ్ మరియు VVS 1 & VVS క్లారిటీ వజ్రాభరణాలనే విక్రయిస్తున్నాం. G-H కలర్‌గ్రేడ్ వంటి నాణ్యత తక్కువైన ఆభరణాలను విక్రయించడం లేదు.

ఎక్స్ఛేంజ్ పాలసీ

వజ్రాభరణాలకు మార్పిడికైతే 100% బైబ్యాక్, బంగారు నగలుగా అయితే 90%, నగదుగా 85% బైబ్యాక్.

లలితా జ్యువెల్లరి మార్ట్ ప్రై. లిమిటెడ్

బంగారం • వజ్రం • వెండి

KIRAN'S LIFE STORY
https://youtu.be/YxLdltxfQN4

# బంగారు నగలు కొనే విధానంలో మార్పు రావాలి!

మీరు కష్టపడి సంపాదించిన డబ్బుతో నగలు కొంటున్నారు. అందువల్ల తగిన సమయం కేటాయించి కొనండి.
లలితా జ్యూవెల్లరిలో ఎస్టిమేట్ స్లిప్ మరియు మొబైల్ ఫోటో తీసుకుని నాలుగైదు షోరూంలలో పోల్చి చూడండి.
ఎక్కడ తక్కువ ధరకు లభిస్తుందో అక్కడ కొనండి. అధిక తరుగుకు, అధిక ధరలకు స్వస్తి పలకండి.

**చెయిన్, గాజులు, నెక్లస్, చోకర్స్, హారం, వంకీ, ఒడ్డాణం, ఉంగరాలు, కమ్మలు, జుమ్కీలుతో పాటు పలురకాల నగలు లక్షలాది సంఖ్యలో మా కొత్త షోరూంలలో ఉన్నాయి.**

11 నెలల 'నగలు కొనుగోలు పథకం'!

## ధన వందనం

### బంగారం ధర పెరిగినా మీకే లాభం, తగ్గినా మీకే లాభం

ఏ నగ అయినా కానీ
**50%** తరుగు(V.A.) లేదు

ఒక నెల ఇన్‌స్టాల్‌మెంట్‌లో
**50%** బోనస్

చిన్న వాయిదాలు: రూ.1000 / రూ.1500 / రూ.2000 / రూ.2500 / రూ.5000 / రూ.10000

అడ్వాన్స్ నగల బుకింగ్ స్కీమ్

### ఖర్చు లేకుండా, ముందుగా పాత నగలు ఇచ్చి, కొత్త నగలు తీసుకోవచ్చు!

## 100% V.A. లేదు!

5 నుంచి 11 నెలలలోపు ఎప్పుడైనా ఈ పథకాన్ని ముగించుకుని లబ్ధి పొందొచ్చు!

కేవలం అరశాతం (0.5%) మీ పాత బంగారు నగలను మెల్టింగ్, ప్యూరిఫికేషన్ చేసేందుకు పట్టుకుంటాం.

పాత నగలతో మాత్రమే కాదు, నగదు చెల్లించి కూడా ఈ స్కీమ్‌లో చేరొచ్చు!

## 99%
వెండి వస్తువులకు
తరుగు లేదు!



## లలితా జ్యూవెల్లరి మార్ట్ ప్రై. లిమిటెడ్

BIS 916 హాల్‌మార్క్ | లక్షలాది డిజైన్లు!

**వైజాగ్:** 29-1-75/1, ఆర్‌టీసీ బస్టాండ్, ద్వారకా నగర్. ఫోన్: 0891-6600001. **విజయవాడ:** 60-9-10, పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్. ఫోన్: 0866-2481133.
**గాజువాక:** 10-10-66, మెయిన్‌రోడ్, విశాఖపట్నం. ఫోన్: 91333 23009. **విజయనగరం:** ఎం.జి.రోడ్, జగన్నాథస్వామి ఆలయం సమీపంలో. ఫోన్: 08922-256123.
**రాజమహేంద్రవరం:** 20-25-3, కంబాల చెరువు, దేవిచౌక్ సమీపంలో. ఫోన్: 0883-2020300. **భీమవరం:** సండే మార్కెట్. ఫోన్: 08816-221799.
**కాకినాడ:** 21-9-16, బాలాజీ చెరువు సమీపం. ఫోన్: 0884-2373777. **తిరుపతి:** 481/482, V.V. మహల్‌రోడ్. ఫోన్: 0877-666 0505 / 0606 / 7888.
**గుంటూరు:** లక్ష్మీపురం, మెయిన్ రోడ్. ఫోన్: 0863-2332123. **శ్రీకాకుళం:** 8-12-8, గొర్లెవారి వీధి, G.T. రోడ్ నార్తన్ రో చౌక్ వార్డ్. ఫోన్: 08942-227799.
**గోపాలపట్నం:** 2-122, బాజి జంక్షన్, విశాఖపట్నం. ఫోన్: 0891-2515550. **అనంతపురం:** 15/340, సప్తగిరి సర్కిల్, అనంతపురం టౌన్. ఫోన్: 08554-220346 / 47.
**ఒంగోలు:** 37-1-175(1), కర్నూల్ రోడ్, ప్రకాశం జిల్లా ఫోన్: 08592-224405. **నరసారావుపేట:** 9-1-93, రైల్వేస్టేషన్ రోడ్, గుంటూరు జిల్లా. ఫోన్: 08647-221123.
**చిత్తూరు:** 15-359, చామంతిపురం, వేలూరు రోడ్. ఫోన్: 91333 23018. **అనకాపల్లి:** 14-9-5, ట్రంక్ రోడ్. ఫోన్: 0892-4226678 / 79.
**సూళ్లూరుపేట:** 12-153, జీఎన్‌టీ రోడ్. ఫోన్: 9966100553 / 0862-3243244. **గూడూరు:** 1 & 3, హాస్పిటల్ రోడ్. ఫోన్: 9966100551 / 0862-4229699.
**నెల్లూరు:** 1490, మినీ బైపాస్ రోడ్, మాగుంట లేఅవుట్. ఫోన్: 9966100556 / 0861-2314233.

**హైదరాబాద్: దిల్‌సుఖ్‌నగర్-** అర్చన కాంప్లెక్స్,కమలా నగర్ రోడ్, 1558 మెట్రో పిల్లర్‌కు ఎదురుగా, చైతన్యపురి సర్కిల్. ఫోన్: 9133832704 / 040 29334505.
**సోమాజిగూడ-** 6-3-883, SBR సౌక్, రాజీవ్‌గాంధి విగ్రహం ఎదురుగా, సోమాజిగూడ సర్కిల్. ఫోన్: 040 - 6748 6677.
**కూకట్‌పల్లి-** 2-22-298, PNR ఎంపైర్, కళామందిర్ పక్కన, KPHB మెట్రో స్టేషన్ సమీపం. ఫోన్: 040 - 2384 2277 / 2200 / 2299.
**చందానగర్** - 2-132, ఇన్ఫినిటి మాల్ ఫోన్: 7799775815
**నిజామాబాద్:** ద్వారకా నగర్, గోపాల్‌బాగ్, హైదరాబాద్ రోడ్. ఫోన్: 08462-233555.

Lalithaa®
www.lalithaajewellery.com
Customer Care
90 99 999 916

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఖమ్మం fb.com/vaartha
PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
24-6-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 144 పేజీలు : 10+4 వెల : 6.50

2050 నాటికి 130 కోట్ల మందికి డయాబెటిస్ 9లో

ఒడిశా దుర్ఘటన.. 5గురు అధికారులపై వేటు



అమెరికన్ కాంగ్రెస్ ఉభయసభల్లో ప్రసంగిస్తున్న ప్రధాని మోడీ

## విభిన్న జాతుల విశిష్ట మాలిక.. అమెరికా

### భారతీయ మూలాలున్నవారు ఇక్కడ లక్షల్లో..

### చరిత్ర సృష్టించిన కమలాహ్యారిస్

### ఉభయసభల ప్రసంగంలో ప్రధాని మోడీ

### మోడీ ప్రసంగాన్ని ఉత్సుకతతో ఆలకించి చప్పట్లు చరిచిన చట్టసభల సభ్యులు

**వాషింగ్టన్‌డిసి:** అమెరికా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న విభిన్న జాతులను అక్కున చేర్చుకుని సమానత్వం పాటించిందని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. అమెరికా కలల్లో వారిని భాగస్వాములు చేసిందన్నారు. భారతీయ మూలాలున్న లక్షలమంది అమెరికాలో ఉన్నారని, వారిలో కొందరు ఈసభలో ఉన్నారన్నారు. నావెనుక ఉన్న వ్యక్తి కమలా హ్యారిస్ చరిత్ర సృష్టించారని అన్నారు. అమెరికా కాంగ్రెస్ ఉభయసభల నుద్దేశించి ప్రధాని మోడీ గంటసేపుపైగా ప్రసంగించారు. ఆయన భిన్నమైన అంశాలను ప్రస్తావించారు. ప్రసంగంలో అనేకసార్లు సభ్యులు లేచి నిలబడి చప్పట్లు చరిచారు. రాజకీయ నాయకులుగా విభేదాలు ఉండవచ్చుని కానీ దేశానికి సంబంధించి ఒకే స్వరంతో ఉండాలన్నారు. ఆలోచనలు ≫7



## బిజెపిపై సమర శంఖారావం

# 17 విపక్షాల ఉమ్మడి పోటీ

### మహాకూటమి తొలి భేటీ నిర్ణయం

### తదుపరి సమావేశం వచ్చేనెల సిమ్లాలో

### ఆర్డినెన్స్‌పై కాంగ్రెస్ స్పష్టత ఇవ్వాలన్న ఆప్

### వేర్వేరు ప్రణాళికలతో సమైక్యంగా ముందుకు: ఖర్గే

### బిజెపిని గద్దె దించడమే మా ప్రణాళిక: మమత



శుక్రవారం పాట్నాలో జరిగిన విపక్ష కూటమి సమావేశంలో రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, నితీష్, లాలూ యాదవ్

**పాట్నా, జూన్ 23:** సార్వత్రిక ఎన్నికల్లో బిజెపిని కట్టడిచేసి ఓడించి మహాకూటమి ప్రభుత్వం ఏర్పాటుదిశగా ముందుకు సాగాలని విపక్ష ఐక్యకూటమి నిర్ణయించింది. శుక్రవారం పాట్నాలో జరిగిన 17 పార్టీల అధినేతల సమావేశంలో 2024 లోక్‌సభ ఎన్నికలను సమిష్టిగా ఎదుర్కొనాలని, బిజెపిని కట్టడిచేసేందుకు అభిప్రాయభేదాలను పక్కనపెట్టాలని సూచించారు. నాలుగు గంటలపాటు జరిగిన సమావేశంలో 17 పార్టీల నాయకులు వారి వారి అభిప్రాయాలు వ్యక్తం చేసారు. సమిష్టిపోరాటానికి స్పష్టమైన ప్రణాళికతో మరోసారి కూటమి సమావేశం జరుగుతుందని, సామరస్యవాతావరణంలో సమావేశం జరిగిందని, నేతలు మంచి అభిప్రాయాలు వ్యక్తంచేసారని బీహార్‌సిఎం నితీష్‌కుమార్ పేర్కొన్నారు. 17 పార్టీలు సమష్టిగా పోరాడి లోక్‌సభ ఎన్నికల్లో బిజెపిని ఓడించాలని నిర్ణ ≫7

### ఐదేళ్లుగా కేంద్రాన్ని కోరుతూనే ఉన్నాం.. అయినా సహకారం లేదు

### సాయం చేయకపోయినా పర్వాలేదు.. అభివృద్ధిని అడ్డుకోకండి

### అన్ని రంగాలలో ముందుకు వెళ్తున్నా కేంద్రానికి కనిపించదా? - మంత్రి కెటిఆర్



శుక్రవారం న్యూఢిల్లీలో రక్షణమంత్రి రాజ్‌నాథ్‌తో భేటీ అయిన మంత్రి కెటిఆర్

# తొమ్మిదేళ్లుగా ఏదీ సాయం?

### రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌తో మంత్రి కెటిఆర్ భేటీ

### కంటోన్మెంట్‌లో రోడ్ల అభివృద్ధి, స్కైవేల నిర్మాణంపై వినతి పత్రం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్23:** సహాయం చేయకపోయినా ఫర్వా లేదు... కనీసం తెలంగాణ అభివృద్ధికి ఆటంకం కలిగించవద్దని రాష్ట్ర ఐటీ,మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఢిల్లీ వచ్చిన ఆయన రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను కలిశారు. కంటోన్మెంట్‌లో రోడ్ల అభివృద్ధి, స్కైవేల నిర్మాణం తదితర అంశాలపై చర్చించి కెటిఆర్ ఆయనకు వినతిపత్రం సమర్పించారు. రక్షణ మంత్రితో సమావేశం అనంతరం ఆయన ఎంపీలు రంజిత్‌రెడ్డి, కొత్త ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎంపీ వినోద్‌కుమార్, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మందా జగన్నాథంతో కలిసి తుగ్లక్ రోడ్‌లోని సిఎం కెసిఆర్ నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర అభివృద్ధిని ప్రపంచానికి చాటేలా దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకుంటున్నామని, 'అమరులకు అసలైన నివాళి అభివృద్ధి' అన్న నినాదంతో సిఎం కెసిఆర్ అనేక కార్యక్రమాలు ప్రారంభించారని చెప్పారు. కోచ్ ఫ్యాక్టరీకి భూమిపూజ, ఆసియాలో అతిపెద్ద హౌసింగ్‌వంటివి అందులో ఉన్నాయని అన్నారు. తెలంగాణ అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని కేంద్ర ప్రభుత్వమే స్వయంగా చెబుతోందని అన్నారు.

జాతి నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్న రాష్ట్రానికి మరింత చేయూతనివ్వాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఐటీ, ఏరోస్పేస్, డిఫెన్స్, ఫార్మా, లైఫ్‌సైన్సెస్ ఇలా ≫7

## ఢిల్లీకి ఈటల, రాజగోపాల్ రెడ్డి

### బుజ్జగించే పనిలో అధిష్ఠానం

**హైదరాబాద్, జూన్ 23 ప్రభాతవార్త:** తెలంగాణలో అధికారమే లక్ష్యంగా వ్యూహాత్మకంగా ముందుకు సాగుతున్న బిజెపిలో కల్లోలం మొదలైంది. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో నివురుగప్పిన నిప్పులా నేతల మధ్య నెలకొన్న అంతర్గత విభేదాలు ఇప్పుడు భగ్గుమంటున్నాయి. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్, చేరికల కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్‌లు రెండుగా విడిపోయారు. దీంతో వీరిద్దరి వ్యవహారం పార్టీకి తీవ్ర నష్టాన్ని కలిగిస్తుంది.

ఇప్పటికే జాతీయ నాయకత్వం ఇద్దరు నాయకులను ఢిల్లీ పిలిపించుకుని విభేదాలు పక్కనపెట్టి బిజెపి విజయానికి పనిచేయాలని దిశానిర్ధేశనం చేసింది. అయినప్పటికి ఇంటింటికి బిజెపి ప్రచార కార్యక్రమంలో ఈటల రాజేందర్ దూరంగా ఉన్నారు. పార్టీ కీలక నేతలు ఈటల రాజేందర్, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిలు పాల్గొనలేదు. దీంతో తాజాగా మరోసారి బిజెపి అధిష్టానం అసంతృప్తి నేతలు బుజ్జగించే ప్రయత్నం ముమ్మరం చేశారు. రాష్ట్రంలో బిజెపి అంతర్గ విభేదాలు చెలరేగుతున్న వేళ తెలంగాణ ఆ పార్టీ అగ్రనేతలు దృష్టిసారించారు. ఈ క్రమంలోనే పార్టీలో నెలకొన్న తాజా పరిణామాలపై బిజెపి అగ్రనేతలు అమిత్ షా, జెపి నడ్డాలు ఆరా తీశారు. ఈ నేపథ్యంలో నేతలు ఈటల రాజేందర్, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని ఢిల్లీకి రావాలని ఆదేశించారు. ఈ మేరకు ఢిల్లీకి వెళ్లనున్నారు. ఇప్పటికే తెలంగాణ అధ్యక్షుడు బండి సంజయ్ ఇటీవల ఢిల్లీలో అగ్రనేతలతో వరుసగా సమావేశాలు నిర్వహించారు. ≫7

## 17 జిల్లాల్లో డిఫెన్స్ కౌన్సిల్ వ్యవస్థలు



డిఫెన్స్ కౌన్సిల్ వ్యవస్థలు ప్రారంభిస్తున్న సిజె ఉజ్జల్ భూయాన్

### ప్రారంభించిన హైకోర్టు సిజె జస్టిస్ ఉజ్జల్ భూయాన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,జూన్23:** పేదలకు న్యాయం మరింత చేరువయ్యేలా న్యాయ సేవ వ్యవస్థలు దోహదపడాలని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్ ఆకాంక్షించారు. శుక్రవారం మరో 17 జిల్లాల్లో న్యాయ సేవ డిఫెన్స్ కౌన్సిల్ వ్యవస్థను ప్రధాన న్యాయమూర్తి హైకోర్టు నుంచి ఆన్‌లైన్ విధానంలో ప్రారంభించారు. ఫిబ్రవరిలో తొలి ≫7



శుక్రవారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతున్న మాణిక్‌రావు ఠాకరే

## కాంగ్రెస్ అధిష్ఠానం షర్మిలతో టచ్‌లో ఉంది

### రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌చార్జి ఠాకరే

**హైదరాబాద్, జూన్ 23 ప్రభాతవార్త:** వైఎస్సార్‌టిపి అధినేత్రి షర్మిలతో కాంగ్రెస్ అధిష్ఠానం టచ్‌లో ఉందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్‌రావు ఠాక్రే తెలిపారు. షర్మిల వల్ల ఎపిలో కాంగ్రెస్ పార్టీకి చాలా లాభమని పేర్కొన్నారు. బిజెపి, బిఆర్ఎస్ నేతలు చాలా మంది తమతో టచ్‌లో ఉన్నారని, త్వరలో కాంగ్రెస్‌లో చాలా చేరికలు ఉంటాయని పేర్కొన్నారు. శుక్రవారం ఆయన ఢిల్లీలో ఏఐసిసి కార్యదర్శి రోహిత్ చౌదరి, ఉపాధ్యక్షులు హర్కర వేణుగోపాల్, అధికార ప్రతినిధి బండి సుధాకర్‌తో కలిసి మీడియాతో చిట్ చాట్ చేశారు. తెలంగాణలో పార్టీ నేతలంతా కలిసికట్టుగా పనిచేస్తున్నారని, పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, సిఎల్పీ నేత భట్టి విక్రమార్క పార్టీ కోసం గట్టిగా పోరాడుతున్నారని అభినందించారు. తెలంగాణ ప్రజల్లో కాంగ్రెస్‌పై రోజురోజుకూ విశ్వాసం పెరుగుతుందని, ప్రభుత్వాన్ని ఏర్పాటు కాకుండా ఎవరూ అడ్డుకోలేరు అన్నారు. పాట్నాలో విపక్షాల మీటింగ్ జరుగుతుందన్నారు. మరోవైపు ఢిల్లీలో బిఆర్ఎస్ నేతలు ≫7

# బిఆర్ఎస్‌కు ఇక గుణపాఠం

### రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్.. అందుకే అధికారం ఇవ్వండి

### ఉద్యమకారుల్ని పట్టించుకోని సిఎం: పిసిసి చీఫ్ రేవంత్



**శామీర్‌పేట, (మేడ్చల్ జిల్లా ప్రతినిధి), జూన్ 23, ప్రభాతవార్త:** గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయని బిఆర్ఎస్ ప్రభుత్వానికి వచ్చె ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని, తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ అని ఇక అధికారంలోకి తీసుకరావాల్సింది కాంగ్రెస్ పార్టీనే అని, తెలంగాణ ఉద్యమకారులు, అమరుల కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నా ప్రభుత్వం పట్టించుకోవటం లేదని టిపిసిసి అధ్యక్షులు, ఎంపి ఎ.రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా లక్ష్మాపూర్, తూంకుంట గ్రామాల్లో ఆయన పర్యటించారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సూచనల మేరకు లక్ష్మాపూర్ గ్రామంలోని కుమ్మరి ఎల్లవ్వకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.హరివర్ధన్‌రెడ్డి ఆర్థిక సహాయంతో నిర్మించిన ఇంటిని ఆమెను గృహప్రవేశం చేసి రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. రోడ్డు వెడల్పుతో కుమ్మరి ఎల్లవ్వ ఇళ్లు ఇబ్బందికరంగ మారటం, మంత్రి మల్లారెడ్డి, ప్రభుత్వం పట్టించుకోకపోవటంతో రేవంత్‌రెడ్డి నాడు రచ్చబండ కార్యక్రమంతో సందర్శించి భరోసా ఇచ్చి నేడు గృహప్రవేశం చేయించి కాంగ్రెస్ పార్టీ అండగ నిలిచిందన్నారు. లక్ష్మాపూర్‌లో జెండా దిమ్మె లేకుండానే (కూల్చటంతో) కర్రపాతి కాంగ్రెస్ జెండాను రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. తూంకుంటలోని జిల్లా ప్రెస్‌క్లబ్‌ను రేవంత్‌రెడ్డి సందర్శించి విలేకరులతో రాజకీయ పరిస్థితులపై మాట్లాడారు. ఆ తరువాత తూంకుంటలో తెలంగాణ ఉద్యమకారులు, బిఆర్ఎస్‌కు రాజీనామా చేసిన చిర్రబోయిన రాంచందర్ యాదవ్ టిపిసిసి అధ్యక్షులు ఎ.రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

పార్టీలో చేరిన రాంచందర్‌యాదవ్‌ను రేవంత్‌రెడ్డి అభినందించగ, ఆయనతో పాటు పలువురు నాయకులు స్వాగతించారు. ఆయనతో పాటు పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగ తూంకుంటలో జరిగిన సమావేశంలో టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ పేదలకు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు ఇస్తామని, దళితులకు మూడు ఎకరాల భూమి పంపిణీ చేస్తామని, కెజిటు పిజి ఉచిత విద్య అందిస్తామని,రుణమాఫీ చేస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఒంటెద్దు పోకడకు పోతుందని ఆయన ఎద్దేవా చేశారు. తెలంగాణకు రెండు సార్లు సిఎం అయి ప్రజలను మోసం చేశారని, ఇక మూడో సారి అధికారం కోసం ఆర్భాటాలు చేస్తున్నారని ఆయన విమర్శించారు.

తెలంగాణ ఉద్యమకారులను నిర్లక్ష్యం చేసిందని, తెలంగాణ కోసం తొలిదశలో 369మంది ప్రాణాలు త్యాగం చేస్తే, మలిదశ ఉద్యమంలో సుమారు 12వందల మంది ప్రాణాలు త్యాగం చేశారని, వారి కుటుంబాలను ఆదుకోవటంలో విఫలమైందని ఆయన అన్నారు. ప్రభుత్వంలో ఆడపిల్లలకు రక్షణ లేకుండ పోయిందని, సిఎం కెసిఆర్ పాలన పట్ల ప్రజలు విసుగు చెందుతు ≫7

### ఉద్యోగులు, పెన్షనర్లకు శుభవార్త

## ట్రావెలింగ్, ట్రాన్స్‌పోర్ట్ అలవెన్స్‌లు 30% పెంపు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్23:** తెలంగాణ రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు,పెన్షనర్లకు మరో శుభావార్త చెప్పింది. ఉద్యోగులు, పెన్షనర్లకు ఇచ్చే అలవెన్స్‌ను పెంచుతూ తెలంగాణ సర్కార్ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు శుక్రవారంనాడు ప్రభుత్వం విభాగాలవారీగా ఉత్తర్వులు జారీ చేసింది. జీవోలో పేర్కొన్న ప్రకారం ఉద్యోగులకు ట్రావెలింగ్ అండ్ కన్వీనియెన్స్ అలవెన్స్‌ను 30 శాతం పెంచింది. అలాగే బదిలీపై వెళ్లే ఉద్యోగులకు ట్రాన్స్‌పోర్ట్ అలవెన్స్‌ను కూడా 30 శాతం ఇస్తున్నట్లు ప్రకటించింది. సెలవు రోజుల్లో పనిచేసే లిఫ్ట్ ఆపరేటర్లు, డ్రైవర్లుకు అదనంగా 150 రూపాయలు చెల్లించేందుకు ఉత్తర్వులు జారీ చేసింది. షెడ్యూల్ ఏరియాలో పనిచేసే ఉద్యోగులకు స్పెషల్ కాంపన్సెటరీ అల ≫7

### రాజకీయాల్లో వారసత్వం

## ఎంట్రీకార్డు మాత్రమే

### వచ్చే ఎన్నికల్లో పోటీ చేయను: మండలి చైర్మన్ గుత్తా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్23:** ఎమ్మెల్సీగా తనకు ఇంకా నాలుగేళ్ల పదవీకాలం ఉందని... వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తాను పోటీ చేయనని తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తెలిపారు. పార్టీ అధిష్ఠానం అవకాశం ఇస్తే తన కుమారుడు అమిత్ పోటీలో ఉంటారన్నారు. ఒకవేళ టికెట్ ఇవ్వకపోతే పార్టీ కోసం పనిచేస్తామన్నారు. రాజకీయాల్లో వారసత్వం కేవలం ఎంట్రీకే ఉపయోగపడుతుందని... వ్యక్తిగతంగా ప్రజల మద్దతు పొందిన వారికే భవిష్యత్తు ఉంటుందని చెప్పారు. శాసనమండలిలోని తన ఛాంబర్‌లో గుత్తా సుఖేందర్‌రెడ్డి శుక్రవవారంనాడు మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. కెసిఆర్ సిఎంగా మూడోసారి బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయమని తెలిపారు. ≫7



### 'టైటాన్' అన్వేషణ విషాదాంతమే

### ఐదుగురు సాహసయాత్రికులూ మృతి 9లో

వార్త

అధికారానికి ఎదిగిన ఒక సామాన్యునిలో కన్పించే అహంకారం ప్రపంచంలో మరెక్కడా కన్పించదు.
-ఎసెన్‌బర్గ్

# 'వ్యయం' మూరెడు..!

శక్తికి మించిన సహాయంకానీ, సహకారం కానీ, చివరకు కార్యక్రమాలు చేయడం అంత శ్రేయస్కరంకాదు. మోయలేని భారం తలకెత్తుకుంటే అసలుకే మోసం వచ్చే విషయం విస్మరించకూడదు. చరిత్రలో ఎన్నో సందర్భాల్లో ఎందరో పెద్దల విషయంలో ఇది రుజువైంది. ఏదోఒకటి, రెండు సందర్భాల్లో అయితే అర్థం చేసుకోవచ్చు. కానీ అదేపనిగా, ధ్యేయంగా ఆర్థికపరిస్థితి అర్థం చేసుకోకుండా అందినకాడికి అప్పులు తెచ్చి ఇష్టానుసారంగా వెచ్చిస్తుంటే అది వ్యక్తికానీ, సంస్థకు కానీ ప్రభుత్వానికి కానీ ఏదో ఒకనాటికి చేతులెత్తకతప్పదు. దివాలాపట్టే పరిస్థితులు ఏర్పడతాయి. ఇదేమీ కొత్తవిషయం కాదు. ఎన్నో సంస్థలు, కుటుంబాలు, వ్యక్తులు ఒకనాడు దేదీప్యమానంగా వెలుగొంది ఆ బాటలో నడిచి పతనావస్థకు చేరుకున్న ఉదాహరణలు కోకొల్లలు. దివాలాకు సంకేతం ఆస్తులు కుదువబెట్టుకోవడం, అమ్ముకోవడం. అవి కూడా ఆవిరైపోయిన తర్వాత చివరి అంకమే దివాలా. దివాలా అనేది వ్యక్తి విషయంలో తీవ్రంగా పరిణమిస్తుంది. ఒకరకంగాసమాజ బహిష్కరణకు గురైనట్లే. ఆ పరిస్థితే ప్రభుత్వానికి వస్తే ఎలాఉంటుందో వేరే చెప్పక్కర్లేదు. అంతెందుకు పొరుగునున్న శ్రీలంక పరిస్థితి ఏమైందో ప్రత్యక్షంగా చూశాం. దేశంలో అనేక రాష్ట్రాలు ఇష్టానుసారంగా అప్పుల మీద అప్పులు తెచ్చుకుంటున్నాయి. కార్యక్రమాలకుహద్దూపద్దు లేకుండా వెచ్చిస్తున్నారు. ఒకదశలో అప్పు పుట్టడమే విజయం సాధించినట్లు ఉత్సవాలు చేసుకుంటున్నారు. ఒకనాడు మిగులు నిధులతో ఉన్న తెలుగు రాష్ట్రాలతోసహా దేశంలోని అనేక రాష్ట్రాలు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నాయి. వడ్డీయే యేటా వేలాది కోట్ల రూపాయలు కడుతున్న రాష్ట్రాలు లేకపోలేదు. అటు కేంద్ర ప్రభుత్వం కూడా అప్పులు తేవడంలో ఏమాత్రం వెనుకబడి లేదనే విషయం పెరుగుతున్న అప్పులు వెల్లడిస్తున్నాయి. ఆ మాటకొస్తే ప్రపంచంలోని ఎన్నోదేశాలు అప్పుల బాటలోనే పయనిస్తున్నాయి. అభివృద్ధి, సంక్షేమం కోసం అప్పులు చేశారంటే అర్థం చేసుకోవచ్చు. దానికి ఒక పరిమితి ఉంటుంది. కొన్ని పరిస్థితుల్లో ఖర్చు పెరిగిపోతుంది. ముఖ్యంగా కొవిడ్ సంక్షోభ సమయంలో దేశాలు, ఆదాయాలను మించి వెచ్చించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఫలితంగా రుణభారం పెరిగిపోయింది. రెండేళ్లలో వరుసగా మూడుసార్లు కరోనా రక్కసి విజృంభించడంతో దేశీయ, అంతర్జాతీయ రుణాలు పెరిగిపోయాయి. ప్రజారోగ్య సంరక్షణ, పేదల ఆర్థిక అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ అనేక కార్యక్రమాలు ప్రకటించడంతో వ్యయం పెరిగిపోయింది. 2019 మార్చి నాటికి రాష్ట్రాలు చెల్లించాల్సిన అప్పులు 47.86 లక్షల కోట్లు కాగా, 2022 నాటికి అవి దాదాపు 70 లక్షల కోట్లకుపైగా చేరాయి. కొన్ని రాష్ట్రాలకు అప్పులు పుట్టని పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇక పన్నుల మీద పన్నులు వేసి ప్రజల నడ్డివిరుస్తూనే ఉన్నారు. సంక్షేమ కార్యక్రమాల విషయంలో ఆర్థిక పరిస్థితి అంతగా పట్టించుకున్నట్లు కన్పించడంలేదు. అయితేమనది సంక్షేమ ప్రభుత్వమే. సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాల్సిందే. దారిద్ర్యరేఖకు దిగువనున్న కోట్లాది మంది నిరుపేద, బడుగు, బలహీనవర్గాలకు చేయూతనివ్వాల్సిందే. వారికి అన్నిరకాల సహకారాలు అందించాల్సిందే. అందులోమరో అభిప్రాయానికి తావులేదు. ప్రజాస్వామ్యవాదులెవరూ దీనిని వ్యతిరేకించరు. వ్యతిరేకించలేరుకూడా. కానీ పేరుపై జరుగుతున్న దోపిడీ మాటేమిటి? వారిని చూపి దోచుకుంటున్న వందలాది కోట్లమాటేమిటి? వేలాది కోట్ల రూపాయలు వడ్డీకి అప్పుతెచ్చుకుంటున్న డబ్బులు ఇలా దుర్వినియోగం కావడంఎంతవరకు న్యాయమో పాలకపెద్దలు మనసుపెట్టి ఆలోచించాలి. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి గ్రామీణాభివృద్ధిశాఖ ఇప్పటికే దేశవ్యాప్తంగా కొన్ని లక్షలకోట్ల రూపాయలు వెచ్చించింది. ఏపద్దు కింద ఎన్ని లక్షల కోట్లు వెచ్చించారో అధికారులకే లెక్కలు దొరకని పరిస్థితి. దారిద్ర్యరేఖకు దిగువనున్న కోట్లాది కుటుంబాలను ఆదుకుని వారిని ఆ దుర్భర పరిస్థితుల నుంచి దాటించామని అంకెలతోసహా వివరిస్తున్నారు. దేశంలో దారిద్ర్యరేఖకు దిగువనున్నవారి సంఖ్య 25 శాతానికి మించదని ఆ విభాగం స్పష్టం చేస్తున్నది. కానీ దేశవ్యాప్తంగా ఉన్న తెల్లకార్డుల సంఖ్య చూస్తే దారిద్ర్యరేఖకు దిగువనున్నవారి సంఖ్య 70శాతానికిపైగా ఉంది. అన్ని ప్రభుత్వ విభాగాలే. ఒకదానికొకదానికి పొంతన ఉండదు. ఇందులో ఏదిసత్యం, ఏది అసత్యం అన్న విషయం పాలకులకు తెలియంది కాదు. ఒకటి, రెండు కాదు. దేశవ్యాప్తంగా వేలాది కోట్ల రూపాయలు దళారుల పాలైపోతున్నాయి. ఒక్క బియ్యం పథకమే కాదు. ఏ పథకాన్ని తీసుకున్నా దళారుల ప్రమేయం పెరిగిపోతున్నది. దళారుల ఆటకట్టించలేని దౌర్భాగ్య పరిస్థితి. అప్పుడప్పుడు దాడులుచేసి చర్యలుచేపడుతున్నా ఆశించిన ఫలితాలు రావడం లేదు. లాభాల కోసమే వ్యాపారాలు చేస్తున్నారనేది వాస్తవం. కమిషన్‌ల కోసమే దళారులున్నారనేది నిజం. అలా వ్యవహరిస్తే అందుకు వారిని పెద్దగా తప్పుపట్టలేం. కానీ నెలనెలా వేలాదిరూపాయల ప్రజాసొమ్మును జీతభత్యాల రూపంలో తీసుకుంటున్న అధికారులను ఏమనాలి? వారిని ప్రోత్సహించే రాజకీయ నేతలను నిందించాలి. అప్పులు తేవడంలో ఉన్న శ్రద్ధ అవి ప్రజావసరాలకు వెచ్చించడంలో చూపాలి. రాజకీయాలకు అతీతంగా ప్రజాప్రతినిధులు అందరూ నడుంకడితే తప్ప ఈ లక్ష్యం నెరవేరే అవకాశాలు లేవు. మాటల్లోని సంక్షేమం, చేతల్లోకి తీసుకురావాలి. ప్రజాపాలకులు అనుకునేవారు ప్రతిపైసా ప్రజలసొమ్ముకు కాపలాదారులు అనే విషయాన్ని విస్మరించరాదు.

ఒకప్పుడు మానవుడు జీవితంలో నటన వృత్తిగా తీసుకునేవాడు. ఇప్పుడు నటనే జీవితంగా జీవిస్తున్నాడు.



అక్కినేని నాగేశ్వరరావు

మనిషి మృగంలా ప్రవర్తిస్తే మృగం కంటే హీనుడౌతాడు.



రవీంద్రనాథ్ ఠాగూర్

## ప్రజావాక్కు

### బిజెపితో పొత్తు అనర్థదాయకం!

రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపి, జనసేన, తెలుగుదేశం పార్టీకలిసి పోటీచేయాలన్న ఆకాంక్షను జనసేన అధినేత పవన్ కల్యాణ్ వ్యక్తపరిచారు. అయితే రాష్ట్ర విభజన సమస్యలు పరిష్కరించడంలో జాతీయస్థాయిలో బిజెపి అనుసరిస్తున్న విధానాలు ఏకపక్షంగా, ప్రజా వ్యతిరేకంగా ఉన్నాయి. ముఖ్యంగా రాష్ట్రంవిషయంలో మొదటినుంచి బిజెపి వ్యవహారశైలి న్యాయబద్ధంగా లేదు. అవకాశవాద, లాలూచీ రాజకీయాలతో ప్రజల్లో విశ్వాసం పోగొట్టుకున్నారు. రాష్ట్రాల్లో వాళ్ల చెప్పినట్లు ఆడే కీలుబొమ్మప్రభుత్వాలు ఉండాలన్న దుర్బుద్ధి ప్రస్ఫుటం! గతంలో పవన్ కళ్యాణ్ ప్రత్యేకహోదా విషయంలో పాచిపోయిన లడ్డు ఇచ్చారన్న వ్యాఖ్యను ప్రజలు మరిచిపోలేదు. వైకాపా ఓ కలువు మొక్క అయితే దానిని అన్ని విధాలా కాపాడుతున్నది బిజెపి. ఈ వాస్తవం రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి తెలుసు.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### సమన్యాయం ఎక్కడ?

పలువురు రాష్ట్రప్రభుత్వ అధికారులు కోర్టు ఆదేశాలను అమలు చేయకుండా కోర్టుధిక్కారానికి పాల్పడుతున్నారు. ఇలా అమలు చేయని సందర్భాల్లో బాధితులుమరల కోర్టుని ఆశ్రయించాల్సిన దుస్థితి నెలకొంది. ఈ విధంగాదాఖలైన పిటిషన్‌లు ఇప్పటికే నాలుగువేలు దాటిపోయాయి. కేసుల పరిష్కారం కాదు కదా అసలున్యాయస్థానం ఆదేశించినా కోర్టు వాయిదాలకు సంబంధిత అధికారులు హాజరు కావడం లేదు. ఈ విధంగా కోర్టులను లెక్కచేయనప్పుడు ఆ న్యాయస్థానాల అవసరం ఉందా? ఇదే సామాన్యులు ధిక్కరిస్తే పర్యవసానం ఈ విధంగానే ఉంటుందా? రాష్ట్రంలో ప్రజాస్వామ్యం అంతరించి అరాచక పాలన సాగుతోందని చెప్పడానికి కోర్టు ధిక్కారాలే సజీవ సాక్ష్యం.

-జి.కృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### తునిలో విధ్వంసం సూత్రధారులెవరు?

కాపు ఉద్యమానికి కాకినాడ నగర శాసనసభ్యులు ఎంతగానో సహకరించారని ముద్రగడ పద్మనాభం ఇప్పుడు నర్మగర్భంగా చెప్పారు. మరి ఆనాడు తుని పట్టణంలో జరిగిన విధ్వంసం, రత్నాచల్ ఎక్స్‌ప్రెస్ రైలు దహనం సూత్రధారులు, పాత్రధారులు సహకరించినవారి వివరాలు కూడా పద్మనాభం బయటపెట్టాలి. అలాగే పద్మనాభం గారిని వెనుకనుంచిప్రోత్సహించినవారు వెన్నుదన్నుగా ఎవరెవరు నిలిచారో చెబితే జనసేన కార్యకర్తలు వారిపై ఎటువంటి విమర్శలు చేయకుండా జాగ్రత్తపడతారు. పద్మనాభం ఆపై ఆందోళన చెందాల్సిన అవసరం ఉండదు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### దీనావస్థలో యూనివర్సిటీలు

ఒకప్పుడు యూనివర్సిటీలు విద్యార్థులు, ప్రొఫెసర్స్‌లతో నిండిపోయి కళకళ లాడుతుండేవి. పరిశోధనలు చేసి గొప్ప గొప్ప మేధావులు పుట్టుకొచ్చేవారు. యూనివర్సిటీలు విద్యాబండాగారాలుగా వెలసిల్లేవి. పరిశీలనాత్మకమైన లోతైన పరిశోధనలు జరిగేవి. ఒకప్పుడు యూనివర్సిటీల్లో సీటురావడమే గొప్ప అదృష్టంగా భావించేవారు. కానీ ఇప్పుడాపరిస్థితి కనపడడంలేదు. విద్యార్థులు లేక యూనివర్సిటీలు వెలవెలబోతున్నాయి. ప్రొఫెసర్స్ లేక చాలా డిపార్ట్‌మ్మెంట్స్ మూతపడబడి పరిశోధనలు కుంటుపడుతున్నాయి. ప్రభుత్వం మాత్రం యూనివర్సిటీలకు ఖాళీ అయినవీసి, రెక్టార్‌పోస్టులను భర్తీ చేస్తోంది తప్ప ఖాళీ అయిన ప్రొఫెసర్స్ పోస్టులను భర్తీచేయడంలేదు. మునుపటిలా యూనివర్సిటీలు కళకళలాడాలంటే ప్రభుత్వంవెంటనే ఖాళీ పడి ఉన్న ప్రొఫెసర్స్ పోస్టులను వెంటనే భర్తీచేయాలి. డిగ్రీఅయిన విద్యార్థులకు యూనివర్సిటీలో చదివేలా చేసి ఉపాధి కల్పించాలి.

-దస్తగిరి, సోగనూర్, కర్నూల్

### తప్పుతున్న అంచనాలు

ప్రపంచంలో ఏ దేశానికి లేని విధంగా మన దక్షిణాది రాష్ట్రాలకు ప్రకృతి ప్రసాదించిన పెద్దవరం రుతుపవనాలు. కానీ శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం ఎంతపెరిగినా వర్షం పడడంపై పూర్తి స్థాయి అంచనాలు వెలువరించడంలో మన శాస్త్రజ్ఞులు విఫలమవుతున్నారు. మనదేశంలో దశాబ్దకాలం క్రితం ఏర్పాటైన ప్రత్యేక మాన్సూన్ మిషన్ ప్రగతి అంతంత మాత్రంగా ఉంది. ఈ మిషన్ ద్వారా పరిశోధనలు మరింత వేగంగా విస్తృతం కావడానికి అవసరమైన నిధులు, విధులతో కూడిన కార్యాచరణ చేపట్టాల్సిన అవసరంఉంది. భారతదేశం కూడా వాతావరణానికి ప్రత్యేకంగా ఇన్‌శాట్3-డి ఉపగ్రహాన్ని అందించే పరిజ్ఞానంలో సమన్వయం కొరవడటం వల్ల పూర్తిస్థాయిలో ఖచ్చితమైన ఫలితాలు రావడం లేదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ యేడాది వాతావరణంలో మార్పులు ఊహించని స్థాయిలో ఉండడంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరికి గురవుతున్నారు.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### రిటైర్మెంట్ వయసు 58 మంచిది

ఇటీవలకాలంలో కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ఉద్యోగస్తుల రిటైర్మెంట్ వయస్సు ఏకంగా 61 సంవత్సరాలు పెంచడం మంచిదేనా? లక్షల మంది నిరుద్యోగులు ఉద్యోగాలు లేకుండా బాధపడుతుంటే రిటైర్మెంట్ వయస్సు పెంచడం మంచిది కాదు. ఉన్నవాడికే పెడతాం లేనివాడికి ఏమీ వద్దు అంటే ఎలా? ఇకనైనా ఉద్యోగస్తులకు 58సంవత్సరాలు రిటైర్మెంట్ వయస్సు ఉండేలా చర్యలు తీసుకోవాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేట జిల్లా

# ప్రజాచైతన్యమే అసలైన పరిష్కారం!

*కొందరు సంపన్నులు భారత పౌరసత్వాన్ని వదులుకొని అమెరికా, ఐరోపా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, బ్రిటన్ లాంటి దేశాలకు వెళ్లిపోతున్నారు. ఆయా దేశాల నిబంధనల మేరకు డబ్బులు చెల్లించి ఆ దేశ పౌరసత్వాలను తీసుకుంటున్నారు. అక్కడ ఏదో ఒక వ్యాపారం చేసుకుంటూ స్థిరపడిపోవాలనుకునేవారి సంఖ్య రానురాను పెరిగిపోతున్నది. 2015-19 మధ్యకాలంలో ఏకంగా దాదాపు ఆరులక్షల అరవైవేల మంది భారతీయులు మనదేశ పౌరసత్వాన్ని వదులుకొని విదేశాలకు వెళ్లినట్లు ఇటీవల పార్లమెంటులో కేంద్రహోంశాఖ సహాయ మంత్రి ప్రకటించారు. అమెరికాలో డొనాల్డ్‌ట్రంప్ కాలంలో ఆయన వ్యవహారశైలితో కొంతవరకు తగ్గినా ఇప్పుడు బైడెన్ వచ్చిన తర్వాత పుంజుకుంటున్నది. ఇక నిజాయితీపరులైన అధికారుల పరిస్థితి అడకత్తెరలో పోకచెక్కలా ఉంది.*

**దామెర్ల సాయిబాబ**

నిజం గెలిచే మాట వాస్తవమే కావొచ్చు. గెలిచేదంతా నిజమే అనుకోవడం పొరపాటే. అలాగే కళ్లముందు కన్పించేదంతా నిజం కాకపోవచ్చు. కొంతకాలం నిజం అని నమ్మినా, నమ్మించినా కాలం గడిచే కొద్దీ వాస్తవాలు బయటపడక తప్పదు. అందుకే గతంలో ప్రజానేతలు ఎంతో క్రమశిక్షణతో ప్రజలకు ఆదర్శణీయంగా, అనుకరణీయంగా ఉండేందుకు ప్రయత్నించేవారు. బంధుప్రీతికి పాల్పడేందుకు ఏమాత్రం ఇష్టపడేవారుకాదు. వారి అంతరంగాల్లో స్నేహితులకు, అనుచరులకు, బంధువులకు సహాయపడాలనే కోరిక కొందరి నేతలకు మనసులో ఉన్నా బయటకు కన్పించకుండా చట్టనిబంధనలను అతిక్రమించకుండా జాగ్రత్తలు తీసుకునేవారు. తమను ఎప్పుడూ వెయ్యికళ్లు నిశితంగా పరిశీలిస్తున్నాయనే జంకు, భయం ఆనాటి నేతలకు ఉండేది. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. రాజకీయాలకు ప్రధాన అర్హతల్లో ఒకటి డబ్బు అనేది తెలిపోయిన తర్వాత ఈ వ్యాపారం, ఆ వ్యాపారం అని కాదు. ఎక్కడ లాభాలు ఉంటే అక్కడ వాలిపోతున్నారు. వ్యాపారాలే కాదు ఏకంగా రాజకీయాన్ని కూడా వ్యాపారంగా మార్చుకున్న పెద్దలు లేకపోలేదు. ఎన్నికల్లో డబ్బు వెదజల్లి గెలవడం ఆ తర్వాత అంతకు నాల్గింతలు సంపాదించుకునేందుకు ఆరాటపడుతున్నారు. కానీ ఇది రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగించడమేకాదు ప్రజాస్వామ్యాన్ని కూడా ప్రశ్నార్థకం చేస్తున్నది. పూర్వం రాజులు కూడా వ్యాపారాలు చేసిన దాఖలాలు లేవు. ప్రభువులు వ్యాపారులైతే ప్రజలు బికారులు అవుతారని ఖచ్చితంగా పాలకులు వ్యాపారాల్లోకి అడుగిడరాదని చాణక్యుడుఆనాడే చంద్రగుప్తుని ఉపదేశించారు. వ్యాపారాలు, వ్యాపారస్తులు గీత దాటితే ధరలు పెంచో, కల్తీకిపాల్పడో ప్రజలను దోపిడీ చేసేందుకు ప్రయత్నిస్తున్నప్పుడు వారిని నియంత్రించి గాడిలోపెట్టే సర్వాధికారాలున్న ప్రభువులే వ్యాపారాల్లో భాగస్వాములు అయితే ప్రజల సంగతేమిటనే ప్రశ్న ఆనాడే ఉదయించింది. ఈ ఆలోచనలతోనే ఆనాటి ప్రభువులు ఎవరూ వ్యాపారం చేసేవారు కాదు. తమ ఆ స్థానంలో కీలకపదవుల్లో ఉన్నవారిని చేయనిచ్చేవారు కాదు. స్వాతంత్ర్యం రాకముందు రాజులు, రాజ్యాల చరిత్ర పరిశీలించినా నేరుగా వ్యాపారాల్లోకి దిగినట్టు కన్పించదు. వారేకాదు వారి ఆ స్థానంలోని మంత్రులు కానీ సైన్యాధ్యక్షులు కానీ మరే ఇతర ఉద్యోగులు కూడా వ్యాపారాలు చేసేందుకు సాహసించేవారు కాదు. రాజులు పోయారు, రాజ్యాలు పోయాయి. ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులే ప్రభువులు అయిపోయారు. స్వాతంత్ర్యం వచ్చిన మొదట్లో రాజకీయ విలువలు పాటించేవారు. పదవి వస్తే ఒక బాధ్యతగా భావించేవారు. ప్రజల సొమ్ముకు తాము కాపలాదారులమనే విషయాన్ని కూడా విస్మరించేవారు కాదు. అందుకే ఎంతోమంది ప్రజాప్రతినిధులు రెండు, మూడు సార్లు కీలకమైన మంత్రిపదవులు, ముఖ్యమంత్రి పదవులు నిర్వహించినా కేంద్ర స్థాయిలో పదవులు నిర్వహించినా చివరకు తమకంటూ ఏమీ మిగిలించుకోకుండా కీర్తిని మాత్రమే మూటకట్టుకొనిపోయారు. అలాంటి నేతలు ఎందరో ఉన్నారు. జాతీయ స్థాయిలో సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్, లాల్‌బహదూర్ శాస్త్రి, గుల్జారీలాల్ నందా లాంటి మహానుభావులు ఎందరో. మన తెలుగు రాష్ట్రాలకు సంబంధించి టంగుటూరి ప్రకాశంపంతులు, దామోదరం సంజీవయ్య లాంటివారు ముందువరుసలో ఉంటారు. ముఖ్యమంత్రులుగా పనిచేసినా ఎలాంటి ఆరోపణలకు, అవకతవకలకు అవకాశం లేకుండా అవినీతిజిడ్డు అంటకుండా నిరాడంబరంగా జీవనం సాగించిన రాజకీయనేత ప్రకాశం పంతులు. అలాగే సంజీవయ్య కూడా నిరాడంబరతకు, నిజాయితీకి నిలువుటద్దంగా నిలిచారు. ఆయనను ముఖ్యమంత్రిగా నియమించాలని హస్తినలో ఆనాటి కాంగ్రెస్ అధిష్టాన వర్గం నిర్ణయం తీసుకున్న తర్వాత కొందరు పార్టీ సీనియర్ నేతలు సంజీవయ్య ఇంటికి వెళ్లి పూరింట్లో ఉన్న ఆయనతల్లికి ఆమె కుమారుడు ముఖ్యమంత్రి అయ్యారనే సమాచారం అందించి శుభాకాంక్షలు తెలిపితే 'మా వాడికి జీతం ఏమైనా పెరుగుతుందా అని అడిగింది' ఆ మాటలతో కాంగ్రెస్ పెద్దలు విస్తుపోయారు. మనతెలుగు రాష్ట్రాలకు సంబంధించి అంతటి స్థాయికాకపోయినా వావిలాల గోపాలకృష్ణయ్య, జువ్వాడి చొక్కారావు లాంటి వారెందరినో ఉదహరించవచ్చు. కానీ రాను రాను అలాంటి వారి సంఖ్య తగ్గిపోతున్నది. వ్యాపారాలను నియంత్రించి, అక్రమాలను నిరోధించి ప్రజలను దోపిడీకి గురికాకుండా నిత్యం కాపాడాల్సిన అధికారాలు ఉన్న ప్రజాప్రతినిధులే వ్యాపారాల్లోకి అడుగుపెడితే ప్రజల పరిస్థితి ఎంత భయంకరంగా మారుతుందో రాజ్యాంగ నిర్మాతలు ఆనాడే ఊహించి ప్రజాప్రతినిధులకు కొన్ని నియమ నిబంధనలను చట్టంలో పొందుపరిచారు. 1951 ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం ఆదాయం సమకూర్చే ఏ పోస్టులో కానీ, ఏ కాంట్రాక్టులో కానీ ప్రజాప్రతినిధులు భాగస్వామ్యం కారాదని ఎన్నికల్లో పోటీ చేయకముందే వాటన్నింటిని వదులుకోవాలని నిబంధనలు విధించారు. ఆ నిబంధనలను నేటికీ కొనసాగుతున్నాయి. కానీ ఇప్పుడు జరుగుతున్నది ఏమిటి? నిబంధనలోని లొసుగులను ఆధారంగా చేసుకొని వ్యాపారాలు చేస్తున్నారు. లాభసాటి వ్యాపారం ఏమైన ఉందంటే ముందుగా అక్కడ వాలిపోయేది రాజకీయ నాయకులే. ఇటీవల కొందరు కీలక పదవుల్లో ఉన్న అధికారులు కూడా ఈ వ్యాపారాల్లో భాగస్వాములు అవుతున్నారు. ప్రత్యక్షంగా కాకపోయినా బినామీ పేర్లతోనో, సన్నిహితుల పేర్లతోనో వ్యాపారాలు నిరాటంకంగా కొనసాగిస్తున్నారు. అదీ ఇది అనికాదు. లాభాలు అధికంగా ఉన్న వాటిని దక్కించుకుంటున్నారు. గతంలో జరిగిన పెట్రోలు పంపుల కేటాయింపులను పరిశీలించండి, గ్యాస్ డీలర్‌షిప్ తీసుకోండి, కాంట్రాక్టులు చూడండి, రియల్‌ఎస్టేట్ వ్యాపారాలు, చివరకు విద్య, మద్యం వ్యాపారాల్లో కూడా భాగస్వాములు అయిపోతున్నారు. ఇక కాంట్రాక్టు విషయం పరిశీలిస్తే కన్‌స్ట్రక్షన్ కంపెనీలు ఎవరెవరివో మామూలు ప్రజలకు కూడా తెలుసు. లాభసాటిగా ఉన్న ఏ బడావ్యాపారాన్ని అయినా తీసుకుంటే అందులో పరోక్షంగా పెద్దలపాత్ర కన్పించకపోదు. వాటిలోఎలాంటి అక్రమాలు చోటు చేసుకుంటున్నా కన్నెత్తి చూసే సాహసం అధికారులు చేయలేకపోతున్నారు. దేశవ్యాప్తంగా ఎవరెవరు ఏయే కాంట్రాక్టులు చేస్తున్నారో, ఎవరికి మద్యం వ్యాపారాలు ఉన్నాయి? విద్యాసంస్థలు ఎవరివి? ఎవరి పేరుమీద ఉన్నాయి? ఎవరు నడుపుకుంటున్నారు? ఇదంతా జగమెరిగిన సత్యం.. ఈధోరణి ఇలా పెరిగిపోతే అసలు వ్యాపారస్తులు ఉంటారా? ఉంటే పోటీలో నిలబడగలుగుతారా? ప్రజల పరిస్థితి ఏమవుతుంది? వారి అండదండలు లేకుండా కొన్ని వ్యాపారాలు నడవని దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. అధికారంలో ఉన్నవారికి దక్షిణ, తాంబూలాలు సమర్పించుకొని వారి దయను సంపాదించుకొని వ్యాపారాలు నిర్వహించుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. పోనీ అధికారంలో ఉన్నవారి అభీష్టం మేరకు అన్ని సక్రమంగా సమకూర్చి ప్రసన్నులను చేసుకుంటే ఎన్నికల్లో ఆపార్టీ పరాజయం అయితే మరో పార్టీ అధికారంలోకి వస్తే అలాంటి వ్యాపారులు చుక్కలు చూడాల్సి వస్తున్నది. వ్యాపారాలకు స్వస్తిచెప్పి ఇతర ప్రాంతాలకు తరలిపోవాల్సి వస్తున్నది. దేశవ్యాప్తంగా ఈపరిస్థితి ఆందోళనకరంగా తయారవుతున్నది. కొందరు సంపన్నులు భారత పౌరసత్వాన్ని వదులుకొని అమెరికా, ఐరోపా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, బ్రిటన్ లాంటి దేశాలకు వెళ్లిపోతున్నారు. ఆయా దేశాల నిబంధనల మేరకు డబ్బులు చెల్లించి ఆ దేశ పౌరసత్వాలను తీసుకుంటున్నారు. అక్కడ ఏదో ఒక వ్యాపారం చేసుకుంటూ స్థిరపడిపోవాలనుకునేవారి సంఖ్య రానురాను పెరిగిపోతున్నది. 2015-19 మధ్యకాలంలో ఏకంగా దాదాపు ఆరులక్షల అరవైవేల మంది భారతీయులు మనదేశ పౌరసత్వాన్ని వదులుకొని విదేశాలకు వెళ్లినట్లు ఇటీవల పార్లమెంటులో కేంద్రహోంశాఖ సహాయ మంత్రి ప్రకటించారు. అమెరికాలో డొనాల్డ్‌ట్రంప్ కాలంలో ఆయన వ్యవహారశైలితో కొంతవరకుతగ్గినా ఇప్పుడు బైడెన్ వచ్చిన తర్వాత పుంజుకుంటున్నది. ఇక నిజాయితీపరులైన అధికారుల పరిస్థితి అడకత్తెరలో పోకచెక్కలా ఉంది. ఇక రాజకీయ ఒత్తిడిని ఎదుర్కొని ఈ అక్రమాలను ఆపలేరు. నిరోధించి ఉద్యోగాల్లో కొనసాగలేరు. అందుకే కొందరు సర్దుకుపోవడమే సౌఖ్యం అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. రాజకీయాల్లో డబ్బు ప్రాధాన్యత పెరిగే కొద్దీ పరిస్థితులు దిగజారిపోతున్నాయి. ప్రజాస్వామ్యం ప్రశ్నార్థకంగా మారుతుంది. నోటుకు ఓటు దుస్సంప్రదాయం రూపుమాపితే తప్ప ఈపరిస్థితుల్లో మార్పువచ్చే అవకాశాలు కన్పించడం లేదు. అందుకు ప్రజా చైతన్యమే ఏకైక పరిష్కారం. ●

# చైనాతో అమెరికా సయోధ్య సాధ్యమేనా?


**కనుమ ఎల్లారెడ్డి**

పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే దేశాలు చైనా, అమెరికా. రెండు దేశాలు ధీటైనవే. ఈ దేశాల మధ్య సయోధ్య ఏమాత్రం లేదు. అమెరికాను నిలువరించాలనే చైనా వ్యూహం. చైనా ఎన్ని ప్రయత్నాలు చేసినా అగ్రరాజ్యంతో సయోధ్య సాధ్యం కాదు. అందు నిమిత్తమే అమెరికాయే చైనాతో సంబంధాల కొరకు ముందడుగు వేసింది. చైనాతో సంబంధాలు మెరుగుపరుచుకోవడానికి నడుం కట్టింది. సమకాలీన పరిస్థితులలో, మారుతున్న పరిణామాల దృష్ట్యా అమెరికా విదేశాంగ మంత్రి బ్లింకెన్ చైనా పర్యటన చేశారు. బీజింగ్‌లో చైనా విదేశాంగ మంత్రి క్విన్‌గాంగ్‌తో భేటీఅయ్యారు. ఐదు సంవత్సరాల తరువాత చైనాలో అమెరికా విదేశాంగ మంత్రి పర్యటించడం ఇదే మొదటిసారి. రెండుదేశాల మధ్య ఉద్రిక్తతలు పొడచూపుతున్న తరుణంలో ఆయన పర్యటించడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఎందుకంటే విశ్వంలో ఎన్నడూ లేని ఉద్రిక్తతలు రెండు దేశాల మధ్య చోటు చేసుకున్నాయి. రష్యా, ఉక్రెయిన్ యుద్ధంలో అవి బయటపడ్డాయి. రష్యాకు చైనా అండగా ఉంటే ఉక్రెయిన్‌కు అమెరికా ఆయుధాలు సరఫరా చేసింది. ఉక్రెయిన్ ఇంత మాత్రం పోరాడుతుందంటే అది అమెరికా ఇచ్చిన ఆయుధాలతోనే. చైనా మాత్రం రష్యాకు గట్టి తోడ్పాటు అందించింది. బ్లింకెన్ పర్యటనలో ఏ అంశం చర్చకు వచ్చింది తెలియరాలేదు. కీలక అంశాలు ఏవీ చర్చించలేదు. అంత నవ్వుతూ కరచాలనంతోనే సాగింది. ఇదిలా ఉండగా అమెరికా అధ్యక్షుడు బైడెన్ మాట్లాడుతూ త్వరలో జిన్‌పింగ్‌ను కలుస్తానని, తమ మధ్యనున్న ఉద్రిక్తతలు తగ్గించుకోవడానికి సామరస్యం చోటు చేసుకోవడానికి చైనా అధ్యక్షుడిని కలుస్తానని చెప్పడంగమనార్హం. ఈ విషయంలో జిన్‌పింగ్ పెదవి విప్పకపోవడం ఆశ్చర్యం. ఎందుకంటే అమెరికా ఒక బెలూన్‌ను ప్రదర్శించింది. బెలూన్ గురించి చైనాకు అంతగా తెలియదని, దాని వలన ఎటువంటి ఉద్రిక్తతలు కాని యుద్ధ పరిణామాలుకాని జరగవని బైడెన్‌చెప్పారు. ఈ బెలూన్ విషయంపై పూర్తి అవగాహన జిన్‌పింగ్‌కు కల్పిస్తానని బైడెన్ చెప్పారు. ఇటీవల కాలంలోనే కాక సాధారణంగా కూడా చైనా, అమెరికాల మధ్య అనేక అంశాలలో వైరం పెరిగింది. రెండు దేశాలు ఐక్యరాజ్యసమితి భద్రతామండలిలో శాశ్వత సభ్య దేశాలు. సమావేశంలో ఒకరి ముఖాలు ఒకరు చూసుకోవాల్సిందే. ఇక్కడ ప్రతిపాదన బైడెన్ తెచ్చాడుకనుక ఇద్దరూ కలుసుకొని శాంతి వాతావరణంలోచర్చలు ఫలించాలని కోరుకుందాం. ఈ రెండు దేశాలు ఒకవేళ ఏకమైతే రష్యా, ఉక్రెయిన్ యుద్ధం మరోమలుపు తిరుగుతుంది. అప్పుడు రష్యా, ఉత్తరకొరియాతో సఖ్యతతో మసలుకోవచ్చు. అంతర్జాతీయంగా ఎప్పుడు, ఏ పరిస్థితులు పొడచూపుతా యో చెప్పడంకష్టం. చైనా అమెరికా కలిస్తే అది ఒచరిత్ర అవుతుంది. అయితే రెండుదేశాలు ఒక నిబద్ధతతో ఉండాలి. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం నిలుపుదల చేయాలని ఈ రెండు దేశాలు ఒక శాంతి సమావేశం ఏర్పాటుచేస్తే, ఆ శాంతి సమావేశంలోని నిబంధనలు రష్యా, ఉక్రెయిన్ ఒప్పుకోవాలి. అమెరికా నిబంధనలను ఎట్టి పరిస్థితుల్లో రష్యా ఒప్పుకోదు. ఏమైనా నచ్చచెపితే చైనా చెప్పాలి. లేదా భారత్ చెప్పాలి. అప్పుడే యుద్ధం ఒక ముగింపు దశకు వస్తుంది. ●

# ఫీజుల దోపిడీని నియంత్రించలేరా?

**జివ్వాజి దిలీప్ సాహూ**

మనదేశంలో మొదటి నుండి విద్యకు అధిక ప్రాధాన్యం ఉండేది. మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా ప్రపంచ అవసరాలకు అనుగుణంగా, ప్రపంచంలో విద్య తన రూపాన్ని మార్చుకుంటూ కొత్తపుంతలు తొక్కుతూ వచ్చింది. రోజురోజుకూ కంప్యూటర్ మీద ఆధారపడి బతకడం పెరిగిపోయి సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ల అవసరం పెరిగిపోయింది. దానికి అనుగుణంగానే ఇంజినీరింగ్ విద్య ప్రాముఖ్యం పెరిగిపోయి అందులోనూ కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్‌కి మరింత ప్రాముఖ్యత పెరిగింది. అందుకు అనుగుణంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి పేద విద్యార్థికి నాణ్యమైన ఇంజినీరింగ్ విద్యను అందించే ప్రయత్నాలు చేస్తున్నాయి. అయితే ఆనాడు దేశంలో, రాష్ట్రంలో ఒకటి రెండు మాత్రమే ఇంజినీరింగ్ కళాశాలలు ఉండేవి. సామాన్యులు బీద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఇంజినీరింగ్ విద్యను అందించాలనే సదుద్దేశ్యంతో ప్రభుత్వాలు ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాలలను ఏర్పాటు చేశారు. అయితే ఒక దశలో ప్రపంచ అవసరాలకు అనుగుణంగా కావలసిన సంఖ్యలో ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాలలు ఇంజినీర్లను అందించలేకపోయాయి. ఆ సమయంలో సాధ్యమైనంత ఎక్కువ మందికి ఇంజినీరింగ్ విద్యను అందించాలనే ఉద్దేశ్యంతో నాటి ప్రభుత్వం కొంత మంది పేరు మోసిన వ్యక్తులు ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలలను ఏర్పాటు చేసేలా ఆలోచనను చేసింది. అదే అదునుగా ఆ ఆలోచనతోనే ఉన్న కొంత మంది పెద్ద మనుషులు ప్రైవేట్ కళాశాలలను నడిపిస్తాం అని ప్రభుత్వాన్ని సంప్రదించారు. ప్రభుత్వం ప్రైవేట్ కళాశాలలకు వెంటనే అనుమతులు మంజూరు చేసింది. అలా ఇంజినీరింగ్ కళాశాలలు ఒక్కొక్క వృత్తాంతంతో ఏర్పటినప్పటికీ చివరికి ఇంజినీరింగ్ విద్యను అయితే అందిస్తాయి అనే సదుద్దేశ్యంతో ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. అయితే ఇప్పటికీ ఇంజినీరింగ్ విద్య కొన్ని వర్గాలకు మాత్రమే పరిమితమైంది. ఆ తర్వాత ఏర్పడిన ప్రభుత్వాలు చిట్టచివరి వ్యక్తి వరకు విద్య, వైద్యం, గృహం, చదువుకోవాలనుకున్న ప్రతి విద్యార్థికి ఇంజినీరింగ్ విద్యను అందించాలనే లక్ష్యంతో వై.ఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆనాడు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని తీసుకొచ్చారు. ఈ పథకం కారణంగా లక్షలాది మంది బిసి, మైనారిటీ విద్యార్థులు, ఈబిసి విద్యార్థులు కూడా ఇంజినీరింగ్ విద్యను చదువుకోగలిగారు. ప్రపంచ అభివృద్ధిలో తమ పాత్రను పోషించే విధంగా ఈ పథకంతోసాధ్యపడింది. పాఠశాలకు వెళ్లి, నల్లపలకలను సైతం తాకలేమనుకున్న లక్షలాది మంది తమ చేతులతో కంప్యూటర్ స్క్రీన్‌లను తాకగలిగారు. ఊరి పొలిమేరలు సైతం దాటని చాలా మంది కుటుంబాల నుండి కూడా విద్యార్థులు హైటెక్‌సిటీ, సైబర్‌టవర్స్, అమెరికా, లండన్ వరకు వెళ్లగలిగారు. ఈ విషయాన్ని ఆసరాగా తీసుకొని రెండు తెలుగు రాష్ట్రాల్లో యాజమాన్యాల ధనార్జన ఆశల కారణంగా వందల కొద్ది ఇంజినీరింగ్ కళాశాలలు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చి విద్యావ్యాపారానికి, ఇంజినీరింగ్ విద్యను అంగట్లో సరుకుగా మార్చాయి. అయినా కూడా నాణ్యమైన ఇంజినీరింగ్ విద్యను అందక విద్యార్థులు సతమతమవుతున్నా, విద్యా వ్యాపారం



కారణంగా ఇంజినీరింగ్ విద్యను భ్రష్టుపట్టించారు. క్యాంపస్ ప్లేస్‌మెంట్‌ల పేరుతో ఫేక్ ఆఫర్ లెటర్లను చూపిస్తూ రోజురోజుకు ఇంజినీరింగ్ విద్యపై మోజును పెంచేశారు. మొదట ప్రభుత్వం ఇచ్చే 35వేల రూపాయలకే ఇంజినీరింగ్ విద్యను బోధిస్తాం అని హామీలు ఇచ్చి, రానురాను తమకు 35వేలు సరిపోవట్లేదు అని ప్రభుత్వాలను శాసించేస్థాయికి యాజమాన్యాలు ఎదిగాయి. అంతేకాకుండా దాదాపు 40 కళాశాలలు అటానమస్ కళాశాలలుగా ఏర్పడ్డాయి. అంతేకాకుండా యాజమాన్యాలు గ్రూపులుగా విడిపోయి ఒక్కొక్క గ్రూపు ఒక్కొక్క రాజకీయపార్టీతో బంధుత్వాలు ఏర్పాటు చేసుకొని ఇంజినీరింగ్ కళాశాల దోపిడీని బి కేటగిరి సీట్ల దందాను అధికారికంగా చేయడం మొదలుపెట్టడం పట్ల రాష్ట్ర ప్రజానీకం విద్యార్థిలోకం తీవ్ర దిగ్భ్రాంతికి గురవుతున్నారు. ఒక్కో కళాశాలలో దాదాపు వెయ్యిసీట్లుంటే 300సీట్లు బి కేటగిరి పరిధిలోకి వస్తాయి. ఒక్కొక్క సీటును 10 లక్షల నుండి 20 లక్షల వరకు అమ్మితే ఒక్కో కళాశాలలో 30కోట్ల నుండి 60కోట్ల వరకు అక్రమంగా సంపాదిస్తున్నారు. కనీసం బి కేటగిరి నోటిఫికేషన్ వచ్చేవరకు కూడా ఈవ్యాపారాన్ని ఆపరు. చివరికి ప్రభుత్వాలను శాసించి, తమ కళాశాలలను ఫీజులను 35వేల నుంచి రెండు లక్షల 90వేల వరకు పెంచుకొనే స్థాయికి ఎదిగాయి. దీనికి ప్రతిఫలంగా ప్రభుత్వాలు కూడా ఒక దశలో యాజమాన్యాలతో తమ గొంతెమ్మ కోరికలను తీర్చుకునేవారు. ఇలాయాజమాన్యాలు, ప్రభుత్వాలు కలిసి ఇంజినీరింగ్ విద్యను అంగట్లో సరుకుగామార్చాయి. అయితే ఇక్కడ ప్రభుత్వం మీద కూడా అధిక ఆర్థికభారం పడడం లేదు. అదనంగా మళ్లీ విద్యార్థులపైనే అధిక ఫీజు భారంపడింది. ఈ రకంగా నాడు ఎన్నో ఉన్నత ఆశలతో ఏర్పాటు చేసిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకానికి తూట్లు పొడిచారు. అదే విధంగా నాడు ఎన్నో ఉన్నత ఆశయాలతో ఏర్పాటు చేసిన ఇంజినీరింగ్ కళాశాలలను మనీ కలెక్షన్ కేంద్రాలుగా తయారు చేశారు. యాజమాన్యాల ధనార్జన కారణంగా దారిద్ర్యరేఖకు దిగువనున్న లక్షల మంది విద్యార్థుల జీవితాల్లో ఇంజినీరింగ్ విద్యకలగానేమిగిలింది. ఈ దోపిడీ చాలదన్నట్లు కొన్ని ఇంజినీరింగ్ కళాశాలల్లో మేము నాణ్యమైన విద్యను అందిస్తున్నామని భ్రమలను కల్పించి విద్యావ్యాపారాన్ని అధికారికం చేశాయి. ఒక్కొక్క ఇంజినీరింగ్ కళాశాలలో ఒక్కో సిఎస్‌ఈ సీటు 10 లక్షలకు అమ్ముకోవడం ప్రారంభించారు. అటువంటి సీట్లు ఇంజినీరింగ్ కళాశాలలో 110 నుంచి 200 వరకు ఉన్నాయి. అటానమస్ పేరుతో అడ్మిషన్లు చేసుకొని తదనంతరం అటెండెన్స్ పేరుమీద, ఇంటర్నల్ మార్కుల పేరుతో ఒక్కో విద్యార్థి దగ్గర లక్షల రూపాయలను ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. అయితే ఒక్కపక్క కళాశాలకు వెళ్లినా, వెళ్లకపోయినా అటెండెన్స్ వస్తుంది. మార్కులు వస్తాయనే ఆశతో కొంత మంది విద్యార్థుల కారణంగా ఇంజినీరింగ్ విద్యను అందలమెక్కించారు. ఇవి చాలవన్నట్లు ఇప్పుడు విద్యావ్యాపారానికి ఇంజినీరింగ్ యాజమాన్యాలు మరొక కొత్త మార్గాన్ని ఎంచుకున్నారు. అవే ప్రైవేట్ విశ్వవిద్యాలయాలు అనుమతులు లేకుండానే వేలకొద్ది అడ్మిషన్లు చేయడం, తర్వాత ప్రభుత్వాన్ని మేనేజ్ చేయడం, ఆ తర్వాత కోర్టులను ఆశ్రయించి అనుమతులు తెచ్చుకోవడం రోటీన్‌గా మారిపోయింది. ప్రభుత్వం ఇకనైనా ఇంజినీరింగ్ కళాశాలల అనుమతులు మంజూరు చేసేటప్పుడు యూజీసీ నేరుగా అనుమతులు ఇవ్వకుండా స్థానికంగా అఫ్లియేషన్ ఇస్తున్నటువంటి విశ్వవిద్యాలయ అధికారులతో చర్చించి, తమ దగ్గర ఉన్నటువంటి ప్రొఫెసర్ల ర్యాటిఫికేషన్ రిపోర్టులను, ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ రిపోర్టును చూసి సంబంధిత విశ్వవిద్యాలయ అధికారులతో చర్చించిన తర్వాతనే అనుమతులు మంజూరు చేయాలి. ●

## తగ్గనున్న కరెంటు చార్జీలు!

### ఎలక్ట్రిసిటీ రూల్స్‌కు కేంద్రం సవరణలు

**హైదరాబాద్, జూన్ 23, ప్రభాతవార్త :** త్వరలో విద్యుత్ చార్జీలు తగ్గే అవకాశాలు ఉన్నాయంటూ కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇందుకు అనుగుణంగా విద్యుత్ వినియోగదారులులకు ఊరట కలిగించేలా కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో ఎలక్ట్రిసిటీ రూల్స్-2020కు సవరణలు చేసింది. ఇందువల్ల విద్యుత్ బిల్లుల భారం నుండి వినియోగదారులకు ఒకింత ఉపశమనం లభిస్తుందని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి. టైమ్ ఆఫ్ డే (టిఒడి) టారిఫ్ సిస్టమ్ ద్వారా ప్రభుత్వం తీసుకొచ్చిన ఎలక్ట్రిసిటీ టారిఫ్ సిస్టమ్స్‌లోని మార్పులు అమల్లోకి రానున్నాయి. టైమ్ ఆఫ్ డే టారిఫ్ సిస్టమ్ అనేది గరిష్ట విద్యుత్ డిమాండ్ 10 కిలో వాట్లు అంతకన్నా ఎక్కువగా ఉండే కమర్షియల్, ఇండస్ట్రియల్ వినియోగదారులకు 2024 ఏప్రిల్ నెల నుండి అమల్లోకి వస్తుంది. అలాగే వ్యవసాయ వినియోగదారులు మినహా మిగిలిన వారికి ఏప్రిల్ 2025 సంవత్సరం నుండి అందుబాటులోకి వస్తుంది.

# మిర్యాలగూడలో అభివృద్ధి పనులపై
# జార్ఖండ్ ప్రతినిధుల బృందం పరిశీలన

**శ్రీనివాస్‌నగర్(మిర్యాలగూడరూరల్), జూన్ 23, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం గ్రామాల సత్వర సమగ్రాభివృద్ధికి అందిస్తున్న నిధులు చేపడుతున్న చర్యలు, జరిగిన అభివృద్ధి పనులు, వాటి అమలు, కలిగిన ప్రయోజనాలు, తదితర అంశాలపై పరిశీలన చేసేందుకు జార్ఖండ్ రాష్ట్ర జిల్లా పరిషత్ చైర్మన్ ముర్ము దేవి అధ్వర్యంలో వైస్‌చైర్మన్లు, అధికారుల ప్రతినిధుల బృందం అకస్మికంగా శుక్రవారం మిర్యాలగూడ మండలం శ్రీనివాస్‌నగర్‌ని సందర్శించినట్లు మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి తెలిపారు.

ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జాతీయ గ్రామీణ పురస్కారాల్లో పలు విభాగాల్లో రాష్ట్రస్థాయిలో అవార్డులు పొందినందున ఇక్కడ పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధిశాఖ అధ్వర్యంలో జరుగతున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాలపై అధ్యయనం చేసేందుకు వారికి గ్రామపంచాయతీలో జరుగుతున్న పలు శాఖల పనితీరును వివరించినట్లు తెలిపారు.

గ్రామంలోని పల్లె ప్రగతిలో భాగంగా పారిశుద్ధ్యం, పర్యావరణం, పల్లె ప్రకృతివనం, మిషన్ భగీరథ, గ్రంథాలయం, వర్మీకంపోస్టు, వైకుంఠదామం, వననర్సరీ, చెట్ల పెంపకం, ఎవెన్యూప్లాంటేషన్, మోడల్‌స్కూల్, స్వయం సహాయక సంఘాలు తదితర అంశాలపై జడ్‌సిఇఒ ప్రేమ్‌కరణ్‌రెడ్డి, సర్పంచ్ బోగవెల్లి వెంకటరమణ చౌదరి(బాబి)తో కలిసి క్షేత్ర సందర్శనలో వారికి వివరించారు. గ్రామంలో నైపుణ్యం అభివృద్ధి, డ్రాప్‌ఔట్స్ తగ్గించడంతో ప్రభుత్వ గ్రామపంచాయతీ అభివృద్ధికి కేటాయిస్తున్న నిధుల వినియోగానికి గ్రామసభల పాత్ర, ప్రజాభాగస్వామ్యంతో వనరులపెంపు, స్వయం సమృద్ధి, పాడి పరిశ్రమ, వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాలతో పాటు ఉపాధి హామీ పథకం తదితర ప్రభుత్వ పథకాల అమలును కలిగే ప్రయోజనాలను వివరించారు. ప్రతినిధి బృందం సంతృప్తి వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్లు నిర్మలాదేవి, మంజూదేవి, అనితాసింగ్, బ్రాజ్‌కిషోర్‌తివారి, పంకజ్, సుధీర్‌కుమార్ మండల్‌తో పాటు అసోసియేట్ ప్రొఫెసర్ అంజన్‌కుమార్‌బంజ, తక్విద్దీన్, మనిష్‌జైన్, ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి, ఎంపిటిసి సుజాతబాలు నాయక్, ఎంపిఓ వీరారెడ్డి, కార్యాలయ పర్యవేక్షకులు పి.కరుణాకర్‌రావు, గ్రామకార్యదర్శి అనిత తదితరులు పాల్గొన్నారు.


జార్ఖండ్ ప్రతినిధుల బృందానికి స్వాగతం పలుకుతున్న ఎంపిపి సరళహన్మంతరెడ్డి, సర్పంచ్ వెంకటరమణచౌదరి, ఎంపిడిఓ జ్యోతిలక్ష్మి

## 27న షోలాపూర్‌లోని పండరిపూర్‌ను సందర్శించనున్న సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరా బాద్, జూన్ 23:** బిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల కల్వకుంట్ల చంద్రశేఖరరావు మరోసారి మహారాష్ట్ర పర్యటన చేయనున్నారు. ఈనెల 27న (ఆషాఢ ఏకాదశికి రెండు రోజుల ముందు) అక్కడ షోలాపూర్ జిల్లాలోని ప్రసిద్ధ దేవాలయ పంఢర్‌పూర్‌ను సందర్శించనున్నట్లు సమాచారం. సంత్‌జ్ఞానేశ్వర్, సంత్ తుకారాం పల్లకీలకు సిఎం కెసిఆర్ పూలమాలలు వేసి నమస్కరించనున్నారని మహారాష్ట్ర బిఆర్ఎస్ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే శంకర్ అన్నా ధోంగే శుక్రవారంనాడు తెలిపారు. తెలంగాణ నుంచి అనేక మంది భక్తులు పంఢర్‌పూర్‌కు కాలినడకన తీర్థయాత్రలు చేస్తారని ఆయన తెలిపారు.

## నేటి నుంచి అందుబాటులో గ్రూప్-4 హాల్ టికెట్స్

### జూలై 1న పరీక్ష

**హైదరాబాద్, జూన్ 23, ప్రభాత వార్త:** రాష్ట్రంలో జులై 1న నిర్వహిం చనున్న గ్రూప్-4 పరీక్షకు సంబంధించిన హాల్ టికెట్లను తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్‌సీ) నేటి(శనివారం) నుంచి అందుబాటులో ఉంచనుంది. కమిషనన అధికారిక వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసు కోవడానికి అవకాశం కల్పించినట్టు కమిషన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. గ్రూప్-4 పరీక్షను ఓఎంఆర్ విధానంలో అబ్జెక్టివ్ టైప్‌లో నిర్వహించనున్నారు. జులై 1న ఉదయం 10 గంటల నుంచి 12.30 గంటల వరకు.. మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రెండు సెషన్‌లలో పరీక్షను నిర్వహించనున్నట్టు కమిషన్ ప్రకటించింది.

## దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రభుత్వ సొమ్ముతో ప్రచారం

### ఎఐసిసి కార్యదర్శి సంపత్‌కుమార్

**హైదరాబాద్, జూన్ 23, ప్రభాతవార్త:** దశాబ్ది ఉత్సవాల పేరుతో కెసిఆర్ ప్రభుత్వ సొమ్ముతో పార్టీ ప్రచారం చేసుకుంటున్నాడని ఏఐసిసి కార్యదర్శి సంపత్‌కుమార్ ఆరోపించారు. శుక్రవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కెసిఆర్ చేసిన దగాపై కాంగ్రెస్ చేపట్టిన దశాబ్ది దగా విజయవంతం అయిందన్నారు. కెసిఆర్ వైఫల్యాలను బలంగా ప్రజల్లోకి తీసుకుని వెళ్లగలిగామన్నారు. కాంగ్రెస్ చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ బలపడింది అనేందుకు ఇదే నిదర్శనం అన్నారు. అమరవీరుల స్థూపం ప్రారంభోత్సవం చేసే నైతికత కెసిఆర్‌కు లేదన్నారు. తొమ్మిది సంవత్సరాలు అమరుల కుటుంబాలను కెసిఆర్ పట్టించుకోలేదన్నారు. ఇప్పుడు ఎన్నికల కోసమే అమరుల కుటుంబాలను కెసిఆర్ పట్టించుకోలేదన్నారు. ఇప్పుడు ఎన్నికల కోసమే అమరుల పేరుతో హడావుడి చేస్తున్నారన్నారు.


తెలంగాణ ప్రభుత్వం
రెవిన్యూ (LA) శాఖ ప్రాథమిక ప్రకటన
ఫారం-VI
కలెక్టర్ వారి కార్యాలయం, మహబూబ్‌నగర్
ప్రాథమిక ప్రకటన
(రూల్-19 యొక్క సబ్‌రూల్(1)) మరియు చట్టం-30/2013 యొక్క సెక్షన్-11(1)ను చూడగలరు)

నెం.Rev/G1/LAG/0004/2023-G-Section తేదీ: 11.05.2023

మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్ మండలము కొత్తూరు గ్రామములో గల ఎ॥3.33 గుం॥ల విస్తీర్ణము గల భూములు ప్రజా ప్రయోజన కార్యములకు అనగా మహాత్మాగాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం క్రింద గుడిపల్లిగట్టు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ యొక్క మెయిన్ కెనాల్ నిర్మాణానికి ప్రజాప్రయోజనం నిమిత్తం అవసరముగా యున్నదని తెలంగాణ ప్రభుత్వము/జిల్లా కలెక్టరుగారు భావించియున్నారు. ప్రభుత్వము జి.ఓ.ఎం.ఎస్.నెం. 51, ఇరిగేషన్ మరియు CAD (LA R&R/A2) శాఖ తేదీ: 25.07.2017 ప్రకారముగా మహాత్మాగాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం భూసేకరణ, పునరావాసం మరియు పునర్నిర్మాణ చట్టం, 2013 యొక్క ఛాప్టర్-II మరియు III క్రింద సరియగు నష్టపరిహారము మరియు పారదర్శకత క్రింద మినహాయించబడినది. కావున తెలుపబడిన చట్టం యొక్క 4(1) సెక్షన్ క్రింద సామాజిక ప్రభావ నిర్ధారణ అధ్యయనం చేపట్టబడలేదు. భూసేకరణ కారణంగా ఏ కుటుంబాలు కూడా తరలించబడవు. ప్రభావితం అయిన కుటుంబాల పునరావాసం మరియు పునర్నిర్మాణం కొరకు అదనపు కలెక్టరు (రెవిన్యూ) వారు ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్‌గా నియమింపబడినారు.

కావున మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్ మండలము, కొత్తూరు గ్రామములో కొద్ది హెచ్చు తగ్గులతో ఎ॥3.33 గుం॥ల భూమి ప్రామాణిక కొలతగా గుర్తింపబడినది. దీని యొక్క సవివరణము ఈ దిగువన ఇవ్వబడి, సేకరించబడుచున్నది.

గ్రామం: కొత్తూరు మండలం: మిడ్జిల్ జిల్లా : మహబూబ్‌నగర్

| వ. నెం. | సర్వే నెం. | మెట్ట ఎ.డి/ తరి | భూమి తరహా | సేకరించు చున్న భూమి (ఎ.లలో) గుం.లు. | ఆసక్తి గల వ్యక్తి పేరు మరియు చిరునామా | సరిహద్దులు తూ | ద | తూ | ప | చెట్లు | కట్టడములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 |
| 1 | 226 | మెట్ట | పట్టా | 3.33 | ఎస్.వామనరావు తండ్రి : యాదగిరిరావు | - | - | - | - | - | - |
| | | మొత్తం | | 3.33 | | | | | | | |

ఈ ప్రకటనకు సంబంధించిన వారందరి ఎరుక నిమిత్తము భూసేకరణ చట్టం 2013 యొక్క (యాక్ట్ నెం.30 ఆఫ్ 2013) సెక్షన్ 11(1) భూసేకరణలో సరియైన నష్టపరిహారం మరియు పారదర్శకత, పునరావాసం మరియు పునర్నిర్మాణము మేరకు జారీ చేయబడినది.

భూముల యొక్క ప్లానును జిల్లా కలెక్టరు మహబూబ్‌నగర్ మరియు ప్రత్యేక ఉప కలెక్టరు LA & RR, యూనిట్-II, నీటిపారుదల ప్రాజెక్టు, మహబూబ్‌నగర్ వారి కార్యాలయాల్లో పరిశీలన నిమిత్తము ఉంచబడినది మరియు దానిని అన్ని పనిదినాలలో కార్యాలయ పనివేళలయందు తనిఖీ చేసుకొనవచ్చును. జిల్లా కలెక్టరు/మహబూబ్‌నగర్/ కలెక్టరు-కమ్-ప్రభుత్వము, ప్రత్యేక ఉప కలెక్టరు, LA & RR యూనిట్ II, నీటిపారుదల ప్రాజెక్టు, మహబూబ్‌నగర్ వారిని, వారి సిబ్బందిని పని వారిని చట్టం యొక్క విభాగము (12) యందు తెలుపబడిన విధంగా సర్వే చేయబడిన భూమి యందు ప్రవేశించి, ఏదేని భూమిని కొలచుటకు, [illegible] యందు తెలిపిన విధంగా వ్యక్తిగతంగా ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 60 (అరవై రోజుల)లోపు మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్‌గారి ఎదుట తెలుపుకొనవలెను.

సం/- ప్రత్యేక ఉప కలెక్టరు LA R&R, యూనిట్-II, నీటిపారుదల ప్రాజెక్టులు, మహబూబ్‌నగర్.
సం/- అదనపు కలెక్టరు, (రెవిన్యూ) మహబూబ్‌నగర్
సం/-రవిగుగులోతు ఐఏఎస్., జిల్లా కలెక్టరు మహబూబ్‌నగర్

DIPR.NO: 376/LA/PP/Advt/Pub/2023-24


# ఉద్యోగుల అలవెన్స్‌లు, అడ్వాన్స్‌ల పెంపుపై హర్షం

### నూతన పిఆర్సీని ఏర్పాటు చేయాలి
### తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్

**హైదరాబాద్, జూన్ 23, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగులకు సంబంధించి పీఆర్సీ కమిటీ చెప్పినట్టుగా ఉద్యోగ సంబంధిత అలవెన్స్‌లు, అడ్వాన్స్‌లను పెంచుతూ ఇచ్చిన ప్రభుత్వ ఉత్తర్వులపట్ల తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ హర్షం ప్రకటించింది. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న వివిధ రకాల అలవెన్సుల, అడ్వాన్సుల ఉత్తర్వులు వెలువరించినందుకు టీజీవో అధ్యక్షులు వి మమత, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ సత్యనారాయణ ధన్యవాదాలు తెలిపారు. ఉద్యోగులకు ట్రావెలింగ్ అడ్ కన్వీయన్స్ అలవెన్సును 30 శాతం పెంచిందని, షెడ్యూల్ ప్రాంతాల్లో ఉద్యోగులకు స్పెషల్ కాంపన్సేటరీ అలవెన్స్‌ను ప్రభుత్వం 30 శాతం పెంచిందని తెలిపారు.

దివ్యాంగ ఉద్యోగులకిచ్చే కన్వీయన్స్ అలవెన్స్‌ను రూ. 2వేల నుంచి రూ. 3 వేలకు పెంచుతూ నిర్ణయం తీసుకుందన్నారు. ఇళ్ల నిర్మాణానికి ఇచ్చే అడ్వాన్స్ రూ. 20 లక్షల నుంచి రూ. 30 లక్షలకు పెంచింది. ఉద్యోగులకు కారు కొనుక్కోవడానికి లోన్ సదుపాయంను రూ. 6 లక్షల నుంచి రూ. 9 లక్షలకు పెంచిందన్నారు. కొద్దిరోజుల క్రితమే ప్రభుత్వం 2.73 డీఏ ప్రకటించిందని.. తాజాగా మరింత ప్రయోజనం కల్పించేలా ఆదేశాలు జారీ చేయడంపై ఉద్యోగులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.

ఉత్తర్వులు జారీ చేయించినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రులు హరీష్ రావు, తారకరామారావు, వి శ్రీనివాస్ గౌడ్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ నూతన పీఆర్‌సీ కమిటీ ఏర్పాటుకు సానుకూల ఏర్పడినందు వలన వెంటనే నూతన పీఆర్‌సీ కమిటీని ఏర్పాటు చేయాలని.. అదేవిధంగా జులై 1, 2023 నుంచి ఇంటరిం రిలీఫ్ ప్రకటించాలని అధ్యక్షులు వి మమత, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎంబీ కృష్ణ యాదవ్, నాయకులు లక్ష్మారెడ్డి, రవీందర్ రావు, సుజాత, సబిత, స్వర్ణలత, లావణ్య, శిరీష, మధుసూదన్‌గౌడ్ తదితరులు కోరారు.

# 17 కొత్త డిగ్రీ కాలేజీల్లో 16,320 సీట్లు

**19 నుంచి 327కు పెరిగిన గురుకులాలు**
**బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్**

**హైదరాబాద్, జూన్ 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వెనుకబడిన వర్గాల సమగ్ర అభివృద్ధికి కేసీఆర్ సర్కార్ నిరంతరం కృషి చేస్తుందని బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 17 కొత్త బీసీ గురుకుల డిగ్రీ కాలేజీలను ప్రారంభించ నున్నట్టు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేయడమే ఇందుకు నిదర్శనమన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన సమయంలో రాష్ట్రంలో 19 బీసీ గురుకులాలు ఉన్నాయ న్నారు. సీఎం కేసీఆర్ సంకల్పంతో అవి కాస్త ఇప్పుడు 327కు పెరిగాయని చెప్పారు. బీసీ గురుకులాల ద్వారా దాదాపు 2 లక్షల మంది వెనుకబడిన బిడ్డలు ప్రపంచ స్థాయి ప్రమాణాలతో విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. గత సంవత్సరం 15 డిగ్రీ కాలేజీలను మంజూరు చేసుకొని క్లాసులను ప్రారంభించుకున్నామని వాటి ద్వారా 15,360 మంది విద్యార్థులు చదువుకుంటున్నారని తెలిపారు. ఈ ఏడాది మరో 17 డిగ్రీ కాలేజీలను ప్రారంభించి వాటిలో 16,320 మందికి అడ్మిషన్లు ఇవ్వనున్నట్టు మంత్రి గంగుల తెలిపారు. కేవలం బీసీ గురుకుల డిగ్రీ కాలేజీల్లో 31,680 మందికి ప్రపంచస్థాయి విద్యను అందిస్తున్నామన్నారు. కొత్తగా ప్రారంభించనున్న డిగ్రీ కాలేజీలతో ప్రతి జిల్లాలో బీసీ గురుకుల డిగ్రీ కాలేజీ ఏర్పాటవు తుందన్నారు. ఈ ఏడాది జోగులాంబ గద్వాల్, నారాయణపేట్, నాగర్ కర్నూల్, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, ఆదిలాబాద్, కొమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, హన్మకొండ, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట్, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో ప్రారంభిస్తున్నట్టు మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు.

## గురునానక్ కళాశాలకు అనుమతి లేదు

### యాజమాన్యంపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలి
### ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుల బల్మూరి వెంకట్

**హైదరాబాద్, జూన్ 23, ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లాలో ఉన్న గురునానక్ కళాశాలకు అనుమతి లేదని, తల్లిదండ్రులను రెండు నెలల నుంచి మభ్యపెట్టి చేతులు ఎత్తేసిన యాజమాన్యంపై చట్టరిత్యా కఠిన చర్యలు తీసుకోవాలని ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు బలమూరి వెంకట్ డిమాండ్ చేశారు. శుక్రవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. బాధిత విద్యార్థులను అనురాగ్ యూనివర్సిటీకి పంపిచగా, తమకు సంబంధం లేదని తేల్చిచెప్పారన్నారు. బాధిత విద్యార్థులను వారి తల్లిండ్రులతో శాంతియుతంగా ధర్నా చేస్తుండగా పోలీసులు రెచ్చగొట్టి అక్రమ కేసులు పెట్టారన్నారు. పోలీసు కానిస్టేబుల్‌ను బూటుకాలుతో తన్నగా కడుపులో రక్తం గడ్డ కట్టిందన్నారు. రూ.90కోట్ల రూపాయల దోపిడికి పాల్పడిన గురునానక్ యూనివర్సిటీ యాజమాన్యంపై ఎలాంటి కేసులు పెట్టకపోగా, తమపై అక్రమ కేసులు పెట్టి మాద్గుల పోలీసు స్టేషన్‌లో ఇద్దరిని, పహాడి షరీఫ్ పోలీసు స్టేషన్‌లో కరెంటు లేకుండా చేసి రూంలో నిర్భందించారన్నారు. పోలీసు కానిస్టేబుల్ నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చూస్తే సిఐని ఢీ కొట్టడంతో అస్వస్థతకు గురయ్యారని, ఈ సంఘటను ఆసరాగా చేసుకుని తమపై అక్రమ కేసులు నమోదు చేశారన్నారు. పోలీసులకు గత 60 రోజుల క్రితం గురునానక్ యూనివర్సిటీపై ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ చేసి చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. టిఎస్‌పిఎస్‌సి పరీక్షపై హైకోర్టులో దరఖాస్తుదారుడు ప్రశాంత్ మాట్లాడుతూ టిఎస్‌పిఎస్‌సి పరీక్షకు గతంలో 75శాతం మంది పరీక్షకు హాజరు కాగా, ఇటీవల జరిగిన పరీక్షలో కేవలం 2.10లక్షల మంది అభ్యర్థులు మాత్రమే హాజరు అయ్యారన్నారు.


తెలంగాణ ప్రభుత్వం
రెవిన్యూ శాఖ
ఫారం-7
చట్టం నెం. 30/2013లోని సెక్షన్ 19(1) (క్రమము మరియు రూల్ 6/12 చూడుము)
(భూసేకరణ పునరావాస, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం, 2013) కలెక్టర్/అదనపు కలెక్టర్/భూసేకరణ అధికారి మరియు రెవిన్యూ డివిజనల్ అధికారి
డిక్లరేషన్
G1/650/2023 తేదీ: 09.06.2023
తేదీ: 31.05.2023
[illegible]
DIPR. RO.NO: 379/LA/PP/Advt/Pub/2023-24


# గురునానక్, శ్రీనిధి ప్రైవేటు వర్సిటీల
# విద్యార్థులకు న్యాయం చేయాలి

### ప్రభుత్వానికి ఎఐవైఎఫ్ విజ్ఞప్తి

**హైదరాబాద్, జూన్ 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రభుత్వ అనుమతి లేకుండానే అడ్మిషన్లు తీసుకొని ఏడాదిపాటు తరగతులను బోధించిన గురునానక్, శ్రీనిధి ప్రైవేటు యూనివర్సిటీ యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, తక్షణమే అరెస్టు చేయాలని అఃల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వలీ ఉల్లా ఖాద్రీ, ప్రధాన కార్యదర్శి కె దర్మేంద్ర తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కార్యదర్శి ప్రొఫెసర్ డాక్టర్ ఎన్ శ్రీనివాసరావుకు శుక్రవారం విజ్ఞప్తి చేశారు. గురునానక్, శ్రీనిధి యూనివర్సిటీలపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 2022 విద్యా సంవత్సరంలో 5 ప్రైవేటు యూనివర్సిటీల బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం ఖమోదించిందని అయితే ఈ బిల్లు గవర్నర్ దగ్గర పెండింగ్‌లో ఉంటే తమకు పూర్తి గుర్తింపు, హోదా వచ్చినట్టు ప్రచారం చేసుకొని యధేచ్ఛగా అడ్మిషన్లు నిర్వహించడం చట్టవిరుద్ధమన్నారు. ఆయా యూనివర్సిటీల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు అడ్మిషన్ ప్రక్రియ నుంచి గుర్తింపు కార్డు, ఫీజు రశీదు వరకు అన్ని యూనివర్సిటీల పేరుతోనే ఇచ్చి నమ్మించి మోసం చేశారని మండిపడ్డారు. ఆయా యాజమాన్యాల నేతృత్వంలో కొనసాగుతున్న ఇంజనీరింగ్ కాలేజీలకు గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే గురునానక్‌లో 4వేల మంది శ్రీనిధిలో 2 వేల మంది విద్యార్థులు రూ. 3 లక్షల నుంచి రూ. 4 లక్షల వరకు ఫీజు రూపంలో వసూలు చేసి అడ్మిషన్లు తీసుకున్నారని తెలిపారు. రెండు యూనివర్సిటీల్లో ఫీజుల రూపంలో రూ. 120 కోట్ల కుంభకోణం జరిగిందనడానికి అనేక తార్కాణాలు ఉన్నాయని తెలిపారు. ఆయా యూనివర్సిటీల్లో అడ్మిషన్లు పొంది ఏడాది పాటు విద్యా సంవత్సరం నష్టపోయిన విద్యార్థులను ప్రభుత్వం న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.


తెలంగాణ ప్రభుత్వము
రెవెన్యూ శాఖ
జిల్లా కలెక్టరు, యాదాద్రి భువనగిరి వారి రూఢీ ప్రకటన
ఫారము -VII
(చట్టం 30/2013 లోని సెక్షను 19(1) లోని సబ్-రూల్ (1) (25) ప్రకారం)

జిల్లా కలెక్టర్ ఫైల్ నెం. G/2220/21 తేదీ: 19.06.2023
ఫైల్ నెం. సి/1184/2022 తేదీ: 17.06.2023
గెజిట్ నెం. 20/2023 తేదీ: 19.06.2023

తెలంగాణ ప్రభుత్వం / జిల్లా కలెక్టర్ యాదాద్రి భువనగిరి గారి ఆదేశానుసారం యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలము హుస్నాబాద్ గ్రామములో విస్తీర్ణం ఎ.1-28 గుంటల భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా కాళేశ్వరం ప్రాజెక్టు 16 వ ప్యాకేజి క్రింద నృసింహ సాగర్ (బస్వాపూర్ రిజర్వాయర్ నిర్మాణము/ఏర్పాటు కొరకు చేయు భూసేకరణలో ముంపుకు గురవుతున్న బి.ఎన్. తిమ్మాపూర్ గ్రామం భువనగిరి మండలం నిర్వాసితులకు ఆర్ డి ఆర్ సెంటర్ ఏర్పాటు చేయుట కోసం దిగువ చూపిన భూమి అవసరమైయున్నదని భావించనైనది.

కావున యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలము హుస్నాబాద్ గ్రామములో విస్తీర్ణం ఎ.1-22 గుంటల భూమి ఈ క్రింద అనుబంధములో వివరించిన ప్రకారము పైన తెల్పిన ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైనందున భూమిని సేకరించుటకు రూఢీ ప్రకటన (డిక్లరేషన్) జారీచేయనైనది.

షెడ్యూల్
గ్రామము : హుస్నాబాద్ మండలము : భువనగిరి జిల్లా : యాదాద్రి భువనగిరి
భూసేకరణ ఉద్దేశ్యం: నృసింహ సాగర్ (బస్వాపూర్ రిజర్వాయర్ నిర్మాణము/ ఏర్పాటు కొరకు చేయు భూసేకరణలో ముంపుకు గురవుతున్న బి.ఎన్. తిమ్మాపూర్ గ్రామం భువనగిరి మండలం నిర్వాసితులకు ఆర్ & ఆర్ సెంటర్ ఏర్పాటు గురించి.

| సర్వే నెం. విస్తీర్ణం | ఖుష్కి / తరి | భూసేకరణ చేయు విస్తీర్ణం (ఎ-గుం.లు) | పట్టాదారుని పేరు | అనుభవదారుని పేరు | చెట్ల రకం / నిర్మాణం రకం |
|---|---|---|---|---|---|
| 87 (1-10) | ఖుష్కి పట్టా | 0-12 1/2 | ఇంజమూరి కాత్యాయని భర్త హనుమంత రావు | ఇంజమూరి కాత్యాయని భర్త హనుమంత రావు | ఐరన్ రేకుల రూమ్-1, సిమెంట్ రింగ్స్ లీటిన్ ట్యాంక్-1, బోర్-1, ఐరన్ గేట్-1, ఫెన్సింగ్ స్టోన్స్-46 |
| | | 0-12 1/2 | మచ్చ హైమవతి భర్త రామకృష్ణ | మచ్చ హైమవతి భర్త రామకృష్ణ | |
| | | 0-12 1/2 | సింగిశెట్టి రాజ్‌కుమార్ తండ్రి వీరాస్వామి | సింగిశెట్టి రాజ్‌కుమార్ తండ్రి వీరాస్వామి | |
| | | 0-12 1/2 | మచ్చ రామకృష్ణ తండ్రి రామాస్వామి | మచ్చ రామకృష్ణ తండ్రి రామాస్వామి | |
| 88 (0-04) | ఖుష్కి పట్టా | 0-04 | కుచ్చన్‌పల్లి అమరేందర్ రెడ్డి తండ్రి భూపతిరెడ్డి | కుచ్చన్‌పల్లి అమరేందర్ రెడ్డి తండ్రి భూపతిరెడ్డి | |
| 92 (0-14) | ఖుష్కి పట్టా | 0-14 | బొక్క మాధవ్‌రెడ్డి తండ్రి వెంకట్‌రెడ్డి | బొక్క మాధవ్‌రెడ్డి తండ్రి వెంకట్‌రెడ్డి | |
| మొత్తం విస్తీర్ణం | | 1-28 | | | |

సెక్షన్ (15) చట్టము 30/2013 క్రింద భూసేకరణపై అభ్యంతరాలు రానందున ఇట్టి ప్రకటన (డిక్లరేషన్) జారీ చేయనైనది. ఇట్టి ప్రాజెక్టు నిర్మాణము భూసేకరణ ద్వారా (-) కుటుంబాలు పై గ్రామములో నిర్వాసితులు గావించబడుదురు.

భూసేకరణ తలపెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టోన్స్ మరియు ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో వాటిని స్వీకరించబడును లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైన పని దినములలో మరియు కార్యాలయ పని వేళల్లో జిల్లా కలెక్టరు, యాదాద్రి భువనగిరి మరియు భూసేకరణాధికారి మరియు రెవెన్యూ డివిజనల్ అధికారి, భువనగిరి గారి కార్యాలయములో పరిశీలించుకొను నిమిత్తము అందుబాటులో ఉండును.

సం/- భూసేకరణ అధికారి మరియు రాజస్వ మండలాధికారి భువనగిరి
సం/- జాయింట్ కలెక్టర్, యాదాద్రి భువనగిరి
సం/- జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి

DIPR NO: 390/LA/PP/Advt/Pub/2023-24


# టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన దొంగలు

### చోరీ సొత్తు జప్తు

**హైదరాబాద్, జూన్ 23, ప్రభాతవార్త:** ద్విచక్ర వాహనాలతో పాటు తాళాలు వేసిన ఇళ్లకు కన్నాలు వేస్తూ అందినంత దోచుకుంటున్న ఓ దొంగల ముఠాను దక్షిణ మండ ల టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి ఎనిమిది లక్షల రూపాయల విలువచేసే తొమ్మిది ద్విచక్ర వాహనాలతో పాటు ఒక లాప్‌టా ప్, మరో సెల్‌ఫోన్‌ను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్ రావు శుక్రవారం మీడియాకు వెల్లడించారు. పాతబస్తీలోని భవాని నగర్‌లో గల అమన్‌నగర్‌కు చెందిన మహమ్మద్ రియాస్ అలియాస్ ఇర్ఫాన్ (28), యాకూత్‌పురాకు చెందిన ముజహిద్ హుస్సేన్ అలియాస్ ఇమ్రాన్ (31), మొహదీ పట్నంకు చెందిన మహమ్మద్ సఃయుద్దీన్ అలియాస్ షక్కు (24)లు స్నేహితులు. చిన్నాచితక పనులు చేసుకుంటూ జీవనం సాగించే వీరు కొంత కాలంగా చెడు వ్యస నాలకు బానిసగా మారి తమ జల్సా జీవితం కోసం చోరీల బాట పట్టారు. ఇందులో రియాజ్, ముజహిద్ హుస్సేన్‌లు పాత నేరగాళ్లు. గతం లో వీరిద్దరు మీర్‌పేట్, రెయిన్‌బజార్, డబీర్‌పురా, కీసర పరిధుల్లో జరిగిన చోరీ కేసుల్లో నిందితులు. వీరితో కొత్తగా షక్కుతో పాటు అద్నన్, సయ్యద్ అబ్దుల్ హసన్ (వీరిద్దరు పరారీలో వు న్నారు)లు చేరారు. అందరు కలిసి పార్కింగ్ కేంద్రాలలోని ద్విచక్ర వాహనాలను దొంగిలించడం, తాళాలు వేసివున్న ఇళ్లకు కన్నాలు వేసి అక్కడి విలువైన వస్తువులను దొంగిలించడం చేసేవారు. ఈ క్రమంలో వీరు నగరం లోని గుడిమల్కాపూర్, ఎస్ఆర్ నగర్, మహంకాళి, పంజాగుట్ట, హుమాయూన్ నగర్, జీడిమెట్ల, జగద్గిరిగుట్ట, గ చ్చిబౌలి పోలీసు స్టేషన్ల పరిధిలో ఎనిమిది ద్విచక్ర వాహనాలను దొంగిలించారు. దీంతో పాటు జీడిమెట్ల, బాలానగర్ పరిధిలో ఒక లాప్‌టాప్, మరో సెల్‌ఫోన్ చోరీ చే శారు. కాగా ఈ ముఠాపై నిఘా వుంచి దక్షిణ మండల టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ సంతోష్ కుమార్ నేతృత్వంలోని పోలీసు బృందం శుక్రవారం ఉదయం పట్టుకుంది. వీరి వద్ద నుంచి ఎనిమిది లక్షల రూపాయల విలువచేసే తొమ్మిది ద్విచక్ర వాహనాలతో పాటు ఒక లాప్‌టాప్, మరో సెల్‌ఫోన్‌ను జప్తు చేశారు. పట్టుబడ్డ నిందితులను తదు పరి విచారణ నిమిత్తం గుడిమల్కాపూర్ పోలీసులకు అప్పగించారు.


టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన దొంగలు, వారి వద్ద జప్తు అయిన వాహనాలు


ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
TS ట్రాన్స్‌కో (ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్) ఇ-ప్రొక్యూర్‌మెంట్ క్రింద దిగువ పేర్కొన్న సామగ్రి సరఫరాకు ఆన్‌లైన్ బిడ్స్ కోరుతోంది.

| క్ర.సం. | స్పెసిఫికేషన్ నెం. | సామగ్రి వివరణ: |
|---|---|---|
| 1 | TSPMM23-23/2023 | సింప్లెక్స్ ప్రింటర్‌ల యొక్క సరఫరా |

టెండరుదారులు తదుపరి వివరాలు పొందవచ్చును. మరియు టెండర్ షెడ్యూల్ ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ www.tender.telangana.gov.in (తెలంగాణ స్టేట్) నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును.
సంప్రదించు నెం.లు: చీఫ్ ఇంజనీర్/P&MM, 040-23396000 Extn: 3670, 3583, 3460, 3357.
www.tstransco.in సం/- చీఫ్ ఇంజనీరు/P&MM
R.O.No. 12/23

సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ T.S. లిమిటెడ్
టెండరు ప్రకటన 06/2023-24 (పత్రికా ప్రకటన)
TSSPDCL, అనుభవం ఉన్న వివిధ కాంట్రాక్టర్ల నుండి టెండర్లను ఈ పనులకు ఆహ్వానించ ఉద్దేశించింది. 1) సిటీ స్టోర్స్ వద్ద లోడింగ్ మరియు అన్‌లోడింగ్ సామగ్రి, 2) SK నగర్‌లో స్టేట్ టీబి సెంటర్‌కు సప్లై విస్తరింపు, 3) మోతీనగర్‌లో TSREDCOకు 1 No LT Cat-IXకు సప్లై విస్తరింపు, 4) బేగంపేటలో LT పాడైన విరిగిన పోల్స్ యొక్క పునస్థాపన, 5) గ్రీన్‌ల్యాండ్స్‌లో 11 KV పాడైన పోల్స్ పున:స్థాపన, 6) బేగంపేట PF కమీషనర్‌కు HT Cat-II సప్లై యొక్క విస్తరణ, 7) సనత్‌నగర్‌లో TSREDCOకు 54KW యొక్క 1 No LT Cat-IXకు సప్లై విస్తరింపు, 8) బేగంపేట సెక్షన్‌లో 70 Sqmm AB కేబుల్ యొక్క స్ట్రింగింగ్. తదుపరి వివరాలకు www.tssouthernpower.comను దయచేసి దర్శించండి. సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్ ఆపరేషన్స్, బంజారాహిల్స్ సర్కిల్
DIPR.No.3539-PP/CL/Advt/1/2022-23, తేది: 23.06.2023

# అల్లూరి సీతారామరాజు పేరులోనే స్ఫూర్తి, పోరాటం

● కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్ (గచ్చిబౌలి), జూన్ 23, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు పేరులోనే ఓ స్ఫూర్తి, పోరాటం మనకు కనిపిస్తుంటాయని, భారత మాత స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడు అని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. అల్లూరి సీతారామరాజు 125వ జయంతి ఉత్సవాల ముగింపు వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం మాదాపూర్ సిసిఆర్‌టిలో కర్టన్ రైజర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జూలై 4న గచ్చిబౌలిలో అల్లూరి సీతా రామరాజు 125వ జయంతి ఉత్సవాల ముగింపు వేడులకలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హాజరవుతున్న సందర్భంగా ఈ కర్టన్ రైజర్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్‌రెడ్డితో పాటు తెలంగాణ పర్యాటక, యువజన సర్వీసులు, ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌లు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయులను స్మరించుకోవాలని, సరైన గుర్తింపుకు నోచుకోని మహనీయులను మరోసారి గుర్తు చేసుకునేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ నిర్ణయించారన్నారు. అందులో భాగంగా భారత స్వాతంత్ర్యం కోసం, గిరిజనుల హక్కుల కోసం ప్రాణత్యాగం చేసిన అల్లూరి సీతారామరాజు జయంతి ఉత్సవాలను బాధ్యతగా నిర్వహించాలని సంకల్పించామని అన్నారు. అజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా అల్లూరి సీతారామరాజుతో కలిసి పోరాటం చేసిన వారి కుటుంబాలకు ఇళ్ల నిర్మాణం చేపట్టడం, అల్లూరి సీతారామరాజు దాడి చేసిన పోలీస్ స్టేషన్‌ను సందర్శన కోసం తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు.

గిరిజనులను సంఘటితం చేసి అల్లూరి సీతారామరాజు చేసిన పోరాటం ఎనలేనిదని, అంతటి మహనీయుడు తెలుగువారు కావడం మనకు గర్వకారణమన్నారు. స్వాతంత్ర్య పోరాటంతో పాటు గిరిజనుల సంస్కరణలకు అల్లూరి సీతారామరాజు శ్రీకారం చుట్టారన్నారు. బ్రిటీష్ వారికి పోలీస్ స్టేషన్ మీద దాడి చేస్తానని ముందే ఉత్తరం రాసి దాడి చేసిన గొప్ప పోరాటయోధుడు అల్లూరి అని అన్నారు. సీతారామరాజు 125వ జయంతి ఉత్సవాలను దేశంలోని 140కోట్ల మందికి ప్రతినిధిగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ విచ్చేసి ప్రారంభించారని, అదే 140కోట్ల మందికి అధినేతగా రాష్ట్రపతి ద్రౌపతి ముర్మూ ముగింపు ఉత్సవాలకు హాజరవుతుండడం అభినందనీయమన్నారు. ఢిల్లీలో సైతం అల్లూరి సీతారామరాజు జయంతి ఉత్సవాలను నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.

తెలంగాణ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ ప్రజల కోసం పోరాడితే, ప్రజల కోసం ప్రాణాలు అర్పిస్తే ప్రపంచం మర్చిపోదని అల్లూరి సీతారామరాజు చరిత్రను చూస్తే తెలుస్తుందన్నారు. అంతటి మహనీయుడి జయంతి ఉత్సవాలను తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం రాకముందు విస్మరించారని, కానీ నేడు ప్రత్యేక రాష్ట్రంలో గొప్పగా జరుపుకుంటున్నామన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కాకముందు ఎన్నో అపోహలు సృష్టించారని, విద్యుత్ ఉండదని, నీళ్లు ఉండవని, ఆంధ్రా వారికి భద్రత ఉండదని అన్నారన్నారు. కానీ నేడు ఆంధ్రాలోని ఏ పట్టణమూ హైదరాబాద్ నగరానికి పోటీగా రాదన్నారు. ఈ కార్యక్రమంలో పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడుతో పాటు మురళీమోహన్, శ్రీనివాసరాజు, క్షత్రియ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.



కోటి రూపాయల చెక్కును కొత్వాల్ ఆనంద్‌కు అందజేస్తున్న కెఎన్ఆర్ సంస్థ ప్రతినిధులు

## జంటనగరాల్లో సిసిటివిల ఏర్పాటుకు కెఎన్ఆర్ సంస్థ రూ. కోటి విరాళం

**హైదరాబాద్, జూన్ 23, ప్రభాతవార్త:** జంట నగరాల్లో సిసిటివిల ఏర్పాటుకు సహాయం చేసేందుకు మరో కార్పొరేట్ సంస్థ ముందుకువచ్చింది. ప్రముఖ నిర్మాణ రంగ సంస్థ కెఎన్ఆర్ కన్‌స్ట్రక్షన్స్ ఇందుకు సంబంధించి కోటి రూపాయల చెక్కును సిటీ కొత్వాల్ ఆనంద్‌కు అందజేసింది. కమాండ్ కంట్రోల్‌లోని తన కార్యాలయంలో ఈ చెక్కును కొత్వాల్ స్వీకరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పశ్చిమ మండల డిసిపి జోయల్‌డేవిస్‌తోపాటు కెఎన్ఆర్ కన్‌స్ట్రక్షన్స్ సంస్థ ఎండి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాగా సిసిటివిల ఏర్పాటుకు కెఎన్ఆర్ కన్‌స్ట్రక్షన్స్ సంస్థ కోటి రూపాయలు ఇవ్వడంపై కొత్వాల్ ఆనంద్ సంతోషం వ్యక్తం చేశారు. కార్పొరేట్ సంస్థలు సామాజిక బాధ్యతలో భాగంగా ఇటువంటి కార్యక్రమాలకు చేయూతనందించాలని ఆయన కోరారు.

## నేడు పిఇసెట్ -2023 ఫలితాలు

**హైదరాబాద్, జూన్ 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఫిజికల్ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్(పీఈసెట్)- 2023ఫలితాలను నేడు విడుదల చేయనున్నారు. మాసబ్‌ట్యాంక్‌లో ఉన్న తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో మధ్యాహ్నం మూడుగంటలకు ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి ఫలితాలను విడుదల చేయనున్నారు. ఫలితాల విడుదలలో శాతవాహన వీసీ ప్రొఫెసర్ మల్లేషం, పీఈసెట్-2023 కన్వీనర్ ప్రొఫెసర్ రాజేశం తెలిపారు. మొత్తం బీపీడీ, డీపీడీ కోర్సుల్లో ప్రవేశాల కోసం పీఈసెట్-2023ని నిర్వహించిన సంగతి తెలిసిందే. దరఖాస్తు చేసుకున్న వారికి జూన్ 1 నుంచి 16 వరకు ఫిజికల్ టెస్టులను నిర్వహించారు. పీఈసెట్-2023కి 2865 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 1769 మంది హాజరయ్యారు.

## మాజీ సెక్యూరిటీగార్డు అత్యాచారయత్నం

ఇనుపరాడ్‌తో కొట్టి చంపేసిన బాధిత మహిళ

**హైదరాబాద్ (మైలార్‌దేవ్‌పల్లి), జూన్ 23, ప్రభాతవార్త:** అత్యాచార యత్నానికి పాల్పడిన మాజీ సెక్యూరిటీగార్డును ఓ మహిళ వాటర్ పైప్‌లైన్ ఇనుప రాడ్‌తో కొట్టి హత్యచేసిన ఘటన రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. రాజేంద్రనగర్ ఇన్‌స్పెక్టర్ నాగేంద్రబాబు కథనం ప్రకారం.. బుద్వేల్‌లోని చాకలి బస్తీలో జయమ్మ అనే మహిళ నివాసం ఉంటున్నది. కాగా అదే బస్తీకి చెందిన కట్ల శ్రీనివాస్(46) మాజీ సెక్యూరిటీ గార్డు. అతడికి కల్లు తాగే అలవాటు ఉంది. తాగిన మైకంలో శుక్రవారం తెల్లవారుజామున నిందితుడు శ్రీనివాస్ జయమ్మ ఇంటి తలుపులు తట్టాడు. తలుపులు తీయగానే ఆమెపై అత్యాచారయత్నానికి ప్రయత్నిం చాడు. బాధిత మహిళ ప్రతిఘటించి తనను తాను కాపాడుకోవటానికి వాటర్ పైపులైన్ ఇనుప ముక్కతో శ్రీనివాస్‌పై కొట్టింది. దాంతో తీవ్రంగా గాయపడిన శ్రీనివాస్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఆ తర్వాత జయమ్మ తన భర్త బాలయ్యతో కలిసి పోలీస్‌స్టేషన్‌కు వెళ్లిలొంగిపోయింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతిచెందిన శ్రీనివాస్ మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టు మార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. ఈ కేసును రాజేంద్రనగర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఆత్మహత్య

తల్లికి అనారోగ్యమే కారణమా?

**పెనుబల్లి, జూన్ 23, ప్రభాతవార్త:** తల్లి అనారోగ్యం ఆ కుటుంబానికి శాపంగా మారింది. అనారోగ్యానికి గురైన భార్యకు ఏమవుతుందో అని భర్త, కూతురు ముగ్గురు కలిసి బలవన్మరణానికి పాల్పడిన సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెనుబల్లి మండల పరిధిలోని కొత్త కారాయిగూడెం గ్రామంలో గురువారం రాత్రి చోటు చేసుకుంది. శుక్రవారం ఉదయం ఆత్మహత్యా సంఘటనకు దగ్గరలోని పొలాల తాలూకు రైతులు గుర్తించి గ్రామస్థులకు తెలియజేయడంలో ఈ విషయం తెలిసింది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన పోట్రు వెంకట కృష్ణారావు (40), భార్య పోట్రు సుహాసిని (35), కూతురు పోట్రు అమృత (16)లు కలిసి గ్రామంలోని మామిడితోటలో ఒకే చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. కొత్త కారాయిగూడెం గ్రామానికి చెందిన పోట్రు వెంకట కృష్ణారావు భార్య సుహాసినికి కొంతకాలంగా అనారోగ్యంగా ఉండటంతో మందులు వాడు తున్నట్లు గ్రామస్థులు తెలిపారు. గురువారం ఉదయం భార్య, కూతురితో కలిసి కృష్ణా జిల్లా, తిరువూరు వెళ్లారని, పొద్దుపోయేంత వరకు రాకపోవడంతో కుమా రుడు కార్తీక్ తిరువూరు వెళ్లి వచ్చారని తెలిపారు. రాత్రి మొత్తం ఇంటికి తిరిగి రాకపోవడంతో శుక్రవారం ఉదయం గ్రామస్థులు గాలింపు చేపట్టగా ఈ నేపథ్యంలో గ్రామ శివారున గల మామిడితోటలో ఉరేసుకుని ఆత్మహత్యలకు పాల్పడ్డారు. మృతులు తిరువూరు వెళ్ళి తమ వెంట పీటలు, తాళ్లు, కూల్‌డ్రింక్స్‌తో సహా తీసుకువచ్చి బలవనర్మణానికి పాల్పడ్డారు. కుమారుడు కార్తీక్ బెంగళూరులో బీటెక్ పూర్తయింది. తల్లి సుహాసిని అనారోగ్యానికి గురవ్వడం మూలంగానే ఈ ఘాతుకానికి పాల్పడిఉంటారని, ఎటువంటి ఆర్థిక సమస్యలు కాని, కుటుంబ కలహాలు కాని లేవని గ్రామస్థులు తెలిపారు. ఘటనా స్థలాన్ని వియం. బంజర్ రూరల్ సిఐ హనూక్, ఎస్ఐ సూరజ్‌లు సందర్శించి మృతదేహాలను పెనుబల్లి ప్రభుత్వ వైద్యశాలను తరలించి కేసు నమోదు చేసుకున్నారు.

## మెట్రోపాలిటన్ క్రిమినల్ కోర్ట్‌లో లీగల్‌ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టమ్ ఆఫీస్ ప్రారంభం

**మహిళలు, అర్హులైన పేదలకు ఉచిత న్యాయవాదులు, న్యాయసలహాలు, న్యాయసేవలు లభ్యం**

**హైదరాబాద్ (నాంపల్లి), జూన్ 23, ప్రభాతవార్త :** నాంపల్లి మెట్రోపాలిటన్ క్రిమినల్ కోర్టు సముదాయంలో మెట్రోపాలిటన్ న్యాయ సేవాధికార సంస్థ ఏర్పాటు చేసిన లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టమ్ ఆఫీసులను శుక్రవారం తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భుయాన్ తెలంగాణ హైకోర్టు నుండి వర్చువల్ మోడ్‌లో లాంఛనంగా ప్రారంభించగా, మెట్రోపాలిటన్ న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్-సెషన్స్ జడ్జి ప్రేమావతి చేతులమీదుగా తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ జస్టిస్ నవీన్‌రావు, సంస్థ సభ్యకార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి, ఇతర హైకోర్టు జడ్జిలు, తెలంగాణ రాష్ట్ర జ్యుడిషియల్ అకాడమీ డైరెక్టర్ తిరుమలదేవి తదితరుల సమక్షంలో ప్రారంభించారు. ఈ ఆఫీసు ద్వారా క్రిమినల్ కేసులకు సంబంధించి మహిళలు, అర్హులైన పేదలకు ఉచిత న్యాయవాదులు, ఉచిత న్యాయ సలహాలు, ఉచిత న్యాయసరమైన సేవలు లభ్యమవుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో సీబిఐ కోర్టు చీఫ్ జడ్జి రమేష్‌బాబు, 2వ అదనపు మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి భూపతి, ఎంపి, ఎమ్మెల్యే, కోర్టు స్పెషల్‌జడ్జి జయకుమార్, మెట్రోపాలిటన్ న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్‌జడ్జి రాధిక జైస్వాల్, మెట్రోపాలిటన్ క్రిమినల్ కోర్టు, సీబిఐ కోర్టు జడ్జిలు పాల్గొన్నారు.

ఈ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టమ్‌లో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్‌గా మొహమ్మద్ ఫసీహుద్దీన్, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్‌గా డా. లక్ష్మి, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఇమ్రాన్ అల్‌హస్మి, ఉమాదేవిలను, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ జస్టిస్ నవీన్‌రావు ఎంపిక చేశారు.



లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టమ్ ఆఫీసును క్రిమినల్ కోర్టు సముదాయంలో ప్రారంభిస్తున్న న్యాయమూర్తులు ప్రేమావతి, జయకుమార్, రాధికజైశ్వాల్, రమేష్‌బాబు, భూపతి తదితరులు

## హత్య కేసులో ఎనమిది మందికి యావజ్జీవశిక్ష

ఒక్కొక్కరికి రూ.4,500 జరిమానా

శిక్షపడిన వారిలో ముగ్గురు మహిళలు

జిల్లా సెషన్స్ కోర్టు జడ్జి మారుతీదేవి సంచలన తీర్పు

**భువనగిరి, ప్రభాతవార్త:** ఓ వ్యక్తి హత్య కేసులో 8 మంది నిందితులకు యావజీవ కారాగార శిక్షతోపాటు ఒక్కొక్కరికి రూ.4,500 జరిమానా విధిస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా సెషన్స్ కోర్టు జడ్జికే మారుతీ దేవి సంచలన తీర్పు నిచ్చారు. కేసు వివరాలు ఈ విధంగా ఉన్నాయి. రాజాపేట మండలంలోని చల్లూరు గ్రామానికి చెందిన ఐలయ్య, శిక్ష పడ్డ నిందితులు చిన్నాన్న, పెదనాన్నలకు చెందిన కొడుకులు. 2020 సంవత్సరంలో రెండు కుటుంబాల మధ్య ఇంటి ప్రహార గోడ నిర్మాణంలో జరిగిన ఘర్షణలో పాలివాన్లు పారతో దాడి చేయడంతో తలకు తీవ్రమైన గాయమై గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు.

రాజాపేట పోలీసులు ఐలయ్య, నరసయ్య, యాదగిరి, కుమార్, స్వామి, లక్ష్మి, అరుణ, లక్ష్మిలపై హత్య కేసు నమోదు చేసి రిమాండ్ చేశారు. అనంతరం బెయిల్‌పై నిందితులు బయటికి వచ్చారు. మూడు సంవత్సరాలు కేసు నడిచిన అనంతరం శుక్రవారం జిల్లా సెషన్ కోర్టు జడ్జి పై విధంగా తీర్పునిచ్చారు.

## భర్త వేధిస్తున్నాడంటూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని బలవన్మరణం

అంతకుముందే ఫేస్‌బుక్ లైవ్‌లోకి భర్త, మామ

**హైదరాబాద్ (నాచారం), జూన్ 23, ప్రభాతవార్త:** నాచారంలో దారుణ ఘటన చోటుచేసుకుంది. ఓ వివాహిత ఫేస్‌బుక్‌లో విడియో ఆన్‌లో ఉంచి ఆత్మహత్యకు పాల్పడింది. భర్త మరో యువతితో వివాహేత సంబంధం పెట్టుకున్నాడనే ఆవేదన ఒకవైపు, భర్త, అత్తింటివారు పెట్టే వేధింపులు భరించలేని ఆమె తీవ్ర మనోవేద నతో ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటన నాచారం పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. రాజస్థాన్‌కు చెందిన ముద్‌వీర్‌సింగ్ పటియాల్ ఉపాధి కోసం నగరానికి వచ్చి నాచారంలో స్థిరపడ్డారు. అతని పెద్ద కుమా రుడు హేమంత్ డిజె ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. తన చిన్ననాటి స్నేహితురాలైన సనా(29)ను ప్రేమించి ఐదేళ్ల క్రితం మతాంతర వివాహం చేసుకున్నాడు. వీరికి మూడేళ్ల కొడుకు ఉన్నాడు. పెళ్లైన కొన్నిరోజులకే అత్తమామల వేధింపులు అధికమ య్యాయి. దీంతో ఆమె పుట్టింటిలోనే ఉంటున్నది. ఈ క్రమంలో హేమంత్ తాను ఉద్యోగం చేస్తున్న సంస్థలో మ్యూజిక్ అకాడమిలో పరిచయమైన మరో అమ్మా యితో వివాహేతర బంధం పెట్టుకోవడంతోపాటు భర్త కూడా సనాను అదనపు కట్నం కోసం వేధించడం మొదలుపెట్టాడు. ఇదిలా ఉండగా హేమంత్ విధుల నిమి త్తం ఫిబ్రవరిలోనే విదేశాలకు వెళ్లినా అక్కడి నుంచే భార్య సనాను మానసికంగా వేధించేవాడు. ఇది భరించలేక జీవితంపై విరక్తితో ఫేస్‌బుక్‌లో లైవ్ విడియోపెట్టి బాధను వివరిస్తూ మంగళవారం ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. తన భర్త హేమంత్ 5 నెలల నుంచి వేధిస్తున్నాడని, అది భరించలేకనే తాను ఆత్మహత్య చేసుకుంటున్నట్లు విడియోను సోషల్ మీడియాలో పోస్టు చేసింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీ నం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. మరోవైపు అత్తింటి కుటుంబం వేధింపులు భరించలేక తన కూతురు ప్రాణం తీసుకుందని మృతురాలి తండ్రి వాపోయాడు.



సనా(ఫైల్)

## దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ లక్ష రుణం ఇవ్వాలి

మంత్రి గంగుల కమలాకర్‌కు ఎం.పి ఆర్.కృష్ణయ్య వినతి

**హైదరాబాద్, జూన్ 23, ప్రభాతవార్త:** దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ లక్ష రుణం ఇవ్వాలని ఈస్కీంను కేవలం 15 కులాలకే కాకుండా బిసిల జాబితాలోని 130 కులాలకు వర్తింపజేయాలని బిసి సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్‌ను ఎంపి.ఆర్.కృష్ణయ్య కోరారు. ఈమేరకు గురువారం సెక్రెటేరియట్‌లో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి పలుఅంశాలపై చర్చించి 14డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ ఇప్పటివరకు లక్ష రుణం కోసం 5లక్షల 28వేల మంది దరఖాస్తు చేసుకున్నారని వారందరికీ జూన్ చివరి నాటికి రుణాలు అందజేయాలన్నారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన విధంగా బిసి బంధు పెట్టాలని లేకుంటే వచ్చే ఎన్నికల్లో బిసిల ఆగ్రహానికి గురికావుస్తుందని హెచ్చరించారు. గత ఎన్నికలకు ముందు 2018లో బిసి కార్పొరేషన్ ద్వారా 5లక్షల 47వేల దరఖాస్తులు తీసుకుని వాటిని ఇప్పటివరకు పెండింగ్‌లోనే పెట్టారని వారందరికీ రుణాలు మంజూరు చేయాలని కోరారు.అలాగే విదేశీ విద్య స్కీం కింద అర్హులందరికీ స్టైఫండ్ ఇవ్వడానికి బడ్జెట్‌ను 60కోట్ల నుంచి 300కోట్లకు పెంచాలన్నారు. అంతేకాకుండా ఈ యేడాది అదనంగా ప్రతినియోజకవర్గానికి అదనంగా రెండు బిసిగురుకులాలను మంజురూ చేయాలని మంత్రిని విజ్ఞప్తి చేశారు. ఈసందర్భంగా మంత్రి స్పందిస్తూ 14కులాలకే కాదు అన్ని కులాలకు దరఖాస్తు చేసుకోవాలని చెప్పామని అనగా..ఆర్.కృష్ణయ్య స్పందిస్తూ గడువు ముగిసిన తర్వాత మాటమార్చి చెబుతున్నారని ఇది సరికాదని ఇప్పటికైనా మిగతా కులాలకు ఒకనెలరోజుల గడువు ఇవ్వాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, నీల వెంకటేష్, భూపేష్‌సాగర్, అనంతయ్య, సి.రాజేందర్, రామకృష్ణ, నరసింహగౌడ్, నందగోపాల్, రాజ్‌కుమార్, సతీష్, మోదీరామ్‌దేవ్, బలరామ్ తదితరులు పాల్గొన్నారు.



మంత్రి గంగుల కమలాకర్‌కు వినతిపత్రం ఇస్తున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ తదితరులు

## మరో 1,827 స్టాఫ్‌నర్స్ పోస్టుల భర్తీకి గ్రీన్‌సిగ్నల్

**అనుమతులు ఇస్తూ ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ**

**ఇప్పటికే మొదలైన 5,204 పోస్టుల భర్తీ ప్రక్రియ**

**హైదరాబాద్, జూన్ 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వైద్య, ఆరోగ్య శాఖలో మరో 1,827 స్టాఫ్‌నర్స్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు అనుమతులు ఇస్తూ శుక్రవారం ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ మెడికల్ హెల్త్ అండ్ రిక్రూట్‌మెంట్ బోర్డు డైరక్ట్ రిక్రూట్‌మెంట్ పద్ధతిన భర్తీ చేయనున్నది. జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలనే సీఎం కేసీఆర్ లక్ష్యాన్ని వేగంగా చేరుకుంటున్నామని ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు చెప్పారు. తెలంగాణ ఏర్పాటుకు ముందు 5 మెడికల్ కాలేజీలు మాత్రమే ఉంటే.. ఇప్పుడు ఆ సంఖ్య 26కు చేరిందన్నారు. వచ్చే ఏడాదిలో మరో 8 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. దీంతో పేదలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు చేరువ అవుతుండటంతో పాటు, తెలంగాణ బిడ్డలకు వైద్య విద్య చేరువ అవుతున్నదన్నారు. మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేయడంతోపాటు అవసరమైన వైద్యులను, నర్సులను ఇతర సిబ్బందిని భర్తీ చేస్తున్నదన్నారు. ఇప్పటికే 1061 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్ల భర్తీ ప్రక్రియ పూర్తిచేసి, వారిని టీచింగ్ ఆసుపత్రుల్లో నియమించుకోగా.. ప్రభుత్వం 1827 మంది స్టాఫ్ నర్సులను భర్తీ చేసుకోబోతున్నామన్నారు. దీంతో ప్రజలకు మరింత నాణ్యమైన వైద్య సేవలు అందుతాయన్నారు. 1827 మందికి ఉద్యోగ అవకాశం కలుగుతుందన్నారు. ఇప్పటికే 5204 స్టాఫ్‌నర్సుల నియామక ప్రక్రియను వైద్య ఆరోగ్య శాఖ చేపట్టిన విషయం తెలిసిందే. వాటికి అదనంగా ఇప్పుడు మరో 1827 స్టాఫ్‌నర్స్ పోస్టుల భర్తీకి ఆర్థిక శాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

## ఏజెన్సీ ప్రాంతాల్లోని సంచార, అర్థ సంచార, విముక్త కులాలకు ప్రత్యేక ప్రయోజనాలు కల్పించాలి

రాష్ట్ర బిసి కమిషన్‌కు సినీనటుడు సుమన్ విజ్ఞప్తి

**హైదరాబాద్, జూన్ 23, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాలలో నివాసం ఉంటున్న బీసీ వర్గాల్లోని సంచార, అర్ధ సంచార, విముక్త కులాలు, జాతుల ప్రజలను ప్రత్యేకంగా గుర్తించి వారి జీవన ప్రమాణాల మెరుగుదలకు నిర్మాణాత్మకంగా, నిర్దిష్టంగా సూచనలను ప్రభుత్వానికి ఇవ్వాలని సినీ నటుడు సుమన్ తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్‌కు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం బీసీ కమిషన్ ఛైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, సభ్యులు కిషోర్ గౌడ్, ఉపేంద్రతో సుమన్ ప్రతినిధి బృందం పలు సమస్యలను బీసీ కమిషన్ దృష్టికి తీసుకొచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో అమలు జరుగుతున్న సంక్షేమ కార్యక్రమాలు బీసీ వర్గాలకు ఎంతగానో చేయూతను అందిస్తున్నాయని సుమన్ కితాబు ఇచ్చారు. కాగా ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న విముక్త, సంచార, అర్థ సంచార కులాలు, జాతుల ప్రజలకు చైతన్యరహితం కారణంగా వాటిని పూర్తిస్థాయిలో అందుకోలేకపోతు న్నారని కమిషన్‌కు వివరించారు. ఇలాంటి జాతులు, కులాల ప్రజల వాస్తవ జీవన స్థితిగతులను సమగ్రంగా అధ్యయనం చేయాలని కోరారు. కొన్ని ప్రాంతాల్లో ఓటర్ కార్డు, ఆధార్ కార్డులాంటి ప్రయోజనాలను కూడా స్థిర నివాసులుగా లేని కారణంగా పొందలేకపోతున్నారని కమిషన్‌కు తెలిపారు. ప్రధానంగా రాష్ట్ర బీసీ జాబితాలోని ఏ గ్రూప్‌లో గల సంచార, విముక్త కులాల నిమిత్తం ప్రత్యేక అధ్యయనం నిర్వహించి, వారి జీవితాలలో ప్రభుత్వం వెలుగులు నింపే దిశగా రాష్ట్ర బీసీ కమిషన్ సిఫారసులు ఉండాలని సుమన్ కోరారు.



# కుమార్తెకు ఉరేసి.. ఆత్మహత్యకు పాల్పడిన తల్లి

● ఆర్థిక ఇబ్బందులకుతోడు కుటుంబకలహాలే కారణం

**హైదరాబాద్ (గచ్చిబౌలి), జూన్ 23, ప్రభాతవార్త:** ఆర్థిక ఇబ్బందులు తోడు కుటుంబ కలహాలతో తీవ్ర మనస్థాపానికి గురైన ఓ మహిళ తన కుమార్తెకు ఉరివేసి తాను ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలోని మణికొండలో చోటుచేసుకున్న ఈ సంఘటన స్థానికంగా తీవ్ర కలకలం సృష్టించింది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం... మణికొండ ఆంధ్రాబ్యాంకు సమీపంలోని ఇంటినెంబరు 1-32లో నివాసం ఉండే బుద్దోలు సదానందంకు యాదాద్రి భువనగిరి జిల్లా కాటేపల్లికి చెందిన అలివేలు(40)తో గత 15ఏళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ఓ కుమార్తె లాస్య(14), కుమారుడు మణికంఠ(11) పిల్లలు ఉన్నారు. కాగా సదానందం ఏ పని చేయకుండా ఇంటి వద్దే ఖాళీగా ఉంటుండగా, బంధువులతో చోటుచేసుకున్న వివాదాలతో ఆర్థిక ఇబ్బందుల్లో పడ్డారు. కొవిడ్ కారణంగా ఏర్పడిన లాక్‌డౌన్‌కు ముందు వీరికి వస్తున్న ఇంటి అద్దెలతో కుటుంబాన్ని పోషిస్తుండగా, తమ బంధువు లతో ఏర్పడిన వివాదాల కారణంగా ఇంటి అద్దెలు సైతం ఆగిపోయాయి. దీంతో సదానంద కుటుంబం తీవ్రఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోగా, 9వ తరగతి చదువు తున్న కుమార్తె లాస్యతోపాటు 7వ తరగతి చదువుతున్న కుమారుడు మణికంఠను సైతం చదువు మానిపించి ఇంట్లోనే ఉంచుతున్నారు. ఈ క్రమంలో ఆర్థిక ఇబ్బం దులకు తోడు బంధువులతో ఏర్పడిన కుటుంబకలహాలతో తీవ్ర మనస్థాపానికి గురైన అలివేలు ఆత్మహత్య చేసుకునేందుకు నిర్ణయించుకుంది. ఈ మేరకు గురు వారం తమ సమస్యల పరిష్కారం కోసం దైవదర్శనానికి వెళ్లి రావాలని భర్త సదానందంకు చెప్పి 5వేల రూపాయలు ఇచ్చి భర్తను యాదగిరి గుట్టకు పంపించింది. అనంతరం అర్ధరాత్రి సమయంలో కుమారుడు ఓ బెడ్‌రూమ్ గదిలో నిద్రపోతుండగా, తనతో పాటు ఉన్న కుమార్తె లాస్యకు మరో బెడ్ రూమ్‌లో ఫ్యాను చీరతో ఉరివేసి హత్య చేసింది.

కుమార్తె చనిపోయిందని ధ్రువీకరించుకున్న తరువాత తాను సైతం వంట గదిలోకి వెళ్లి చీరతో ఫ్యాను ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. తెల్లవారు జామున 3 గంటల ప్రాంతంలో నిద్రలేచిన కుమారుడు మణికంఠ బెడ్ రూమ్‌లో నుంచి ఇంట్లోకి వచ్చి చూడగా, తల్లి, సోదరి నిర్జీవంగా ఫ్యానుకు వేళాడుతూ కనిపించారు. దీంతో మణికంఠ చుట్టుప్రక్కల వారికి విషయం చెప్పగా, వారి సమాచారంతో సంఘటనా స్థలికి చేరుకున్న రాయదుర్గం పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.



తల్లి అలివేలు, కుమార్తె లాస్య(ఫైల్)

**ఇంట్లో మరో ఉరితాడు..**

కాగా అలివేలు, లాస్యలు మృతి చెందిన ఇంట్లో మరో ఉరితాడు వేలాడుతూ కనిపించింది. కుమార్తె మాదిరిగానే కుమారుడిని సైతం ఉరివేయాలని ఆలివేలు భావించి ఉంటుందని, కానీ కుమారుడు బెడ్‌రూమ్‌లో నిద్రపోతుండడంతో ఈ ప్రయత్నాన్ని విరమించుకొని ఉంటుందని స్థానికులు భావిస్తున్నారు. మరోవైపు అలివేలు ఆత్మహత్యకు ముందు తన సెల్‌ఫోను, బట్టలను ఇంట్లోనే దగ్ధం చేసి కాల్చివేసింది. ఆర్థిక ఇబ్బందులతో చాలా కాలంగా అలివేలు మనస్థాపంతో ఉన్నట్లు సమాచారం.

గతంలో సైతం ఇంట్లో చెప్పకుండా అలివేలు తన కుమార్తెను తీసుకొని తిరుపతి వెళ్లగా, కుటుంబ సభ్యులు తిరిగి తీసుకువచ్చారు. మరోవైపు కుమార్తె లాస్య చేతిపై 'డూ సంతింగ్ మేక్ యూ హ్యాపీ, ది గేమ్ ఈజ్ స్టార్టెడ్' అంటూ గోరింటాకు పెట్టుకొని ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. దీంతో పాటు అలివేలు పలు సందర్భాల్లో తన కుమారుడితో మన కుటుంబం మొత్తం చనిపోతుందని చెప్పిన విషయాలను పోలీసుల విచారణలో తెలుసుకున్నారు. ఈమేరకు అలివేలు భర్త సదానందంను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తుండగా, అలివేలు, లాస్యల మృతికి గల కారణాలు విచారణలో పూర్తిస్థాయిలో వెల్లడవుతాయని రాయదుర్గం ఇన్స్‌పెక్టర్ మహేశ్ తెలిపారు.



శుక్రవారం పాట్నాలో విపక్ష సమావేశానికి హాజరైన రాహుల్‌ను ఆహ్వానిస్తున్న నితీష్ కుమార్

# 17 విపక్షాల ఉమ్మడి పోటీ

≫యించినట్లు నితీష్ వెల్లడించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే మాట్లాడుతూ తదుపరి కూటమి సమావేశం వచ్చేనెలలో హిమాచల్‌ప్రదేశ్‌లోని సిమ్లాలో జరుగుతుందని ప్రకటించారు. ముందుకు పోయేందుకు వీలుగా ఒక సమిష్టి సమైక్య అజెండాను రూపొందించి వచ్చే సమావేశంలో చర్చిస్తామని మల్లిఖార్జున్ ఖర్గే తెలిపారు. ప్రతిరాష్ట్రానికి వేరువేరు ప్రణాళికలతో ముందుకువెళుతునానమని, దీనివల్ల కేంద్రంలో బిజెపిని గద్దెదించడం సులువవుతుందని అన్నారు. కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ మాట్లాడుతూ మామధ్య అభిప్రాయబేధాలున్నప్పటికీ కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని, కొన్ని సడలింపులతోపాటు మా సిద్ధాంతాలను విస్మరించని విధానంలోనే ముందుకుపోతున్నట్లు తెలిపారు. పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి టిఎంసి అధినేత్రి మమతా బెనర్జీ మాట్లాడుతూ పాట్నాలో చేపట్టిన మొదటి సమావేశం ఏదైనా సరే జాతీయ స్థాయి ఉద్యమాలకు పునాదులు వేసిందని మేమంతా సమిష్టి కృషితో బిజెపికి వ్యతిరేకంగాపోరాడేందుకు నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఆర్జెడి నేత లాలూప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ ప్రజలు సమైక్యంగా బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌లకు వ్యతిరేకంగా పోరాడాలని నిర్ణయించుకనానరని తెలిపారు. ప్రజల మద్దతుతోనే తాము బిజెపి ఆర్‌ఎస్‌ఎస్‌లతో పోరాటానికి తెగించినట్లు తెలిపారు. దేశం సమస్యలతో కొట్టుమిట్టాడుతుంటే ప్రధానిమోడీ అమెరికాలో మంచిగంధం పంపిణీచేస్తున్నారని ఇపుడు నేను ఆరోగ్యంగా ఉన్నానని,మోడీపై పోరాటానికి సిద్ధమేనన్నారు.

**ఆర్డినెన్స్‌పోరాటంపై కాంగ్రెస్ వైఖరి స్పష్టంచేయాలి: ఆప్ కేజ్రీవాల్**

ఢిల్లీప్రభుత్వంలోని పాలనా వ్యవస్థపై అధికారుల బదలీలు, మార్పులకుసుప్రీం తీర్పునకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన ఆర్డినెన్స్‌పై పోరాటానికి కాంగ్రెస్ వైఖరి స్పష్టంచేయాలని ముఖ్యమంత్రి కేజ్రీవాల్; పంజాబ్ సిఎం భగవంత్‌మాన్‌లు స్పష్టంచేసారు. భవిష్యత్తులో ఐక్యకూటమి నిర్వహించే సమావేశాలకు ఆమ్ ఆద్మీపార్టీ హాజరుకాబోదని కాంగ్రెస్ వైఖరి స్పష్టంచేసేంతవరకూ తాము కూటమికి దూరంగానే ఉంటామని చెప్పారు. కేంద్రం తెచ్చిన ఆర్డినెన్స్‌ను బ్లాక్ ఆర్డినెన్స్‌గా నిర్ణయించి రాజ్యసభలోని 31 మంది ఎంపిలు తమకు మద్దతిస్తే తప్ప తాము కూటమి సమావేశాల్లో పాల్గొనలేమని అన్నారు. మోడీ ప్రభుత్వంతో వెళుతుందా లేక ఢిల్లీ ప్రజలతోనా అన్నది కాంగ్రెస్ పార్టీ నిర్ణయించుకోవాలని అన్నారు. కాగా శుక్రవారం నాటి సమావేశంలో ఎక్కువమంది నాయకులు ఆర్డినెన్స్‌ను తీవ్రంగా వ్యతిరేకించారని గుర్తుచేసారు. కాంగ్రెస్ మౌనం అనుమానాలకు తావిస్తోందని, కాంగ్రెస్ ఈ బిల్లుపై ఓటింగ్‌పై స్పష్టత ఇవ్వకపోతే ప్రజాస్వామ్యంపైనే మరింత దాడి జరుగుతుందని ఇద్దరు సిఎంలు వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఖర్గే మాట్లాడుతూ ఇలాంటి అంశాలప్రస్తావనకు ఈ సమావేశం వేదిక కాదని, పార్లమెంటు సమావేశాల సమయంలోనే ఈబిల్లుపై చర్చిస్తామని స్పష్టంచేసారు. మద్దతివ్వాలా వద్దా అన్నది బయట నిర్ణయించకూడదని, పార్లమెంటులోనే నిర్ణయించాలన్నారు. పార్లమెంటు సమావేశాలకు ముందు అన్ని పార్టీలు కూడా ఏఏ అంశాలు లేవనెత్తాలని, సమిష్టిగా ఎదుర్కొనాలని నిర్ణయిస్తాయని ఖర్గే పేర్కొన్నారు. అఖిలపక్ష సమావేశాల్లో పార్టీ నేతల ప్రస్తావిస్తారన్న అంశం వారికికూడా తెలుసని అన్నారు.



శుక్రవారం జమ్మూలో శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ విగ్రహంవద్ద నివాళులర్పిస్తున్న కేంద్ర మంత్రి అమిత్‌షా

# ఎంట్రీకార్డు మాత్రమే

≫ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కొంతమంది కాంగ్రెస్ నాయకులు బిఆర్‌ఎస్‌లో చేరే అవకాశం ఉందని, ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అన్ని సీట్లు బిఆర్‌ఎస్‌వేనని పేర్కొన్నారు. కాంగ్రెస్‌లో చేరుతామంటున్న ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లా నేతలు ఎక్కువగా ఊహించుకంటున్నారన్నారు. ఖమ్మంలో బిఆర్‌ఎస్‌కు 2018 ఎన్నికల కన్నా ఎక్కువ సీట్లు వస్తాయని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. కాంగ్రెస్ లేని కూటమి తమ విధానమని సిఎం కెసిఆర్ ఇప్పటికే ప్రకటించారు.అందుకే పట్నాలో విపక్షాల సమావేశానికి వెళ్లలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటి వరకు రాష్ట్రానికి అన్యాయమే చేసిందని, తెలుగు రాష్ట్రాలకు విభజన హామీలను అమలు చేయడంలో కేంద్రం విఫలమైందని గుత్తా సుఖేందర్‌రెడ్డి వ్యాఖ్యానించారు. వారసుల కోసం తాము వారే పార్టీలోకి వెళ్లమని, అవకాశం రాకపోతే పార్టీ నిలబెట్టిన అభ్యర్థికి మద్దతు ఇస్తామని స్పష్టం చేశారు. వారసత్వ రాజకీయాలు కేవలం గుర్తింపు వరకు మాత్రమే పనిచేస్తాయని, గెలుపు కోసం పనికిరావని అన్నారు. జిల్లా రాజకీయాల్లో అంతర్గత కలహాలు అనేవి సహజమని, ఒకరిపై ఒకరికి అసంతృప్తి ఉండటం సాధారణమని మునుగోడు ఎమ్మెల్యే తన సేవలు వినియోగించుకుంటే బాగుంటుందన్నారు. రేవంత్‌రెడ్డి, బండి సంజయ్‌కు రాష్ట్రంపై అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. వేముల వీరేశం కాంగ్రెస్‌లోకి వెళ్తారనేది అవాస్తవమని పేర్కొన్నారు. రేవంత్‌రెడ్డి మాటలకు అంతూపొంతు ఉండదని, రేవంత్‌రెడ్డి పార్టీ మారలేదా? రాజీనామా లేఖను స్పీకర్‌కు ఇవ్వకుండా పార్టీ అధ్యక్షుడి చంద్రబాబునాయుడుకు ఇచ్చారన్నారు. పార్టీ ఫిరాయింపులు ఆపేందుకు చట్టం తేవాల్సింది కేంద్రమేనని, అలాంటి కేంద్రమే ఫిరాయింపులను ప్రోత్సహిస్తుందని ఒక ప్రశ్నకు సమాధానం చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేసిందే తపప ఒక్క న్యాయం చేయలేదన్నారు. రెండు రాష్ట్రాల విభజన హామీలు కేంద్రం పరిష్కరించడంలో విఫలమైందని కేంద్రాన్ని తప్పుపట్టారు. బిఆర్‌ఎస్ లౌకిక పార్టీ... బిజెపితో కలిసి పనిచేయదని స్పష్టం చేశారు. ఏపీ,తెలంగాణ భూముల ధరలపై చంద్రబాబు నాయుడు చేసిన వ్యాఖ్యలనే సిఎం కెసిఆర్ ప్రస్తావించారని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

# మాలిక.. అమెరికా

≫ భావజాంపై చర్చను తాను అర్థంచేసుకుంటానని, ప్రనపంచంలోనే రెండు ప్రజాస్వామ్య వ్యవస్థ బంధాన్ని గౌరవించడానికి మీరంతా ఇలా రావడం సంతోషంగా ఉందన్నారు. ఆలోచనల్లో మీమధ్య పోటీ ఉన్నా దేశంకోసం మాట్లాడే సమయంలో అందరూ ఏకం కావాలని మోడీ సూచించారు. ప్రజాస్వామ్యానికి భారత్ తల్లి వంటిదని భారత్ అమెరికాలు ప్రపంచానికి మంచి భవిష్యత్తును ఇవ్వడంతోపాటు భవిష్యత్తు తరాలకు మంచి ప్రపంచం అందిస్తాయని అన్నారు. గత ఏడాది భారత్ 75వ స్వాతంత్ర్య దినోతవం జరుపుకుందని గుర్తుచేసారు. 2500 రాజకీయ పార్టీలు, 22 అధికారిక భాషలు, వేల మాండలీకాలు ప్రతి వందమైళ్లకు మారి పోయే ఆహారపు అలవాట్లు ఉన్నా ఇప్పటికే మేం ఒకే స్వరంగా మాట్లాడతామన్నారు. ప్రపంచంలోని అన్ని మతాలకు భారత్ పుట్టినిల్లు వంటిదన్నారు. గత పదేళ్లలో భారత్‌మూలాలున్న వందమంది సభ్యులు సేవలు అందించారు. ప్రతి ఒక్కరూ భారత అభివృద్ధి, ప్రజాస్వామ్యాన్ని వైవిధ్యాన్ని అర్థంచేసుకోవాలనికోరారు. భారత్ శరవేగంగా అభివృద్ధిచెందుతున్న దేశమని, తాను తొలిసారి అమెరికాకు వచ్చేనాటికి భారత్ పదో ఆర్తిక వ్యవస్థగా ఉందని, ఇపుడు ఐదో స్థానానికి పెరిగిందన్నారు. భారత్ ఎదిగితే ప్రపంచం మొత్తం పెరుగుతుందన్నారు. భారత్‌లో మహిళలు వేగంగా అవకాశాలు అందిపుచ్చుకుంటున్నారని దేశ త్రివిధ దళాల్లోపనిచేయడంతోపాటు వైమానికరంగంలో అత్యధిక మహిళా పైలట్లు ఉన్నారన్నారు. భారత్‌చేపట్టిన అంగారక యాత్రకు మహిళే నాయకత్వం వహించిందని, మహిళారంగాన్ని బలోపేతంచేస్తే దేశంలో సమూల మార్పులు వస్తాయన్నారు. ఐరోపాలో యుద్ధం బాధాకరమని మోడీ అనానరు. పేద దేశాలు ఈ యుద్ధం తాకిడికి తీవ్రంగా నష్టపోతున్నాయన్నారు. వివాదాలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని సార్వభౌమత్వాలను, ప్రాదేశిక సమగ్రతలను గౌరవించాలని సూచించారు. ఇండోపసిఫిక్‌లో దౌర్జన్యాలు, ఘర్షణలు చీకటి మేఘాలు కమ్ముతున్నాయన్నారు. ఈప్రాంత సుస్థిరత్వమే ఇండియా అమెరికా భాగస్వామ్యానికి కేంద్రంగా ఉందని అన్నారు. అమెరికా చట్టసభల్లో ప్రవాస భారతీయుల సంఖ్య మరింతగా పెరగాలని అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు.

# అలవెన్స్‌లు 30% పెంపు

≫ వెన్స్ 30 శాతం పెంచుతున్నట్లు వెల్లడించింది. దివ్యాంగ ఉద్యోగులకు ఇచ్చే కన్వీయెన్స్ అలవెన్స్‌ను 2,000 రూపాయల నుండి 3,000 రూపాయకు పెంచుతూ ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఇళ్ల నిర్మించుకునేవారికి ఇచ్చే అడ్వాన్స్ పరిమితిని 20 లక్షల రూపాయల నుండి 30 లక్షల రూపాయలకు పెంచుతున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. కారు కొనుగోలు చేసే వారికి ఇచ్చే అడ్వాన్స్ పరిమితిని రూ.6లక్షల నుంచి రూ. 9 లక్షలకు పెంచింది. మోటార్ సైకిల్ కొనుగోలు చేసే వారికి అడ్వాన్స్ 80వేల నుంచి రూ.లక్షకు పెంచింది. ఉద్యోగుల పిల్లల పెళ్లిలకు సంబంధించి,కుమార్తె పెళ్లికి ఇచ్చే అడ్వాన్స్ రూ.లక్ష నుంచి రూ.4లక్షలు,కుమారుడి పెళ్లికి ఇచ్చే అడ్వాన్స్ రూ.75వేల నుంచి రూ.3లక్షలకు పెంచింది. స్టేట్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్స్ ఉద్యోగులకు ఇచ్చే ఇన్సెంటీవ్ 30శాతం పెంచింది. గ్రేహౌండ్స్, ఇంటిలిజెన్స్, ట్రాఫిక్,సిఐడీ,ఆక్టోపస్,యాంటి నక్సలైట్ స్క్వాడ్ విభాగాల్లో పని చేసే పోలీసులకు ఇచ్చే స్పెషల్ పేస్‌ను 2020 పేస్కేల్ ప్రకారం వర్తింప చేస్తారని పేర్కొంది. పింఛనర్లు చనిపోతే అందించే తక్షణ సాయం రూ.20వేల నుంచి రూ.30వేలకు పెంచింది. ప్రోటోకాల్ డిపార్ట్‌మెంట్‌లో విధులు నిర్వర్తించే అన్ని కేటగిరీల్లోని ఉద్యోగులకు అదనంగాఆ 15శాతం స్పెషల్ పే మంజూరు చేసింది. ఈ మేరకు శుక్రవారం ఆర్థిక శాఖ ఉత్తర్వులను విడుదల చేసింది.

# షర్మిలతో టచ్‌లో ఉంది

≫ బిజెపితో మంతనాలు జరుపుతున్నారన్నారు. ప్రతిపక్షాల సమావేశంలో రోజే బిజెపి మంత్రులను మంత్రి కెటిఆర్ కలవడంలో ఆంతర్యం ఏమిటన్నారు.
బిజెపితో టిఆర్‌ఎస్ పొత్తు పెట్టేకునేందుకు సిద్ధమవతుందన్నారు. అందుకే బిఆర్‌ఎస్ నేతలు బిజెపి నాయకులతో భేటి అవుతున్నారు. ఎమ్మెల్సీ కవితకు ఈడి నోటీసులు, అరెస్టు చేయడం లేదని, కెసిఆర్ అడుగులు బిజెపివైపు పడుతున్నాయని వ్యాఖ్యానించారు.

# కౌన్సిల్ వ్యవస్థలు

≫దశలో 16 జిల్లాల్లో ప్రారంభించారు. ప్రతి జిల్లాలో ముగ్గురు న్యాయవాదులను లీగల్ సర్వీసెస్ అథారిటీ నియమించింది. పేదలు, అర్హులైన నిందితులు, ఖైదీలకు బెయిల్, ట్రయల్, అప్పీలు వంటి సేవలను అందిస్తారు. శుక్రవారం నాటి కార్యక్రమంతో రాష్ట్ర వ్యాప్తంగా న్యాయసేవ న్యాయవాదుల వ్యవస్థఏర్పాటు ప్రక్రియ పూర్తయిందని సిజె జస్టిస్ ఉజ్జల్ భూయాన్ పేర్కొన్నారు. జైళ్లలో ఎక్కువగా విచారణఖైదీలు ఉన్నారని, అవసరమైన వారికి, అర్హులతకు తగిన సేవలు అందించడంలో లీగల్ సర్వీసెస్ ముందుండాలని కోరారు. ఫిబ్రవరిలో మొదటివిడతలో 16జిల్లాల్లో న్యాయసేవ న్యాయవాదులకు 824 కేసులు అప్ప గించగా వాటిలో 104విచారణ పూర్తయిందని న్యాయసేవ అధికారసంస్థ కార్యనిర్వాహక చైర్మన్,హైకోర్టు సీనియర్ న్యాయమూర్తి జస్టిస్‌పి.నవీన్‌రావు తెలిపారు.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:23/06/23

DAY - SINGAM SERIES Dr No:192
1st Prize Rs.100000/- 745243
2nd Prize Rs.7000/- 61474
3rd Prize Rs.3500/-
23794 29476 47498 49533 61268
68720 72328 77826 79915 80286
4th Prize Rs.200/-
0932 1131 1174 1767 2479 3942 4143
6064 7817 9299
5th Prize Rs.100/-
1056 1203 5590 6470 7913 8110 8292
8399 8716 8853
6th Prize Rs.50/-
0293 1206 2563 4796 6015 7208 9180
0360 1243 2757 4888 6033 7267 9499
0482 1330 2920 5002 6109 7614 9535
0500 1336 2932 5026 6151 7683 9733
0571 1399 2970 5044 6180 8059 9763
0604 1454 3099 5073 6293 8089 9796
0648 1506 3935 5148 6370 8141 9819
0660 1691 4153 5406 6378 8168 9889
0668 1975 4189 5456 6446 8261 9953
0816 2020 4414 5481 6473 8301 9997
0843 2022 4520 5594 6895 8375
0921 2027 4534 5651 6984 8537
0941 2358 4565 5689 7035 8653
1106 2386 4587 5981 7041 8677
1114 2431 4726 5997 7148 8765

DAY - KUIL SERIES Dr No:192
1st Prize Rs.100000/- 531729
2nd Prize Rs.7000/- 25993
3rd Prize Rs.3500/-
12213 17094 29417 30151 37457
57130 69478 75293 88046 99166
4th Prize Rs.200/-
2110 2591 3348 4124 4172 4181 6936
8201 8308 9420
5th Prize Rs.100/-
0015 0669 0860 2562 4082 5314 5849
6547 7851 8481
6th Prize Rs.50/-
0005 1493 3578 4785 5975 7330 8601
0086 1540 3806 4805 6024 7444 8650
0221 2283 3892 4906 6129 7520 8761
0298 2288 3903 4970 6236 7681 9014
0305 2311 3981 5008 6323 7820 9100
0390 2741 3983 5041 6362 7843 9231
0453 2747 3992 5315 6774 7869 9235
0641 2773 4148 5417 6818 7921 9260
0846 2919 4209 5438 6901 8116 9927
0894 2933 4230 5579 6925 8176 9934
1129 3001 4448 5637 7060 8328
1206 3026 4539 5657 7065 8382
1336 3227 4601 5697 7162 8450
1337 3437 4614 5737 7167 8477
1389 3517 4668 5901 7291 8551

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:23/06/23

DAY - ROSA SERIES Dr No:192
1st Prize Rs.100000/- 455497
2nd Prize Rs.7000/- 91669
3rd Prize Rs.3500/-
08393 27092 39887 48669 67632
73781 79537 80317 86845 99578
4th Prize Rs.200/-
1536 2992 3097 3529 3600 5007 5310
6730 6734 7187
5th Prize Rs.100/-
0770 2442 2813 3953 3988 4822 5014
5186 5927 9224
6th Prize Rs.50/-
0201 2128 3932 4981 6499 7591 8734
0293 2147 4019 5147 6546 7615 8757
0747 2225 4072 5485 6781 7697 8977
0902 2248 4132 5531 6810 7716 9241
1024 2648 4185 5637 6867 7804 9371
1126 2775 4328 5742 6875 7837 9396
1262 2847 4339 5833 6889 7838 9492
1399 2874 4383 6021 6935 7865 9592
1401 2963 4390 6208 7007 7946 9652
1705 3231 4465 6244 7111 8289 9960
1869 3478 4506 6320 7168 8464
1883 3557 4540 6369 7344 8554
1953 3662 4566 6382 7430 8660
2017 3742 4880 6397 7501 8688
2127 3913 4890 6418 7583 8724

DAY - DEAR SERIES Dr No:192
1st Prize Rs.100000/- 689861
2nd Prize Rs.7000/- 27340
3rd Prize Rs.3500/-
03878 04331 05472 17604 49080
51607 69284 79961 81519 88570
4th Prize Rs.200/-
0162 0325 1656 1837 3302 4875 6419
7105 8636 9142
5th Prize Rs.100/-
0031 0744 1124 1776 2566 5865 7121
9028 9202 9756
6th Prize Rs.50/-
0038 1629 3340 4848 6951 7961 9226
0101 1658 3492 4985 7004 8196 9227
0329 1702 3590 5297 7040 8360 9257
0354 1792 3663 5324 7250 8424 9269
0572 1926 3707 5486 7304 8452 9323
0585 2176 3730 5569 7306 8477 9655
0653 2225 3828 5843 7374 8543 9672
0757 2550 3979 6038 7394 8568 9716
0828 2743 4069 6058 7508 8582 9788
1247 2856 4159 6364 7513 8695 9804
1360 2973 4288 6456 7543 8870
1442 3138 4460 6493 7657 8934
1490 3182 4659 6526 7842 9058
1496 3267 4675 6669 7851 9113
1510 3300 4733 6823 7861 9192

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:23/06/23

DAY - THANGAM SERIES Dr No:192
1st Prize Rs.100000/- 327358
2nd Prize Rs.7000/- 76478
3rd Prize Rs.3500/-
32042 38591 50425 51337 58477
70646 73747 75831 97727 97817
4th Prize Rs.200/-
0010 0516 1124 1927 1941 3014 3554
3733 4487 9639
5th Prize Rs.100/-
1480 1685 1930 2110 2389 2598 6877
6931 8627 9463
6th Prize Rs.50/-
0006 1405 3135 4480 5963 7499 9319
0033 1472 3388 4718 6031 7511 9433
0133 1486 3400 4765 6055 7536 9445
0504 1629 3414 4858 6248 7637 9561
0513 1735 3567 4934 6563 7685 9682
0616 1908 3586 5025 6709 7708 9711
0934 1915 3629 5079 6741 7838 9885
0935 1926 4037 5196 6905 7880 9906
1032 2123 4131 5411 6990 7979 9936
1147 2261 4190 5634 7095 8340 9951
1237 2270 4223 5643 7215 8758
1310 2643 4277 5736 7278 8761
1322 2691 4346 5854 7312 9034
1351 2931 4379 5890 7339 9085
1356 2933 4393 5930 7373 9288

DAY - VAIRAM SERIES Dr No:51
1st Prize Rs.50000/- 175150
2nd Prize Rs.7000/- 39056
3rd Prize Rs.3500/-
06966 29169 31190 33038 36817
36980 50699 51575 57781 77643
4th Prize Rs.200/-
0931 2476 2645 3571 3947 4583 6530
7536 8455 9961
5th Prize Rs.100/-
0059 1843 2502 2540 2852 4105 5113
6327 6367 8284
6th Prize Rs.50/-
0005 1348 2838 4704 6189 7584 8885
0070 1381 2847 4753 6416 7706 8887
0227 1625 2870 4829 6460 7758 8954
0599 1663 2896 4833 6528 7870 9022
0670 1764 2945 5084 6853 7938 9290
0693 1920 3164 5278 6900 7993 9341
0702 1930 3303 5346 6910 8144 9355
0764 2007 3679 5442 6972 8283 9755
0800 2020 3864 5624 7011 8312 9882
0823 2152 4058 5763 7227 8320 9981
0828 2281 4131 5909 7254 8378
0994 2486 4307 5915 7307 8408
1001 2559 4322 6002 7313 8593
1119 2684 4625 6093 7337 8764
1250 2758 4691 6145 7532 8772

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:23/06/23

DAY - NALLANERAM SERIES Dr No:192
1st Prize Rs.50000/- 113918
2nd Prize Rs.7000/- 17962
3rd Prize Rs.3500/-
11162 30152 38320 49778 54341
62492 82817 83588 90000 96299
4th Prize Rs.200/-
0915 1878 3284 3667 3909 4755 5830
7565 9315 9376
5th Prize Rs.100/-
0530 0739 2984 3041 3541 5995 7017
8509 9649 9859
6th Prize Rs.50/-
0013 1109 2403 4707 5808 6894 9306
0017 1305 2901 4802 5873 7097 9400
0055 1326 3003 4931 5930 7637 9594
0154 1361 3127 4970 5981 7660 9674
0169 1396 3165 4998 6023 7907 9691
0289 1557 3230 5033 6030 8377 9749
0577 1643 3403 5109 6153 8451 9808
0646 1752 3488 5243 6184 8578 9844
0672 1788 3659 5269 6195 8753 9855
0913 1830 3736 5288 6232 8799 9885
0958 1861 3897 5318 6250 9012
0960 1986 4070 5434 6555 9014
0995 2150 4253 5528 6607 9052
1042 2309 4271 5548 6764 9111
1108 2310 4638 5801 6847 9270

DAY - MANI SERIES Dr No:51
1st Prize Rs.50000/- 783243
2nd Prize Rs.7000/- 33047
3rd Prize Rs.3500/-
06146 16930 21387 46078 51645
54511 57594 75878 77173 87348
4th Prize Rs.200/-
0354 1714 3058 5080 5887 7372 7633
8217 8660 9771
5th Prize Rs.100/-
0722 3600 4065 4854 5043 5098 7333
9223 9226 9313
6th Prize Rs.50/-
0018 1313 2745 4868 6321 8249 9350
0134 1551 2800 4890 6447 8295 9429
0218 1593 2861 4969 6460 8454 9516
0269 1772 2921 4991 6794 8523 9585
0327 2089 2980 5004 6865 8593 9632
0378 2152 3009 5026 6866 8606 9672
0439 2241 3071 5066 6871 8721 9709
0475 2263 3549 5295 6957 8757 9748
0701 2266 3793 5343 7084 8768 9826
0703 2277 3993 5604 7216 8780 9900
0870 2390 4040 5626 7334 8799
1076 2424 4089 5683 7374 8856
1103 2473 4120 5815 7664 9115
1156 2481 4640 6010 7802 9164
1242 2592 4770 6013 7942 9253

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:23/06/23

DAY - KUMARAN SERIES Dr No:192
1st Prize Rs.50000/- 638374
2nd Prize Rs.7000/- 58421
3rd Prize Rs.3500/-
01261 02763 13654 20532 46648
68607 69552 76496 87844 94568
4th Prize Rs.200/-
0467 0579 0870 1379 1586 2056 4727
5100 5178 9279
5th Prize Rs.100/-
1514 1885 3022 3148 3776 5507 5759
6277 7560 8386
6th Prize Rs.50/-
0384 2462 3860 5075 6276 8024 9186
0689 2728 3970 5145 6340 8106 9262
0954 2814 4065 5157 6398 8113 9300
1329 2851 4195 5320 6549 8202 9354
1351 2881 4299 5531 6610 8321 9447
1370 2915 4340 5657 6637 8444 9768
1465 2923 4348 5719 6788 8569 9787
1705 3163 4516 5848 6832 8709 9834
1777 3207 4586 5898 6963 8891 9863
1860 3241 4624 5920 7178 8960 9880
1912 3293 4702 6090 7248 8970
2053 3376 4750 6093 7272 9044
2221 3672 4751 6157 7385 9090
2296 3708 4821 6193 7570 9143
2315 3847 5000 6219 7935 9176

DAY - VISHNU SERIES Dr No:192
1st Prize Rs.50000/- 145603
2nd Prize Rs.7000/- 32414
3rd Prize Rs.3500/-
17732 28026 32860 34690 38722
43501 44057 64629 77981 83058
4th Prize Rs.200/-
0695 3172 4195 4396 4670 5441 5565
5684 5930 7424
5th Prize Rs.100/-
1780 3777 4303 5259 5536 6394 6679
6830 6973 8240
6th Prize Rs.50/-
0053 1613 2835 4756 6856 7708 8856
0214 1617 2941 4769 6893 7741 8962
0219 1666 3141 5057 6911 7748 9026
0355 1728 3191 5230 6937 7830 9143
0372 1767 3287 5304 6971 7860 9235
0406 2043 3571 5461 7205 7892 9397
0565 2161 3599 5508 7387 7994 9658
0601 2266 3818 5600 7430 8105 9695
0696 2302 4329 5785 7464 8145 9770
0702 2304 4437 5992 7494 8150 9935
0730 2326 4461 6132 7531 8153
1080 2417 4491 6318 7594 8262
1157 2465 4518 6360 7595 8357
1292 2647 4569 6568 7696 8604
1339 2726 4704 6688 7706 8847

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:23/06/23

SWARNALAXMI SERIES Dr No:192
1st Prize Rs.50000/- 258449
2nd Prize Rs.7000/- 69832
3rd Prize Rs.3500/-
14419 25370 36518 47230 58934
69601 71420 71835 82234 93120
4th Prize Rs.200/-
0486 0604 1534 1536 1691 5078 5482
6321 6565 7131
5th Prize Rs.100/-
1358 3528 6407 7279 7309 8062 8482
8804 9336 9654
6th Prize Rs.50/-
0163 1321 2734 4158 5929 7272 8981
0166 1440 2766 4362 5939 7274 9013
0184 1475 2771 4398 6159 7295 9017
0225 1533 2805 4575 6293 7384 9379
0281 1551 3081 4911 6553 7563 9490
0334 1621 3474 4918 6557 7824 9507
0428 1715 3501 5137 6564 8030 9536
0672 1806 3522 5211 6574 8048 9658
0813 1917 3577 5555 6643 8236 9803
0898 2038 3644 5569 6932 8461 9932
0951 2077 3685 5659 7008 8491
1016 2151 3884 5766 7048 8583
1026 2612 3887 5775 7078 8606
1104 2636 3927 5840 7106 8790
1143 2717 3942 5841 7235 8894

DAY - LION SERIES Dr No:51
1st Prize Rs.50000/- 824434
2nd Prize Rs.7000/- 79125
3rd Prize Rs.3500/-
13813 24710 35403 46552 57783
68602 79664 81557 92221 92923
4th Prize Rs.200/-
0665 0951 1066 2133 2376 3268 4057
6559 7166 8342
5th Prize Rs.100/-
0418 1347 1449 1546 1771 1973 3722
6436 8976 9753
6th Prize Rs.50/-
0330 2083 3650 4634 5689 7411 8569
0621 2235 3746 4642 5857 7419 8816
0681 2255 3753 4721 5875 7436 8831
0763 2390 3760 4745 5896 7457 9051
0830 2417 3824 4754 5976 7861 9314
0848 2437 4091 4858 6013 7883 9532
0885 2638 4133 5096 6032 8182 9605
0973 2653 4156 5176 6190 8205 9748
1065 2687 4246 5245 6318 8254 9898
1129 2723 4348 5337 6348 8322 9982
1270 2872 4373 5434 6462 8339
1407 2879 4380 5446 6498 8408
1977 2998 4421 5456 6653 8419
2009 3106 4448 5464 6826 8437
2036 3216 4507 5647 6900 8483

# తొమ్మిదేళ్లుగా ఏదీ సాయం?

≫ అన్ని రంగాల్లో అద్భుతమైన ప్రగతితో ముందుకెళ్తున్న హైదరాబాద్ నగర అభివృద్ధి కోసం సహకరించాలని అనేకసార్లు విజ్ఞప్తి చేసినా కేంద్ర ప్రభుత్వం నుంచి అందింది గుండు సున్నా అని కెటిఆర్ ఎద్దేవా చేశారు. ఈ తొమ్మిదేళ్ల కాలంలో రక్షణ శాఖకు మంత్రులుగా పని చేసే ఐదుగురిని పలుమార్లు కలిశామని గుర్తు చేశారు. దేశంలో జరుగుతున్న ఉద్యోగ కల్పనలో 44శాతం ఉద్యోగాలు హైదరాబాద్ నుంచేననిచెప్పారు. ప్రపంచంలో ఉత్పత్తిఅయ్యే వ్యాక్సిన్‌లలో మూడోవంతు హైదరాబాద్‌లోనే తయారవుతూ గ్లోబల్ హబ్‌గా నిలిచిందని అన్నారు. ఇలా శరవేగంగా విస్తరిస్తూ అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ నగరంలో మౌలిక వసతులను ఆ మేరకు కల్పించేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు.

మౌలిక వసతుల కల్పనలో సహకరించాలని తొమ్మిదేళ్లుగా కేంద్రాన్ని అడుగుతున్నామని,ప్రధాని నుంచి మొదలుపెట్టి ఐదుగురు రక్షణ మంత్రులను పదేపదే అడిగామని గుర్తు చేశారు. అయినా ఇంత వరకు కేంద్రం నుంచి ఎలాంటి సహాయం అందలేదని కెటిఆర్ఆరోపించారు. వరదల్లో హైదరాబాద్ నగరంలో అతలాకుతలమైన సమయంలో కూడా కేంద్రం ఒక్క రూపాయికూడా ఇవ్వలేదని విమర్శించారు. సికింద్రాబాద్ జూబ్లీ బస్టాండ్‌నుంచి రాజీవ్‌రహదారికి కనెక్ట్‌చేసే మార్గంలో ఒక స్కైవే నిర్మించాలని ఎప్పటి నుంచో ప్రయత్నిస్తున్నామని అన్నారు. అయితే ఈ స్కైవే నిర్మాణం కోసం మార్గంలో ఉన్న కంటోన్మెంట్ ప్రాంతం నుంచి రక్షణ శాఖకు చెందిన 96 ఎకరాలు అవసరమవుతుందని,అలాగే ప్యాట్నీ సెంటర్ నుంచి నాగ్‌పూర్ హైవే వరకు 18.5 కి.మీ. స్కైవే మేర నిర్మించతలపెట్టిన మరో స్కైవే కోసం 56 ఎకరాల రక్షణ శాఖ స్థల కావాలని కేంద్రాన్ని చాలా కాలంగా కోరుతున్నట్లు చెప్పారు. రక్షణ శాఖ ఇచ్చే స్థలానికి సమాన మొత్తంలో మరోచోట స్థలాన్ని ఇస్తామని చెబుతున్నా సరే కేంద్రం నుంచి స్పందన లేదని అన్నారు. మెహదీపట్నంలో రోడ్ల విస్తరణకు రక్షణ శాఖ నుంచి ఒక అర ఎకరం స్థలం కూడా కావాలని చెప్పామని తెలిపారు. అలాగే నగరంలో 142 లింక్ రోడ్ల ప్లాన్ చేశామని,అందులో రెండు చోట్ల అడ్డు వస్తున్న రక్షణ శాఖ భూములను కూడా క్లియర్ చేసి సహకరించాలని రాజ్‌నాథ్‌సింగ్‌ను కోరినట్లు చెప్పారు. స్కైవేల మాదిరే స్కైవాక్‌ల నిర్మాణాన్ని కూడా చేపడుతున్నామని,ఉప్పల్ స్కైవాక్ నిర్మాణం పూర్తయిందని, రక్షణ శాఖ పరిమితుల వల్ల మెహదీపట్నంలో ప్రారంభించిన ప్రాజెక్టు ఆగిపోయిందని మంత్రి వివరించారు.

కంటోన్మెంట్‌లో నిరుపయోగంగా ఉన్న భూములను జిహెచ్‌ఎంసికి అప్పగిస్తే అక్కడ ప్రజలను అవసరమైన అసుపత్రులు,కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం చేపడతామని కెటిఆర్ వెల్లడించారు. తమవైపు నుంచి ప్రయత్న లోపం లేకుండా గత పది సంవత్సరాలుగా ఈ అంశాలన్నిటిని కేంద్రం దృష్టికి తీసుకొస్తున్నామని, ఈసారైనా సానుకూలంగా స్పందిస్తారని ఆశిస్తున్నామని కెటిఆర్ చెప్పారు. కంటోన్మెంట్ లీజు స్థలాలను కార్పొరేషన్‌కు బదలాయించాలని కోరినా తొమ్మిదేళ్లుగా కేంద్రం నుంచి స్పందన లేదన్నారు. తమ ప్రయత్న లోపం లేకుండా అయినను పోయి రావెల హస్తినకు అన్న చందంగా ఢిల్లీ వచ్చామని కెటిఆర్ వివరించారు. శనివారం పట్టణాభివృద్ధి శాఖ మంత్రి హర్దీప్‌సింగ్ పురిని కలిసి లక్డీకాపూల్ నుంచి బిహెచ్‌ఈఎల్ వరకు మెట్రో రైల్ విస్తరణ,నాగోల్ నుంచి ఎల్బీనగర్ వరకు మెట్రో వంటి అంశాల గురించి చర్చిస్తామని అన్నారు. ఈ అంశంపై ఇప్పటికే కేంద్రానికి అనేకసార్లు డిపీఆర్లు ఇచ్చామని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వ వాటా కింద ఎంఎంటిఎస్ కోసం అవసరమైన నిధులను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించినా కేంద్రం నుంచి స్పందన లేదని విమర్శించారు. ఎస్ఆర్డీపీ కింద అనేక కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేశామని, రసూల్‌పురా వద్ద మూడు,నాలుగు ఎకరాల భూమిని కేంద్ర హోంశాఖ అందిస్తే అక్కడ ఎస్ఆర్డీపీ ప్రాజెక్టు పూర్తవుతుందని తెలిపారు. ఈ విషయంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసిన స్పందన లేకపోవడంతో కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్‌షాను కలిసేందుకు ప్రయత్నం చేస్తున్నామని కెటిఆర్ వెల్లడించారు.

హైదరాబాద్ నగరంలో ప్రజారవాణా వ్యవస్థ బలోపేతానికి బిఆర్‌ఎస్ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు కేంద్రం కలిసి రావాలని పిలుపునిచ్చారు. పటాన్‌చెరునుంచి హాయత్‌నగర్ వరకు మెట్రో విస్తరణ కూడా కేంద్రం సహకారమందించాలని ఆయన కోరారు. తొమ్మిదేళ్లుగా కేంద్రం తెలంగాణకు ద్రోహం చేస్తుందని, ఇకనైనా వైఖరి మార్చుకోకుంటే ప్రజల్లో ఈ అంశాలను లేవనెత్తుతామని కెటిఆర్ హెచ్చరించారు. రాష్ట్రానికి అప్పుగా వచ్చిన వాటిని కూడా గొప్పగా చెప్పుకుంటున్నారని కెటిఆర్ విమర్శించారు.

# బిఆర్‌ఎస్‌కు ఇక గుణపాఠం

≫ న్నారన్నారు. తెలంగాణ దోపిడికి గురవుతుందని, దోచుకుతింటున్నారని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కులవృత్తిల వారికి ఆర్థిక సహాయం అంటూ ఓట్ల రాజకీయం చేస్తుందని, గతంలో కాంగ్రెస్,టిడిపి పాలనలోనూ కులవృత్తులకు ఆర్థిక సహాయం అందించారని అన్నారు. ఎమ్మెల్యే,మంత్రి మల్లారెడ్డి చేసింది ఏమి లేదని ఆయన ఎద్దేవా చేశారు. బిఆర్‌ఎస్, బిజెపి పార్టీలు ఒకే వైఖరిలో కొనసాగుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని ప్రజలు అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ పేదల పక్షాన ఉండే పార్టీ అని ఆయన స్పష్టం చేశారు. ప్రెస్‌క్లబ్‌లో రేవంత్‌రెడ్డి పేర్కొంటూ కొందరు నాయకులు బిజెపిలోకి వెళ్లిన వారు సిద్దాంతాలతో ఉండలేకపోతున్నారని, సిద్దాంతాలు లేని వారు బిజెపిలో ఎక్కువ రోజులు ఉండలేరని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కొందరు బిజెపి నాయకులు ఢిల్లీ వెళుతున్నారన్న విషయంపై విలేకరులు పేర్కొనగా ఆయన ఆ విధంగ స్పందించారు. ఆయా కార్యక్రమాల్లో, సమావేశంలో పాల్గొన్న రేవంత్‌రెడ్డితో పాటు టిపిసిసి సీనియర్ నాయకులు మాజీ ఎంపి మల్లు రవి, తోటకూర వజ్రేశ్‌యాదవ్, సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి,డిసిసి అధ్యక్షులు నందికంటి శ్రీధర్, తూంకుంట, శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల,మున్సిపాల్టీల కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి, బి.నర్సింలుయాదవ్, వై.శంకర్‌గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు ఎస్.మదుసూదన్‌రెడ్డి, ఆర్.పూజభరత్‌సింగ్, మాజీ జడ్పీటిసిలు పి.బాలేశ్, శ్రీనివాస్ యాదవ్, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఆయా మండలాల్లో, మున్సిపాల్టీలో ఘనంగ రేవంత్‌రెడ్డికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగ స్వాగతం పలికారు.

# రాజగోపాల్ రెడ్డి

≫తెలంగాణలో తాజా పరిస్థితుల చర్చించడం, తాజాగా ఈటల, రాజగోపాలరెడ్డి, ఢిల్లీకి పిలవడం చర్చనీయాశం అయింది. మరోవైపు వీరిద్దరు ఇతర పార్టీలకు వెళ్తున్నారని పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఢిల్లీ పెద్దలు పిలిపించుకుని బుజ్జగించే పనిలో ఉన్నారు. పార్టీలో నేతల మధ్య నెలకొన్న ఆదిపత్యపోరుకు చెక్‌పెట్టాలని అధిష్టానం నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది.

## వారం - వర్జ్యం

24-6-2023 శనివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
ఆషాఢ మాసం, శుక్ల పక్షం, కార్తె ఆరుద్ర
షష్ఠి సా.06-32; పుబ్బ పూర్తి
వర్జ్యం మ.01-36 ల 03-21
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** ప్రశాంతత కరువవుతుంది. ఆర్థికంగా అంతంత మాత్రంగా ఉంటుంది.

**వృషభం:** విలువైన వస్తువులు కొనుగోలు. కుటుంబ సమస్యలు తీరుతాయి.

**మిథునం:** కుటుంబంలో మనస్పర్థలకు అవకాశం. ఆరోగ్య సలహాలు పాటించండి.

**కర్కాటకం:** వ్యాపారులకు శ్రమ అధికం. వివాదాలకు దూరంగా వుంటే మంచిది.

**సింహం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. ఆర్థికంగా బాగుంటుంది.

**కన్య:** చోర భయం పొంచి వుంది. తొందరపాటు నిర్ణయాలు తీసుకోకండి.

**తుల:** స్త్రీలకు ఆరోగ్య సమస్యలు. కుటుంబంలో మనస్పర్థలకు ఆస్కారం.

**వృశ్చికం:** ప్రశాంతత కరువవుతుంది. ప్రతికూలతలున్నా పనులు పూర్తి.

**ధనుస్సు:** వృథా సంచారం చేస్తారు. అదనపు ఆదాయానికై అన్వేషిస్తారు.

**మకరం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. వ్యాపారులకు రుణాలు మంజూరు.

**కుంభం:** ఉన్నతాధికారం లభిస్తుంది. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**మీనం:** అన్ని వ్యవహారాల్లో మీదే విజయం. సామాన్య ధన లాభం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# వెస్టిండీస్ టి20, వన్డేలకు భారత్ జట్లు

## ● ఛతేశ్వర్‌పుజారా ఔట్, వన్డేల్లో సంజూ ఇన్



**న్యూఢిల్లీ, జూన్ 23 :** వచ్చేనెల 12వ తేదీనుంచి వెస్టిండీస్‌తో జరిగే టెస్టు, వన్డే సిరీస్‌లకు రెండు వేరువేరు భారత జట్లను బిసిసిఐ ప్రకటించింది. టెస్టులు వన్డేలకు రోహిత్ మాత్రమే సారథ్యం వహిస్తున్నాడు. అలాగే సీనియర్ బ్యాటర్ ఛతేశ్వర్‌పుజారాపై వేటువేసారు. ఐపిఎల్‌లో చెలరేగిన యశస్విజైస్వాల్, రుతురాజ్ గైక్వాడ్‌లను తొలిసారి టెస్టుజట్టులోకి తీసుకుంది. వీరిద్దరితో సుమారు రెండేళ్లనుంచి టీమిండియా జట్టుకు దూరంగా ఉన్న పేసర్‌నవ్‌దీప్ షైనీని టెస్టుసిరీస్‌కోసం ఎంపికచేసారు. రుతురాజ్‌కు టెస్టు, వన్డేల్లోను చోటుకల్పించారు. వికెట్‌కీపర్ బ్యాటర్ సంజూశాంసన్ చాలా రోజుల తర్వాత వన్డేజట్టులోకనిపిస్తున్నాడు. సీనియర్‌పేసర్ మహ్మద్‌షమీకి విశ్రాంతి ఇచ్చారు. వన్డే వరల్డ్ కప్ జరగనున్న క్రమంలో వెస్టిండీస్ టూర్‌కోసం పూర్తిస్థాయి జట్టును బిసిసిఐ ప్రకటించింది. యువ ఆటగాళ్లను సైతం ఎంపికచేసింది. విండీస్‌పర్యటనలో భారత్ టెస్టులు వన్డేలు టి20లు ఆడనుండగా బిసిసిఐ టెస్టులు, వన్డేలకు మాత్రమే జట్లను ప్రకటించింది. టి20లకు ఇంకా జట్టునుప్రకటించాల్సి ఉంది. టి20 పూర్తిస్థాయి కెప్టెన్సీని రోహిత్‌ఖుంచి హార్దిక్ పాండ్యాకు ఇస్తుందని ప్రచారం జరిగింది. అయితే బిసిసిఐ రోహిత్‌వైపే మొగ్గుచూపించింది. వచ్చేనెల 12నుంచి 16వరకూ తొలిటెస్టు 20 నుంచి 24వరకూ రెండో టెస్టు జరుగుతాయి. 27తొలి వన్డే, 29 రెండో వన్డే ఆగస్టు ఒకటిన మూడో వన్డే జరుగుతాయి. ఇక మూడున తొలి టి20, ఆరున రెండో టి20, ఎనిమిదన మూడో టి20, 12న నాలుగో టి20, 13న ఐదో టి20లు ఉంటాయని ప్రకటించింది. విండీస్‌తో టెస్టులకు రోహిత్‌ఖశర్మ, విరాట్‌కోహ్లీ, శుభ్‌మన్‌గిల్, రుతురాజ్ గైక్వాడ్, యశస్విజైస్వాల్, అజింక్యరహానె, కెఎస్‌భరత్, ఇషాన్‌కిషన్, ఆర్‌అశ్విన్, ఆర్ జడేజా, శార్దూల్‌ఠాకూర్, అక్షర్‌పటేల్, మహ్మద్‌సిరాజ్, ముఖేష్‌కుమార్, జయదేవ్ ఉనద్కత్, నవదీప్‌సైనీలు ఉంటారు. ఇక వన్డేజట్టులో టెస్టుజట్టులో కొంతమంది మార్పులున్నాయి. సంజూశాంసన్, సూర్యకుమార్‌యాదవ్, యుజ్వేంద్ర చాహల్, కుల్దీప్ యాదవ్, మహ్మద్‌సిరాజ్, ఉమ్రాన్‌లిక్‌లు అదనంగా ఉంటారని బిసిసిఐ ప్రకటించింది.

## 'రైతుబంధు' తొలుత సన్న, చిన్నకారు రైతులకే

**హైదరాబాద్, జూన్ 23, ప్రభాతవార్త:** వానాకాలం సాగు పెట్టుబడి నిమిత్తం ఈ నెల 26వ తేదీన ప్రారంభించనున్న రైతు బంధు పథకం సాయాన్ని తొలి రోజు సన్న, చిన్నకారు రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నారు. ఈ మేరకు వ్యవసాయ శాఖ ఏర్పాట్లు చేస్తోంది. తదుపరి రోజు నుండి విస్తీర్ణాల వారీగా రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా రైతు బంధు సాయాన్ని జమ చేయనుంది. ఏటా రైతులకు వానాకలం పంటకు ఎకరానికి 5 వేల రూపాయలు, యాసంగి సాగుకు మరో 5 వేల రూపాయల చొప్పున సాయం అందిస్తోంది. గత యాసంగితో పోలిస్తే అదనంగా మరికొంత మంది రైతులతో పాటు, పోడు భూముల పట్టాదారులకు కూడా రైతు బంధు పథకాన్ని ఈ సీజన్ నుంచే వర్తింప చేయాలని ప్రభుత్వం ఆదేశించింది.

## 25న మినీవేగాస్ ఫ్యూజన్ ఫ్లీ మార్కెట్

**హైదరాబాద్, జూన్ 23, ప్రభాతవార్త:** విశ్వనగరంలోని షాపింగ్ ప్రియులకు మినీ వేగాస్ ఫ్యూజన్ ఫ్లీ మార్కెట్‌ను అందుబాటులోకి తీసుకువస్తోంది. ఈ నెల 25న ఎన్ కన్వెన్షన్‌లో ఉదయం 10 నుండి రాత్రి 11 గంటల వరకూ నిర్వహిస్తున్నట్లు సంస్థ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. ముంబై నిపుణుల లెడ్ టార్న్ షో ఇందులో ప్రత్యేక ఆకర్షణ కాగా, దీనికి తోడు థజరీ, శ్వని, ధున్ బ్యాండ్ స్వర నిపుణుల లయ తాళాలు సంగీత ప్రియులను ఓలలాడిస్తాయని వెల్లడించింది. ఈ ఫ్లీ మార్కెట్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 100 కు పైగా స్టాల్స్‌లో తమకు నచ్చిన వాటిని కొనుగోలు చేయవచ్చని పేర్కొంది. కళ్లకు ఇంపైన జ్యూయలరీ నుండి వెరైటీ డిషెస్ ని ఆస్వాదించవచ్చని తెలియచేసింది. ఇందులో క్రాఫ్ట్స్, మిక్సాలజీ, స్పిన్ ఆర్ట్ వంటి 10 వర్క్‌షాపులు కూడా ఉన్నాయని వెల్లడించింది.

## డ్రగ్స్ కేసులో పట్టుబడిన టాలీవుడ్ నిర్మాత ఎస్‌కెపి చౌదరి జైలుకు తరలింపు



ఎస్‌కెపి చౌదరి (ఫైల్)

**హైదరాబాద్, జూన్ 23, ప్రభాతవార్త:** మాదకద్రవ్యాల కేసులో అరెస్టయిన టాలీవుడ్ నిర్మాత సుంకర కృష్ణప్రసాద్ చౌదరి అలియాస్ ఎస్‌కెపి చౌదరి పోలీసు రోజుల క స్టడీ పూర్తవడంతో అతన్ని శుక్రవారం సాయంత్రం తిరిగి చర్లపల్లి జైలుకు తరలించారు. ఈ నెల 14వ తేదీన ఎస్‌కెపి చౌదరి నగర శివార్లలోని కిస్మత్‌పూర్‌లో 82.750 గ్రా ముల కొకైన్‌తో కారులో వస్తుండగా పట్టుబడడం తెలిసిందే. ఇతని వద్ద రెండు లక్షల రూపాయలకు పైగా నగదు, నాలుగు సెల్‌ఫోన్లను సైతం జప్తు చేయడం విదిత మే. ఇతని వాట్సాప్ చాటింగ్, టెలిఫోన్ కాల్స్‌లో అనేక మంది సినీ ప్రముఖుల పేర్లు వుండడంతో మరింత విచారించేందుకు పోలీసులు బుధవారం నాడు కస్టడీలోకి తీ సుకుని మూడు రోజుల పాటు విచారించారు. ఈ సందర్భంగా ఎస్‌కెపి చౌదరిని వాట్సాప్ చాటింగ్‌తో పాటు మొబైల్ కాల్ డేటాలో వున్న వారి గురించి వివ రించారని సమాచారం. నైజీరియాకు చెందిన గ్యాబ్రియల్ నుంచి ఇతను మాదక ద్రవ్యాలను కొన్నట్లు పోలీసులు తేల్చారు. ఇదే సమయంలో టాలీవుడ్ ప్రముఖులకు మాదకద్రవ్యాల విక్రయాలలో సహాయకుడుగా వున్న చింతా రాకేష్ గురించి కూడా ఆరా తీశారని సమాచారం. పోలీసు కస్టడీ ముగిసిన తరువాత ఎస్‌కెపి చౌదరిని మొదట ఆసుపత్రికి తరలించి, అక్కడ వైద్య పరీక్షలు నిర్వహించి అనంతరం చర్లపల్లి జైలుకు తరలించారు.

## 'మా'లో బాలీవుడ్‌కూ సభ్యత్వం

**హైదరాబాద్, జూన్ 23, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల చిత్ర పరిశ్రమకు చెందిన మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (మా)లో ఇక బోంబే కేంద్రంగా కలిగిన ఇండియన్ హిందీ ఫిల్మ్ ఇండస్ట్రీ (బాలీవుడ్) నటులు కూడా సభ్యత్వం తీసుకోవచ్చు. ఈ మేరకు దీనికి సంబంధించి బాలీవుడ్ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ మధ్య ఒక అవగాహనా ఒప్పందం కుదిరింది. అసోసియేషన్ అధ్యక్షుడు, కోశాధికారి మంచు విష్ణువర్ధన్, శివబాలాజీ ముంబై వెళ్లి బాలీవుడ్ ఆర్టిస్ట్స్ అసోసియేషన్‌ను కలిసి వారితో ఒప్పందాలు చేసుకుని, వాటి అమలుకు శ్రీకారం చుట్టారు. ఇప్పటి వరకూ మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ కేవలం తెలుగు నటీనటులకు మాత్రమే పరిమితం అయింది. అంతేకాకుండా అసోసియేషన్‌లో సభ్యత్వం ద్వారా వచ్చే ప్రయోజనాలు కూడా తెలుగు నటీనటులకు మాత్రమే లభించేది. అయితే తాజాగా మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ సభ్యత్వంపై అసోసియేషన్ అధ్యక్షుడు మంచు విష్ణువర్ధన్ కీలక నిర్ణయం తీసుకున్నారు.

### బాలీవుడ్ ఆర్టిస్ట్స్ అసోసియేషన్‌తో ఒప్పందం

ఈ ఒప్పందం ప్రకారం ఇకపై తెలుగు చిత్రాలలో నటించే బాలీవుడ్ నటీనటులకు కూడా అసోసియేషన్‌లో సభ్యత్వం కల్పించడమే కాకుండా, అసోసియేషన్ ప్రయోజనాలు, పథకాలు కూడా అందేలా సరికొత్త ఒప్పందం కుదుర్చుకున్నారు.

**ఇండియా సినీ ఇండస్ట్రీ ఒకే కుటుంబం: మా అధ్యక్షుడు విష్ణువర్ధన్**

ఈ సందర్భంగా విష్ణువర్ధన్ శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ ఈ ఒప్పందం ఒక్క బాలీవుడ్‌కే కాకుండా మిగిలిన ఫిల్మ్ ఇండస్ట్రీలతో కూడా ఒప్పందాలు చేసుకోవడం జరుగుతుందని వెల్లడించారు.

తద్వారా ఇక ఇండియన్ సినిమా ఇండస్ట్రీ అనేది ఒక కుటుంబంలా ఉండాలనేదే తమ కోరిక అని పేర్కొన్నారు. మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్, బాలీవుడ్ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ల మధ్య ఒక ఒప్పందం కుదరిందన్నారు. ఈ ఒప్పందం ప్రకారం తెలుగు చలన చిత్రాలలో పనిచేసే బాలీవుడ్ కళాకారులకు కూడా మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్‌లో సభ్యత్వం అందుతుందని చెప్పారు.

అలాగే తెలుగు నటీనటులు బాలీవుడ్ చిత్రాలలో నటిస్తే వారికి కూడా బాలీవుడ్ ఆర్టిస్ట్స్ అసోసియేషన్‌లో సభ్యత్వం తీసుకోవచ్చని తెలిపారు. ఏదైనా ఇబ్బందులు తలెత్తినప్పుడు వాళ్లకు తమ అసోసియేషన్ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. అలాగే వారికి తమ అసోసియేషన్ ద్వారా అందించే వైద్య సదుపాయాలు కూడా వర్తిస్తాయన్నారు.

## ఈ ముగ్గురికీ ఢిల్లీ కేపిటల్స్ గుడ్‌బై!



**న్యూఢిల్లీ, జూన్ 23 :** ఐపిఎల్ సీజన్‌లో ఢిల్లీకేపిటల్స్ దారుణంగా విఫలం అయింది పరాజయాల పరంపర కొనసాగించిన ఢిల్లీ కేపిటల్స్ పాయింట్స్ టేబుల్‌లో తొమ్మిదోస్థానంలో నిలిచి ఇజ్జత్ నిలుపుకుంది. జట్టునిండా స్టార్లు ఉన్నా విజయాలు సాధించలేదు. సీజన్‌ప్రారంభానికిముందే జట్టుకెప్టెన్ రిషబ్‌పంత్ రోడ్డుప్రమాదానికి గురయి జట్టుకు షాక్ తగిలింది. డేవిడ్‌వార్నర్‌కు కెప్టెన్సీ ఇచ్చినా కాంబినేషన్ సెట్‌కాలేదు. పృథ్వీషా ఘోరంగా విఫలం అయ్యాడు. లీగ్‌ఫస్టాఫ్‌లో ఒక్కటి మాత్రమే గెలిచిన ఢిల్లీ సెకండాఫ్‌లో మరో నాలుగు విజయాలు అందుకుని గౌరవంగా నిష్క్రమించింది. దీనిపై ఢిల్లీమేనేజ్‌మెంట్‌ప్రక్షాళనకు దిగింది. హెడ్‌కోచ్ రికీపాంటింగ్‌తోపాటు టీమ్ మొత్తంప్రక్షాళన చేయాలనిచూస్తోంది. ఈ ఏడాది డిసెంబరులో వచ్చే ఐపిఎల్ మినీ వేలం జరిగేలోపు ఈ చర్యలు ముగించాలనిచూస్తోంది. పృథ్వీషాతోపాటు మనీశ్‌పాండే, ఇషాంత్‌శర్మలపై వేటు వేసేందుకు ఢిల్లీ మేనేజ్‌మెంట్ సిద్ధం అవుతోంది. ఐపిఎల్ చరిత్రలో తొలిసెంచరీసాధించిన రికార్డు పొందిన మనీశ్‌పాండే ఐదేళ్లుగా విఫలం అవుతున్నాడు. చెత్త ఆటతో విమర్శలు ఎదుర్కొంటున్నాడు. పది మ్యాచ్‌ల్లో ఒక అర్ధసెంచరీతో 160 పరుగులేచేసాడు. ఢిల్లీ తరపున ఇషాంత్‌శర్మ మంచి బౌలింగ్‌చేసాడు. 8మ్యాచ్‌ల్లో పది వికెట్లుతీసాడు. వయసు ఫిట్‌నెస్ దృష్ట్యా ఇషాంత్‌ను పక్కనపెట్టే యోచనలో మేనేజ్‌మెంట్ ఉంది. ఇక పృథ్వీషా పరంగచాఊస్తే పేలవమైన ఆటతో జట్టులో చోటు కోల్పోయిన షా మొత్తం 8 మ్యాచ్‌లే ఆడి ఒక అర్ధసెంచరీతో 106 పరుగులేచేసాడు. షా చెత్త ఆటవల్ల మిచెల్‌మార్ష్ సైతం ఆరంభ మ్యాచ్‌ల్లో దారుణంగా విఫలం అయ్యాడు.

## నిశిత పరిజ్ఞానం.. లోతైన అవగాహన ఉంటేనే రాణిస్తాం

### గాంధీభవన్‌లో టిపిసిసి అధికార ప్రతినిధులు సమావేశం

**హైదరాబాద్, జూన్ 23, ప్రభాతవార్త:** నిశిత పరిజ్ఞానం, లోతైన అవగాహన ఉంటేనే రాణిస్తామని టిపిసిసి అధికార ప్రతినిధుల సమావేశంలో నేతలు అన్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో అధికార ప్రతినిధులు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఏఐసిసి కార్యదర్శి మన్సుర్ అలీఖాన్, ఏఐసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్, ఏఐసిసి కార్యదర్శి సంపత్‌కుమార్, టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి, మీడియా ఇంచార్జ్ చామల కిరణ్‌కుమార్‌రెడ్డిలు పాల్గొన్నారు. ప్రతిరోజు గాంధీభవన్‌లో అధికార ప్రతినిధులు హాజరయ్యేలా పని విభజన చేయాలన్నారు. జిల్లాల వారీగా అధికార ప్రతినిధులకు బాధ్యతలు అప్పగించనున్నట్లు తెలిపారు. రోజువారీ అంశాలపై అధికార ప్రతినిధులు తక్షణమే స్పందించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

## కొత్త పెన్షన్‌లో మార్పులు లేవు

### ● చర్చల దశలోనే ప్రస్తుత విధానం ● స్పష్టం చేసిన కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ

**హైదరాబాద్, జూన్ 23, ప్రభాతవార్త:** కొత్త పెన్షన్ విధానంలో ప్రస్తుతానికి ఎటువంటి మార్పులు లేవని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఇప్పుడు ప్రభుత్వ ఉద్యోగులకు అమలు చేస్తున్న పెన్షన్ విధానంలో మార్పులు తీసుకురావాలా వద్దా, ఒక వేళ తెస్తే ఎటువంటి చర్యలు తీసుకోవాలి తదితర అంశాలపై ఇంకా చర్చలు జరుగుతూనే ఉన్నాయని వెల్లడించింది. ఈ మేరకు ఆర్థిక మంత్రిత్వ శాఖ ఒక నవెల్లడించిన వివరాల ప్రకారం ప్రస్తుతం అమలు చేస్తున్న పెన్షన్ విధానానికి బదులుగా ఉద్యోగుల చివరి జీతంలో 40 నుండి 45 శాతాన్ని పింఛన్‌గా ఉద్యోగులకు ఇచ్చేందుకు కేంద్రం ప్రతిపాదనలు చేస్తున్నట్లు జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవాలు లేవని తేల్చిచెప్పింది. గత లోక్‌సభ సమావేశాల్లోనే కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శి నేతృత్వంలో పెన్షన విధానం విషయమై ఒక కమిటీని వేయడం జరిగిందని తెలిపింది.

నేషనల్ పెన్షన్ సిష్టం (ఎన్‌పీఎస్) విషయంలో చర్చలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయని వివరించింది. ఈ దశలో దీనిపై ఇంకా ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని చెప్పింది. ఈ కమిటీ వాటాదారులతో సంప్రదింపులు చేస్తోందని పేర్కొంది. కాగా ప్రభుత్వ ఉద్యోగులు తాము చివరగా తీసుకున్న వేతనంలో 50 శాతాన్ని పెన్షన్‌గా పొందుతారు. ఈ పాత పెన్షన్ విధానాన్ని 2003 డిసెంబరు నెలలో కేంద్రం నిలిపివేసింది. తదుపరి 2004 ఏప్రిల్ 1 నుండి కొత్త పెన్షన్ విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చింది.

## ఆలయ నిర్మాణాలకు రూ.120 కోట్లు

**తిరుమల,జూన్ 23ప్రభాతవార్తప్రతినిధి:** సనాతన హిందూ ధర్మప్రచారంలో భాగంగా నూతన ఆలయాల నిర్మాణం, పాడుబడిన ఆలయాల పునరుద్ధరణ కోసం ఏర్పాటుచేసిన "శ్రీవాణిట్రస్ట్"విరాళాలు, డిపాజిట్లు, వ్యయంచేసిన నిధులవివరాలపై సమగ్రంగా శ్వేతపత్రం విడుదల చేశారు. 2019వ సంవత్సరం నుంచి గత మేనెలా ఖరు వరకు శ్రీవాణి ట్రస్ట్‌కు 861 కోట్ల రూపాయలు విరాళాల రూపంలో రాగా, ఇందులో 603కోట్లు రూపాయలు బ్యాంకుల్లో డిపాజిట్లు రూపంలో ఉన్నాయి. డిపాజిట్లపై 36కోట్ల రూపాయలు వడ్డీ లభిం చగా ఇందులో దేశవ్యాప్తంగా ఆల యాల నిర్మాణానికి 120కోట్ల రూపాయలు వ్యయం చేశారు. శ్రీవాణిట్రస్ట్ విరాళాలపై, నిధుల వ్యయంపై రూపొందించిన శ్వేత పత్రాన్ని శుక్రవారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి మీడియాకు విడుదలచేశారు. తిరుమల తిరుపతి దేవస్థానమ్ ధర్మకర్తలమండలి తీర్మానం 388 ప్రకారం దేశవ్యాప్తంగా ఎస్‌సి, బిసి, గిరిజన,మత్స్యకారుల నివాసముంటున్న ప్రాంతాల్లో నూతన ఆలయాలు నిర్మించడం, పురాతన దేవాలయాల పునరుద్ధరణ, చిన్నఆల యాల (భజన మందిరాలు)నిర్మాణానికి తోడ్పాటు అందించే ప్రధాన లక్ష్యంతో శ్రీవాణికి 10వేల రూపాయలు విరాళమిచ్చిన దాతలకు ఒకసారి విఐపి బ్రేక్ దర్శనం కల్పించాలని, 500 రూపాయలు దర్శన టిక్కెట్ వసూలు చేయా లని నిర్ణ యించిందన్నారు. 2019వ సంవత్సరం నుండి ట్రస్ట్ కార్యాచరణ ప్రారం భమైందన్నారు. ఈ ఏడాది మే నెల 31వరకు ఆన్‌లైన్,ఆఫ్‌లైన్‌లో భక్తులు 861కోట్లు రూపాయలుపఐగా విరాళాలు అందించారు. శ్రీవాణి ట్రస్ట్‌ద్వారా 8.25లక్షలమంది భక్తులు శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించు కున్నారు. 176 పురాతన ఆలయాల పునరుద్ధరణకు 93కోట్లు రూపాయలు మంజూరు చేశామన్నారు. వెనుకబడిన ప్రాంతాల్లో ఒక్కొక్కటి 10 లక్షల రూపాయలతో 2,273 ఆలయాల నిర్మాణానికి ఆమో దం తెలిపామన్నారు. వీటిలో 1,953 ఆలయాలను రాష్ట్ర దేవాదా యశాఖ, 320 ఆల యాలను సమరసత సేవా ఫౌండేషన్ నిర్మిస్తున్నాయని వివరించారు.

### రూ.861కోట్ల విరాళాలు, రూ.603కోట్లు బ్యాంకుల్లో డిపాజిట్లు



శ్రీవాణి ట్రస్ట్ విరాళాలపై శ్వేతపత్రం

తిరుమలలో టిటిడి ఛైర్మన్ సుబ్బారెడ్డి, ఇఒ ధర్మారెడ్డి

**పూర్తి పారదర్శకంగా శ్రీవాణిట్రస్ట్ నిర్వహణ:** హిందూ ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవ స్థానం పరిపాలన పూర్తి పార దర్శకంగా నడుస్తోందని, శ్రీవాణిట్రస్ట్‌ను కూడా పారదర్శకంగా నిర్వహిస్తున్నామనడానికి తార్కాణమో శ్వేతపత్రం విడుదల చేయడం జరిగిందని టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి స్పష్టం చేశారు. శ్రీవాణి నిధుల వినియోగంపై సందేహాలను నివృత్తి చేసేం దుకు తాము సిద్ధంగా ఉన్నామని, నిధులు దుర్వినియోగం అవుతున్నాయని కొందరు స్వార్థప్రయోజనాల కోసం చేస్తున్న నిరాధర ఆరోపణలపై నమ్మ వద్దని భక్తులకు విజ్ఞప్తి చేశారు. ఆలయాల నిర్మాణానికి ,దళారీ వ్యవ స్థను అరికట్టేందుకు శ్రీవాణిట్రస్ట్‌లో దర్శన విధానాన్ని ప్రారంభిం చామన్నారు. 70మంది దళారులను అరెస్టుచేసి, దళారులపై 214 కేసులు నమోదు చేశామన్నారు. శ్రీవాణి ట్రస్ట్‌కు భక్తులుఇచ్చిన విరాళాలకు రెండు రశీదులు ఇస్తున్నామని వివరించారు. ఆంధ్రప్రదేశ్,తెలంగాణా, తమిళనాడు,పాండిచ్చేరి రాష్ట్రాలలో 139కోట్ల రూపాయలతో పురా తన ఆలయాల పున:నిర్మాణం చేశామని తెలిపారు. 2,273ఆలయాలు, గోశాలలు, భజనమందిరాలు నిర్మాణానికి 227కోట్లు కేటాయించామని చెప్పారు. రాజకీయ ఆరోపణలు తప్ప ఒక్క దాతకూడా విరా ళాలపై ఆరోపణలు చేయలేదన్నారు. భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా ఆరోపణలుచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శ్రీవాణి ట్రస్ట్ నిధుల వ్యవహారంపై కొందరు పీఠాధిపతులు, విహెచ్‌పి నేతలు తనను కలిసినపుడు అన్ని పత్రాలు, బ్యాంకు ఖాతాలు, బ్యాలెన్స్ మొత్తం వివరాలు చూపినట్లు తెలిపారు.

## ఘాటెక్కిన పచ్చిమిర్చి కిలో రూ.120

**హైదరాబాద్, జూన్ 23, ప్రభాతవార్త:** తెలంగాణలో పచ్చిమిర్చి ఘాటెక్కింది. ఇప్పటికే మండుతున్న కూరగాల ధరలకు తోడు ఇప్పుడు పచ్చిమిర్చి ధరలు కూడా మరింత పెరగడంతో వినియోగదారులు బెంబేలెత్తుతున్నారు. బహిరంగ మార్కెట్‌లో నాణ్యతను బట్టి కిలో పచ్చిమిర్చి 120 రూపాయలు పలుకుతోంది. రైతు బజార్లలో మాత్రం 104 రూపాయలు ధరగా నిర్ణయించి విక్రయిస్తున్నారు. వేసవి కాలం కావడంతో పాటు, రైతులు ఈ ఏడాది పచ్చిమిర్చి సాగును తగ్గించడంతో దిగుబడి తగ్గింది. దీనికి తగినట్లుగా డిమాండ్ పెరుగుతుండటంతో అందుకు అనుగుణంగా సరఫరా లేక రోజు రోజుకూ వీటి ధరలు పెరుగుతున్నాయని మార్కెట్ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోని కడప, బద్వేలు, మైదుకూరు తదితర దూర ప్రాంతాల నుండి పచ్చిమిర్చి దిగుమతి అవుతోంది. వాటి రవాణా చార్జీలను కూడా ప్రజలపై వేస్తూ పచ్చిమిర్చి ధరలను భారీగా పెంచి విక్రయిస్తున్నారు. మరోపక్క ఖమ్మం తదితర ప్రాంతాల్లో మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో సమీకృత రైతు బజార్లలో బోర్డు ధరల కంటే అధిక ధరలకు అమ్ముతున్నారని విమర్శలు ఉన్నాయి. అంతేకాకుండా ప్రైవేటు మార్కెట్లు, వీధి వ్యాపారుల వద్ద అయితే అసలు నియంత్రణే లేదని వినియోగదారులు మండిపడుతున్నారు.

## ఎల్ఐసీ కొత్త పాలసీ ధనవృద్ధి

**హైదరాబాద్, జూన్ 23, ప్రభాతవార్త:** ఎల్ఐసీ ధనవృద్ధి పేరిట కొత్త ప్లాన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. శుక్రవారం నాటు ప్రారంభించిన ఈ పాలసీ సెప్టెంబరు 30వ తేదీ వరకూ మాత్రమే అందుబాటులో ఉంటుందని ఒక ప్రకటనలో తెలిపింది. ఇది నాన్ లింక్డ్, నాన్ పార్టిసిపేటింగ్, వ్యక్తిగత, పొదుపుతో కూడిన సింగిల్ ప్రీమియంతో పాలసీ. ఈ పాలసీ కాల వ్యవధిలో పాలసీదారు మరణిస్తే కుటుంబ సభ్యులకు ఆర్థి సాయం అందించడంతో పాటు, మెచ్యూరిటీ సమయంలో గ్యారెంటీ మొత్తం లభిస్తుంది. ఈ ప్లాన్ 10, 15, 18 ఏళ్ల కాలవ్యవధి కలిగి ఉంది. కనీస వయసు అనేది టర్మ్ ఆధారంగా 90 రోజుల



నుండి 8 ఏళ్లు ఉంటుంది. అలాగే టర్మ్, ఆప్షన్ ఆధారంగా గరిష్ట వయసు 32 నుండి 60 ఏళ్ల వరకూ నిర్ధారించారు. కనీస హామీ మొత్తాన్ని 1.25 లక్షల రూపాయలుగా ఎల్ఐసీ నిర్ణయించింది. తొలి ఆప్షన్‌లో ప్రతీ వెయ్యి రూపాయలకు ఎంచుకున్న టర్మ్ ఆధ్వారంగా ఏడాదికి 60 నుండి 75 రూపాయల వరకూ గ్యారెంటీడ్ అడిషన్ లభిస్తుంది. ఆప్షన్ 2లో అయితే ఈ మొత్తం టర్మ్‌ను బట్టి 25 నుండి 40 రూపాయల మధ్య లో ఉంటుంది. మెచ్యూరిటీ, డెత్ సమయంలో ఐదేళ్ల కాలానికి విడతల వారీగా సెటిల్‌మెంట్ మొత్తాన్ని తీసుకునే వెసులుబాటు ఉంది. ఈ ప్లాన్‌పై రుణ సదుపాయం కూడా లభిస్తుంది.

## నర్సంపేటలో డిగ్రీ విద్యార్థి ఆత్మహత్య

### ఇన్విజిలేటర్ కొట్టాడని విద్యార్థి బంధువుల ఆరోపణ

**నర్సంపేట, జూన్ 23, ప్రభాతవార్త:** డిగ్రీ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న ఘటన నర్సంపేటలో చర్చనీయాంశమైంది. విద్యార్థి బంధువులు తెలిపిన వివరాల



ఆందోళన చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

ప్రకారం.. ఖానాపురం మండలం రాగంపేట గ్రామానికి చెందిన భూక్యా సాయికుమార్ నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ రెండోవ సంవత్సరం చదువుతున్నాడు. అతడు పట్టణంలోని బాలాజీ మహిళా డిగ్రీ కళాశాలలో ఎగ్జామ్స్ సెంటర్‌లో సెమిస్టర్ పరీక్షలకు హాజరవుతున్నాడు. ఈ క్రమంలో శుక్రవారం విద్యార్థి పరీక్ష రాస్తుండగా మాస్ కాపీయింగ్ చేస్తున్నాడన్న కారణంతో ఇన్విజిలేటర్ కొట్టాడని దీంతో మనస్తాపం చెందిన విద్యార్థి వరంగల్ చేరుకొని అక్కడ ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. సాయికుమార్ మృత దేహంతో కళాశాల వద్ద ఆందోళన నిర్వహించారు.

**డిగ్రీ విద్యార్థికి న్యాయం చేయాలి: విద్యార్థి సంఘాల డిమాండ్**

మృతిచెందిన విద్యార్థి సాయికుమార్ కుటుంబానికి న్యాయం చేయాలంటూ ఎబిఎస్‌ఎఫ్, ఏఎస్‌ఎఫ్ఐ, పిడిఎస్‌యు, ఏఐఎస్ఎఫ్ఐ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. విద్యార్థి మృతిపై సమగ్ర విచారణ జరిపించి మృతికి కారకులైన డిపార్టు మెంటల్ ఆఫీసర్, ఇన్విజిలేటర్ యాజమాన్యంపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. మృతుని కుటుంబానికి రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియాతో పాటు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలన్నారు. విద్యార్థిని బలిదీసుకున్న ఇన్విజిలేటర్‌కు యాజమాన్యం వంత పలకడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంల నాయకులు బొట్ల నరేష్, దిడ్డి పార్థసారథి, గుర్రం అజయ్, మొగిళిచర్ల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## పాట్నాలో జరిగింది ఫొటో సెషనే!

### 300 సీట్లతో ఎన్‌డిఎ మళ్లీ గెలుపు తథ్యం

### జమ్ముకాశ్మీర్‌లో హోంమంత్రి అమిత్‌షా

**శ్రీనగర్, జూన్ 23:** జమ్ముకాశ్మీర్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఎన్నికల ప్రచారానికి శ్రీకారంచుట్టినట్లు కనిపిస్తోంది. అంతేకాకుండా విపక్షాల ఐక్యకూటమిపై ఘాటైన వ్యాఖ్యలుచేసారు. అమిత్‌షా బహిరంగసభలో మాట్లాడుతూ ప్రస్తుతం పాట్నాలో ఫోటో సెషన్ నడుస్తోందని, విపక్షాల్లో ఐక్యత అసాధ్యమని చెపుతూ వచ్చే ఎన్నికల్లో 300 సీట్లకుపైగా మళ్లీ ఎన్‌డిఎ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ప్రధానిగా మళ్లీ మోడీయే కొనసాగుతారని స్పష్టంచేసారు. జమ్ములో ఏర్పాటుచేసిన బహిరంగసభలో అమిత్‌షా మాట్లాడుతూ ఎన్నికలపార్టీలు ఈసమావేశానికి హాజరయ్యాయన్నది ముఖ్యం కాదని, ఆపార్టీలు ఎప్పటికీ ఐక్యం కాలేవని స్పష్టంచేసారు. పాట్నాలో నాయకులు ఫోటో సెషన్‌లో పాల్గొంటున్నారని, వారందరికీ ఒక్కటే తాను స్పష్టంచేయదలుచుకున్నానని, 300 సీట్లకుపైగా వచ్చే ఎన్నికల్లో గెలుస్తామని ఆయన ప్రకటించారు. జమ్ముపర్యటనలో కేంద్ర హోంమంత్రిని లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, కేంద్ర మంత్రి జితేంద్రసింగ్‌లు జమ్ము ఎయిర్‌పోర్టులో స్వాగతం పలికారు. డాక్టర్ శ్యామప్రసాద్‌ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పించిన అమిత్‌షా బెంగాల్ భారత్‌లోభాగమని చెప్పి ఆదిశగా ఆయన విశేష కృషిచేసారన్నారు. ముఖర్జీ జవహర్‌లాల్ నెహ్రూ కేబినెట్‌లో కేంద్ర మంత్రిగా పనిచేసారు. శ్యామప్రసాద్‌ముఖర్జీ వర్ధంతి సందర్భంగా బిజెపి బలిదాన్ దివస్‌గా పాటిస్తోంది. జమ్ముకాశ్మీర్‌లో 370వ అధికరణాన్ని ఆయన తీవ్రంగా వ్యతిరేకించారన్నారు. ఒకేదేశంలో రెండు విధానాలేమిటని ఆయన తీవ్ర అభ్యంతరం తెలిపారన్నారు. జమ్ముకాశ్మీర్‌లో ప్రతి పౌరునికి ఐదు లక్షల బీమా అందచేస్తామని అన్నారు. వివిధప్రాజెక్టులకు ఆయన శంకుస్థాపనచేసారు.



సిఎఫ్ఎస్ఎల్ కేంద్రానిక ఇసాంబాలో భూమిపూజనిర్వహించారు. లబ్దిదారులకు గోల్డెన్ హెల్త్‌కార్డ్‌లను పంపిణీచేసారు.

# మహిళల ఉమ్మడి శక్తి 'రసోయి'



వీళ్లిద్దరే కాదు.. బిహార్‌లో గడపదాటి కాలు బయటపెట్టని ఎంతోమంది గృహిణులు సంపాదిస్తున్నారు. ఉమ్మడిగా చేరి వాళ్ల కాళ్లమీద వాళ్లు నిలబడటమే కాదు. రూ.55 కోట్ల సామ్రాజ్యాన్ని నిర్మించారు. వాళ్ల కథేంటో తెలుసుకుందాం.

మా ఆయన కిరాణా దుకాణంలో పని చేస్తాడు. నాకేమో వంట తప్ప మరో ప్రపంచం తెలీదు. ముగ్గురు పిల్లలు..పోషణే కష్టం. ఇక చదువులేం చదివిస్తామన్న బెంగ ఉండేది. ఇప్పుడు నా పిల్లలు కాన్వెంట్‌లో చదువుతున్నారు' అని ఆనందంగా చెబుతోంది. రూపాయి కావాలన్నా మా ఆయన ముందు నిల్చోవాల్సిందే. నాకంటూ ఓ గుర్తింపే ఎరుగను. ఎప్పుడైనా బయటికి వెళ్లినా కొందరు ఏం మాట్లాడుతున్నారో అర్థం కాక ముడుచుకుపోయేదాన్ని. అలాంటి నాలో ఆత్మవిశ్వాసం పెరిగింది. ఎవరి ఆధారమూ లేకపోయినా బతకగలనన్న ధైర్యం వచ్చింది. కొంత ఇంగ్లీష్ కూడా నేర్చుకున్నా'నంటోంది దేవి.

**దీ దికి రసోయి...**

2018లో పైలట్ ప్రాజెక్టు కింద బిహార్‌లోని వైశాలీ జిల్లాలో ప్రారంభమైంది. గ్రామీణ ప్రాంత మహిళల అభివృద్ధి కోసమని అక్కడి ప్రభుత్వం 'జీవిక' అనే కార్యక్రమం ద్వారా దీన్ని ఆరంభించింది. కేరళలోని 'కుడుంబశ్రీ కేఫ్' దీనికి ఆదర్శం. ఇదో విమెన్ నెట్‌వర్క్. చిన్న రెస్టారెంట్లు, హోటళ్లు మహిళలే నిర్వహించుకుంటూ ఉపాధి పొందుతున్నారు. వీళ్లను అనుసరించే బిహార్‌లో 'దీదీ కి రసోయి' ప్రారంభమైంది. ప్రపంచ బ్యాంకూ దీనికి సాయమందించింది. ఆసక్తి ఉన్న మహిళలను జీవిక బృందం ఎంపిక చేస్తుంది. వారికి శుభ్రత నుంచి కస్టమర్ సర్వీస్, వంట గది నిర్వహణ, కస్టమర్లతో ప్రవర్తించే తీరు మొదలైన వివిధ అంశాల్లో శిక్షణనిస్తారు. ఆపై పెట్టుబడి దగ్గర్నుంచి, ఎక్కడ ప్రారంభిస్తే లాభాలొస్తాయనేదీ ఆ బృందమే పరిశీలిస్తుంది. సరకులు, కావల్సిన సామగ్రి సహా అందిస్తాయి. అంతేకాదు. ఆరోగ్యం సహా వివిధ ప్రభుత్వ విభాగాలు వీరికి అండగా ఉంటాయి. వీళ్ల చేయాల్సిందల్లా ఆరోగ్యకరమైన ఆహారాన్ని వండి, అందివ్వడం. మొదట ప్రభుత్వ ఆసుపత్రుల్లో మొదలైన ఈ గృహిణుల సేవలు.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు. ఎస్‌బిఐ, ఆర్‌బిఐ ఆఫీసులు, రెసిడెన్షియల్ స్కూళ్లకు విస్తరించాయి. రాష్ట్రవ్యాప్తంగా 97 కిచెన్లు ఏర్పాటు అయ్యాయి. నిర్వహణ అంతా మహిళలదే. హెడ్ కుక్, కౌంటర్ స్టాఫ్. ఇలా హోదాలూ ఉంటాయి. విధులను బట్టి ఒక్కొక్కరికీ నెలకు రూ.8వేల నుంచి 10వేల వరకూ జీతాలొస్తున్నాయి. పోషకాలతో కూడిన ఆహారమే వీళ్ల మెనూలో దొరుకుతుంది. ఏ రోజుకారోజు మహిళలే నిర్ణయించుకొని వంటకాలు సిద్ధం చేస్తారు. ఆసుపత్రుల్లో ఆరోగ్యకరమైన ఆహారం అందివ్వడంతోపాటు మహిళలకు ఉపాధి కల్పించినట్లు అవుతుందన్న ప్రభుత్వ ఆలోచన రెండు వేల మందికి ఉపాధి కల్పిస్తోంది. వీధి కన్నురుగని గృహిణులను తమ కాళ్లమీద తాము నిలబడేలా చేస్తోంది. ఏర్పాటు చేసిన ప్రతిచోటా లాభాల బాట పట్టడమే కాదు. ఆన్‌లైన్ సేవలూ అందిస్తున్నారు. ప్రస్తుతం దీదీ కా రసోయి రూ.55 కోట్ల టర్నోవర్‌నీ అందుకుంటోంది. అందుకే ఇతర ప్రాంతాకీ విస్తరించే ఆలోచనలో ఉంది బిహార్ ప్రభుత్వం. మహిళల ఉమ్మడి శక్తికి ఈ రసోయా చిహ్నంలా ఉంది కదూ ? ❑

# వెనిగర్‌తో శుభ్రం చేయండి..



నేల, వంటగట్టు, స్నానాలగది.. ఇలా ఒక్కోదాన్నీ శుభ్రం చేయడానికి ఒక్కో లిక్విడ్ వాడుతుంటాం. వాటల్లోని రసాయనాలతో ప్రమాదం కదా.. బదులుగా వైట్ వెనిగర్ ప్రయత్నించి చూడండి.

- ఒక వంతు నీళ్లకు, రెండు వంతుల వెనిగర్ కలిపి, స్ప్రే బాటిల్‌లో పోయండి. దాంతో అద్దాలు, కిటికీలను తుడిస్తే దుమ్ము, మరకలు పోవడమే కాదు..మెరుస్తాయి కూడా!
- వంటగట్టు పదే పదే తుడుస్తుంటాం. శుభ్రంగా కనిపించడానికే కాదు.. బ్యాక్టీరియా వగైరా చేరతాయన్న భయమూ దానికి కారణమే. అరగ్లాసు చొప్పున వెనిగర్, నీళ్ల తీసుకుని, దానికి కొన్ని చుక్కల లిక్విడ్ సోప్ కలిపి తుడవండి. మొండి మరకలు పోతాయి. ఇంకా దుర్వాసనలూ, కీటకాల బెడదా ఉండదు.
- రెండు టేబుల్ స్పూన్ల వెనిగర్‌కి చెంచా ఉప్పు కలిపి వాటర్ ట్యాప్‌లకు పట్టించి, రాత్రంతా వదిలేయాలి. ఉదయాన్నే నీటితో కడిగేస్తే సరి. నీటి మరకలు, వాటిపై పేరుకున్న తుప్పు వంటివన్నీ పోతాయి.
- స్నానాలగది గోడంతా సబ్బు మరకలతో నిండి, త్వరగా వదలవు. వైట్ వెనిగర్‌కు బేకింగ్ సోడా కలిపి, స్పాంజ్‌తో రుద్దండి. కొద్ది సేపయ్యాక రుద్ది కడిగితే మరకలు మాయం.
- టాయ్‌లెట్ కద్దిరోజులకే రంగు మారడం గమనిస్తుంటాం కదా! దాని మీ వెనిగర్‌ని నేరుగా పోసి 2,3, గంటల వదిలేయండి. తర్వాత నీటితో రుద్ది కడిగేస్తే సరి. అయితే వెనిగర్ గాఢత పోవడానికి మాత్రం కొంత సమయం పడుతుంది. త్వరగా వదలాలంటే ఏదైనా ఎసెన్షియల్ ఆయిల్‌ని చల్లడం మేలు.
- గచ్చు తుడిచాక నేలమీద ఎండిన నీటి మరకలు కనిపిస్తుంటాయి. అరబకెట్ నీళ్లకి పావుకప్పు వెనిగర్ కలిపి తుడిచి చూడండి. ❑

# అందమైన కుచ్చుల బ్లౌజ్..



ట్రెండింగ్ దుస్తుల్ని ఎంచుకోవడంలో తగ్గేదే లేదంటున్నారు మగువలు. వారి అభిరుచులకు తగ్గట్టుగానే ఎప్పటికప్పుడు కొత్త డిజైన్లు మార్కెట్లోకి వస్తున్నాయి. నిన్నమొన్నటి వరకు బ్లవుజుల్లో డీప్‌నెస్, బోట్‌నెస్‌ల హవా నడిచింది. కానీ ప్రస్తుతం ఈ తీరు మారింది. మగువల మెడల్లో నగలకు చోటులేకుండా రకరకాల డిజైనర్ నెక్‌లు ఆ స్థానాన్ని ఆక్రమిస్తున్నాయి. ఈ హెవీ హై నెక్‌లను వేసుకుని తారలూ మురిసిపోతున్నారు. ఇంకెందుకు ఆలస్యం మీరు ప్రయత్నించేయండి మరి.













**చెలి చిట్కా**

ఇడ్లీలకి మినపప్పు రుబ్బుతున్నప్పుడు పావుకిలో పప్పుకి అరచెంచా మెంతులు వేసి రుబ్బితే ఇడ్లీలు మృదువుగా వస్తాయి.❑

## ఆరోగ్య భాగ్యం

# ల్యుకేమియా-2



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

**వ్యాధి లక్షణాలు :** మొదట్లో సాధారణ లక్షణాలే కన్పిస్తాయి. తరుచు బాక్టీరియల్, వైరస్ ఇన్ఫెక్షన్స్, అంటువ్యాధులు రావడం, తరుచు నోటిపూత, చలి, జ్వరం, అలసట, బలహీనత, కిడ్నీ కాలేయం లేదా స్లీన్ వాపు, గజ్జిల్లో, మెడలోని లింఫ్ గ్రంధుల వాపు, తేలికగా రక్తస్రావం లేదా గాయాలు కావడం, తమ్ములు ముక్కు నుండి రక్త స్రావం, చర్మంపై చిన్న చిన్న ఎరుపు మచ్చలు (పెటికె), రాత్రిళ్ళు అధిక చెమటలు, ఎముకల నొప్పులు, పిల్లలు రక్తహీనతతో పాలిపోయి, వీక్‌గా ఉంటారు. కడుపు నొప్పి, ఆకలి లేకపోవడం, ఛాతీనొప్పి, ఆయాసం, దగ్గు, జలుబు, తలనొప్పి, చూపు తగ్గడం, ఫిట్స్, శరీరం వాపులు, రాషెస్, వాంతులు, చిగుళ్ళ వాపు వంటి వ్యాధి లక్షణాలుంటాయి.

**రిస్క్ :** రేడియేషన్‌కి గురైన పిల్లలు, జెనిటిక్ వ్యాధులున్న వారు, వంశంలో ఎవరికి ఉన్నా, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న, సిగరెట్స్ త్రాగే పేరంట్స్ ఉన్న పిల్లల్లో రిస్క్ ఎక్కువ.

**కాంప్లికేషన్స్ :** గుండె, ఊపిరితిత్తులు, కిడ్నీ వ్యాధులు, ఎమోషనల్ ప్రాబ్లమ్స్, రక్తస్రావాలు, కేన్సర్స్, క్రానిక్ ల్యూకేమియా, కాటరాక్ట్, చెవుడు, ఎముకలు బోలువారడం (ఆస్టియోపోరోసిస్), మాటలు సరిగా రాకపోవడం, ఎదుగుదల లోపాలు, ఇన్ఫెక్షన్స్, ముక్కు తీవ్రంగా రావడం, వంధ్యత్వం, మరణం వంటి అనేక కాంప్లికేషన్స్ ఏర్పడతాయి.

**వ్యాధి నిర్ధారణ:** బోన్‌మారో, లింఫ్‌నోడ్, ఆస్పిరేషన్ బయాప్సీ లంబార్ పంక్చర్, ఎక్స్ రే, జెనిటిక్ పరీక్షలు, రక్త పరీక్షలు, సిటి, ఎమ్మార్ఐ, స్కానింగ్ ద్వారా వ్యాధినిర్ధారణ చేయవచ్చు.



**జాగ్రత్తలు-చికిత్స :** ల్యుకేమియా రకం, వ్యాధి తీవ్రతవ్యాప్తి, రోగి వయస్సు, మెడికల్ హిస్టరీ, ఇతర సమస్యల్ని బట్టి రోగి ప్రతిస్పందనను బట్టి చికిత్స చేయాల్సి ఉంటుంది. విశ్రాంతితోపాటు తగిన ఎక్సర్‌సైజ్‌లు చేయించాలి. రోగ నిరోధక శక్తిని పెంపొందించేలా సులభంగా జీర్ణమయ్యే పోషకాహారం కొద్ది కొద్దిగా ఇవ్వాల్సి ఉంటుంది. ఎమోషనల్ సపోర్ట్ ఇవ్వాలి. ఇమ్యూనోథెరపీ, టార్గెటెడ్ థెరపీ, మెడికల్ హిస్టరీ, ఫ్యామిలీ హిస్టరీని బట్టి ఇవ్వాల్సి ఉంటుంది. అబ్‌నార్మల్ తెల్లరక్త కణాలు ఉత్పత్తి కాకుండా చూడాలి. రేడియేషన్ థెరపీ, కీమో థెరపీ, బయో లాజికల్ థెరపీ స్టెమ్‌సెల్ ట్రాన్స్‌ప్లాంట్ , బ్లడ్ ట్రాన్స్‌ఫ్యూజన్, ఆంటి బయాటిక్స్, కేన్సర్ మందుల్ని డాక్టర్ల పర్యవేక్షణలో వాడాల్సి ఉంటుంది. వీటివల్ల జుట్టు రాలడం, వికారం, వాంతులు చర్మ సమస్యలు, పోషణ లోపం వంటి అనేక సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయి. ఆరంభదశలో ల్యుకీమియా వ్యాధిని గుర్తించడం కష్టం. తగిన జాగ్రత్తలు, చికిత్స ద్వారా కాంప్లికేషన్స్ లేకుండా, వ్యాధి లక్షణాల్ని బట్టి జీవితకాలాన్ని కొంతవరకు పొడిగించవచ్చు. వ్యాధి ఇతర అవయావాలకి వ్యాప్తి చెందకుండా (సెకండరీస్) కొంత వరకు ఆరికట్టవచ్చు.

**హోమియో చికిత్స:** ఆర్స్ ఆల్బ్: 6-30 తరచు జలుబు, దగ్గు, ఆయాసం వల్ల నీరసం, ఆందోళన, అస్థిమితంగా, బక్క పల్చటి పిల్లలకిది ఇవ్వదగ్గమందు. అర్ధరాత్రి తర్వాత ఎముకల్లో కోయుచున్నట్లు, పొడుచున్నట్లు బాధలు, అధిక చెమటలు, వాంతులు ఉంటాయి.

**ఎకినేషియా :** రక్త దోషంతో వచ్చే బాధలకిది ప్రధానాషధలు తరచు ఇన్ఫెక్షన్స్, చర్మంపై ఎర్రటి మచ్చలు, పండ్లు రావడం, ముక్కు, చిగుళ్ళ వాపు, రక్తం కారడం నిస్రాణ ఉంటుంది.

**కార్బొవెజ్:** ఆకలి తగ్గి పొట్ట ఉబ్బడం, తలనొప్పి, నిస్త్రాణ, రక్తహీనత, విరేచనాలు, లివర్, స్లీన్ వాపు ఉంటుంది.

**లేకసిస్:** తలనొప్పి, చిరాకు, గొంతులో నొప్పి, ముక్కు గొంతు, చర్మం నుండి రక్త స్రావాలు, చలి, జ్వరం నోటి పొక్కులు, పూత, ఎముకల వాపు, బాధలుంటాయి. ఇవేగాక నేట్రంఫాస్, సైలీషియా, తూజా, కాల్కేరియా అయోడ్, హైడ్రెస్టిస్, ఆరిన్రకా ఎపిస్ మందుల్ని లక్షణానుసారం డాక్టర్ల పర్యవేక్షణలో వాడితే కొంత వరకు సత్ఫలితాల్ని పొందవచ్చు. ❑

# దత్తాత్రేయుడు

దత్తత్రేయుడిని మాయాయుక్తావ ధూత అని, విశ్వంభరావధూత అని కూడా అంటారు. ఒక్కొక్క లీల అలా వారికి ఒక్కొక్క పేరును తెచ్చిపెట్టింది. కౌపీనధారి, యువకుడు, ద్విబాహువు, దండ భిక్షాపాత్రధారియై ఆయన ఒక రోజు బిక్ష కోసం శీలుడు అనే బ్రాహ్మణుని ఇంటిలోకి ఒక కుక్కతోపాటి ప్రవేశించాడు. శీలుడు శ్రాద్ధ కర్మలను జరిపిస్తున్నాడు. ఆ మధ్యాహ్నవేళ, ఈ భిక్షువు సరాసరి వెళ్లి పీటమీద కూర్చొన్నాడు. ప్రక్కనే నల్లని కుక్క నిల్చొంది శీలుడు, ఇతరులు ఆశ్చర్యచకితులయ్యారు. శీలుడు తిరస్కార భావంతో కొన్ని ప్రశ్నలేశాడు. భిక్షుమిచ్చిన సమాధానాలు ఆతని కళ్ళు తెరిపించాయి. శీలుడు ఆయన శరణువేడి, నెయ్యి తెనె పూలతో పూజించాడు. ఆయనకు శ్రాద్ధాన్నమిచ్చి, తాంబూల ఆరతులిచ్చాడు. దీన్నంతా చూసిశ్రాద్ధభోక్తలు శీలునిపై ఆగ్రహించి వెళ్లిపోయారు పట్టణములోకి పోయి బ్రాహ్మణులనంతా ప్రోగు చేసి విషయాన్ని చెప్పారు. అందరూ శీలుని ఇంటికివచ్చి దత్తాత్రేయుని నిలదీశారు. బ్రహ్మకర్మను భ్రష్టంచేస్తారా? అన్నారు. భిక్షురూపంలో వున్న దత్తుడు వారితో బ్రహ్మ కర్మ అంటే నాకు తెలీదు. ఆత్మ ఒక్కటే తెలుసు అన్నాడు. వారు 'ఓంకారమే బ్రహ్మము. నిత్యనైమిత్తికమని కర్మలు ద్వివిధము. నీవు భ్రష్టుడవు గనుక వేదాలు వినరాదు, అన్నారు. అప్పుడు భిక్షువు, కుక్కవంటి సగుణమైన నిత్యనైమిత్తిక కర్మలకు అనర్హుడనే, కారణం నేను మాయా రహితుడను. అయినా కుక్కకు అవన్నీ తెలుసు అంటూ తన కుక్కవైపు చూశాడు. ఆ కుక్క వేదాలు, శాస్త్రాలు వల్లించింది, అందరూ ఆ భిక్షు శరణుపొందారు. శీలుడికి ఉపదేశించి ఆ భిక్షువు వెళ్లిపోగా అందరు ఆయన్ను అనుసరించారు.కర్మలను గూర్చి వివరించే శాస్త్రాలకన్నా ఆత్మజ్ఞానం మిన్న అని దత్తాత్రేయుల వారు సూచించారు. వేదాలు వరమాత్మచుట్టూ తిరిగే కుక్కలు. మనం కోరాల్సింది పరమాత్మను (ఆత్మను)గానీ కుక్కల్నికాదు. ఆత్మజ్ఞానమే శాస్త్రం జ్ఞానము కన్నా ముఖ్యం. ఆధారం 'శ్రీగురుగీత' ఆచార్య ఎక్కిరాల భరద్వాజ శ్రాద్ధకర్మలను చేస్తూ కాలాన్ని గడపటం కన్నా ఆత్మజ్ఞానం కొరకు శ్రమించటం శ్రేష్టం అను సూచన కూడా ఉంది ఇందులో.

- రాచమడుగు శ్రీనివాసులు

ఆధ్యాత్మికం

# హెర్బల్ బ్లీచ్ ఇంట్లోనే ఇలా..



ఫేషియల్ బ్లీచ్ అనగానే అందరి చూపూ బ్యూటీ పార్లర్ల వైపే ఉంటుంది. కానీ, కాస్త ఓపిక వహిస్తే ఇంట్లోనే సులభంగా బ్లీచ్ తయారు చేసుకోవచ్చు. ఇదేదో బాగుందే! ఎలా సాధ్యం అనుకుంటున్నారా? అదెలాగో తెలుసుకోవాలంటే ఇది చదవాల్సిందే మరి !

**కావాల్సినవి :** పుల్లటి పెరుగు-పావుకప్పు, పసుపు-పావు టీస్పూన్, చందనం పొడర్-పావు టీస్పూన్, నిమ్మరసపం - ఒక స్పూన్, తేనె-2 టీస్పూన్లు, నిమ్మతొక్కల పొడి-పావు టీస్పూన్, నారింజ తొక్కల పొడి-పావు టీస్పూన్,

**బ్లీచ్ వేసుకునే విధానం :** పైన చెప్పినవన్నీ ఒక గిన్నెలో వేసి బాగా కలపాలి. ముఖాన్ని శుభ్రపరుచుకుని తర్వాత ఈ మిశ్రమాన్ని ముఖానికి పూతలా అప్లై చేసుకోవాలి. 15 నుంచి 20 నిమిషాల తర్వాత మర్దన చేస్తూ శుభ్రపరచుకోవాలి. దీన్ని వారానికి ఒకసారి వేసుకోవచ్చు. సున్నిత చర్మ తత్వం ఉన్నవారు దీనిని వాడే విషయంలో ఓసారి వ్యక్తిగత సౌందర్య నిపుణులను సంప్రదించడం మంచిది. ❑

# మైగ్రెయిన్‌ను తగ్గించే చిట్కాలు..



చాలామంది మహిళల్లో భరించలేని మైగ్రెయిన్ నొప్పి వస్తూ ఉంటుంది. పోషక విలువలున్న ఆహారం తీసుకోకపోవడంతో కూడా ఈ సమస్య ఎక్కువయ్యే అవకాశం ఉందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. మైగ్రెయిన్‌ను నియంత్రించడానికి కొన్ని ఆహార పదార్థాలను సూచిస్తున్నారు.

**ఆకుకూరలు :** ఆకు కూరలు, ఆకుపచ్చ కూరగాయలు శరీరానికి కావాల్సిన పోషకాలు అందిస్తాయి. వీటిలోని మెగ్నీషియం, విటమిన్ బి మెగ్రెయిన్‌ను తగ్గిస్తాయి. పచ్చగా ఉన్న కూరగాయలు తినడం వల్ల మహిళల్లో ఈస్ట్రోజెన్ స్థాయులు మెరుగుపడి తలనొప్పి దూరం అవుతుంది.

**నీరు తాగటం :** డీహైడ్రేషన్ కారణంగా మైగ్రెయిన్ కనిపిస్తుంటుంది. తగినంత నీరు తీసుకుంటే ఉపశమనం కలుగుతుందని నిపుణులు చెబుతున్నారు.

**పుట్టగొడుగులు :** మైగ్రెయిన్ని ఎదుర్కొనడంలో పుట్టగొడుగులు ఉపయోగ పడతాయని అధ్యయనాలు చెబుతున్నాయి. పుట్టగొడుగు, గుడ్లు, నట్స్ వంటి ఆహార పదార్థాలతో రిబోఫ్లావిన్ అధికంగా ఉంటుంది. ఇది తలనొప్పిని తగ్గించడంలో సాయపడుతుంది. ❑

**అరటి పండ్లు :** ఈ సమస్యను తగ్గించటంలో అరటిపండు చక్కగా ఉపయోగపడుతుంది. దీనిలో 74 శాతం నీరు, ప్రొటీన్లు, విటమిన్‌లు ఉంటాయి. తలనొప్పి అనిపించినప్పుడు అరటిపండు తింటే కొంచెం ఉపశమనం ఉంటుంది.

**చాక్లెట్స్ :** కొందరు మామూలుగానే చాక్లెట్స్ తింటుంటారు. కానీ వాటి కన్నా డార్క్ చాక్లెట్ తినడంవల్ల ఒత్తిడి తగ్గుతుంది. దీంతో మైగ్రెయిన్ నొప్పికి ఉపశమనం దొరుకుతుంది.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.